

# ప్రపంచ కవిత

- డా. మామిడి హరికృష్ణ

“ఈ ప్రపంచంలో ఏ ఇద్దరూ ఒకేలా ఉండరు” (No two individuals are alike in this world) అనేది జైవికంగా (Biological), మానసికంగా (Psychological) ఎంత సత్యమో, ఒక దేశం మరో దేశానికి కాపీ కాదని, ఏ ప్రాంతం మరో ప్రాంతానికి నకలుగా ఉండలేదనేది కూడా అంతే వాస్తవం అనేది కూడా! అందుకే దేశాల మధ్య, మనుషుల మధ్య పోలికలు (Similarities), తారతమ్యాలు (Comparisons) కంటే, వారివారి విశిష్టతని (Uniqueness), వైవిధ్యత (Diversity) ను as it is గా గౌరవించాలనే ఆలోచనే సమ్యక్ జీవన విధానానికి సరైన మార్గంగా కనిపిస్తుంది.

“ఒక ప్రాంతపు మనిషి, మరొక ప్రాంతం మనిషికి సంపూర్ణంగా అర్థం కాడు” (A man can’t be understood by the other completely) అని! అలాగే ఒక ప్రాంత జీవన సంస్కృతి, భాష, సాహిత్యం మరో భాషలోకి లేదా మరో ఉద్వేగం (Emotion) లోకి తర్జుమా చేయడానికి అంతగా సాధ్యం కాదు అనేది కూడా!

అలాగే ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా, యురేషియా ప్రాంతపు జీవన సంస్కృతులని, సాహిత్యాన్ని, ప్రాంతాలని అధ్యయనం చేస్తున్న క్రమంలో ప్రపంచం మొత్తం మీద ఉండే మానవ భావోద్వేగాలు అన్నీ దాదాపుగా ఒకటే అనే విషయం బోధపడుతుంది. రంగు, రుచి, వాసన, రూపు, రేఖా లావణ్యాలు, పరిస్థితులు, పరిణామాలు, సంఘటనలు, సన్నివేశాలు, వేదనలు, విప్లవాలు, వివరణలు, సంఘర్షణలు ఇవన్నీ వేర్వేరుగా ఉండొచ్చు. కానీ ఈ పరిస్థితుల పట్ల వివిధ దేశాలు జాతులు, భాషల ప్రజలు మాత్రం ఒకేలా స్పందిస్తారనే విశ్వజనీన (Universality) తత్వాన్ని ఆవిష్కరించిందే ఈ “ప్రపంచ కవిత”!”

- డా. మామిడి హరికృష్ణ

డా॥ మామిడి హరికృష్ణ

# ప్రపంచ కవిత

స్వరాజ్యం పబ్లికేషన్స్
హైదరాబాద్

డా॥ మామిడి హరికృష్ణ

# ప్రపంచ కవిత

Dr. Mamidi Harikrishna

# Prapancha Kavitha

© Poet

Published : August, 2024
Price : Rs. 200/-
Copies : 1000

ISBN : 978-93-5780-249-9

Published by & for Copies :
***Mamidi Jayakrishna***
# 804, Royal Pavilion Apartments,
Opp. Smart Bazaar, Beside RBI Quarters,
Ameerpet, Hyderabad.
&
All leading bookshops.

Printed at :
**Sresta Offset Printers**
Khairatabad, Hyderabad - 500 004.
Tel: 7207045979

---

*No Part of this book may be reproduced without the prior permission of the poet.*

*The Poet Translator*

## *Dr. MAMIDI HARIKRISHNA*

**Dr. Mamidi Harikrishna** hails from Shayampet village in Warangal district of Telangana State. He is one of the prominent writers in contemporary Telugu Literature. A government employee by profession, he is a poet, painter, writer, translator, essayist, historian, film maker and film critic by predilection. He is influenced by the world literature as well as the world cinema. His poetry tries to portray the two ends of human agony and ecstasy in their myriad forms.

He had published 1). ***'Ooriki Poyina Yaalla'*** (When we visit our home village), 2). ***'Ontareekarana'*** (A Solitude), 3). ***'Sushupti Nunchi'*** (From the Hibernation), 'Anthology of Poems', 4). ***'Prapancha Kavitha'*** (World Poetry – a collection of the selected Poems of the renowned World Poets, translated from other languages to Telugu), and 5). ***A collection of Essays "Telugu Cinemalalo Bhasha – Sahityam – Samskruthi"*** (Language, Literature and Culture in Telugu Cinema).

His style is deeply rooted in the local dialect and lifestyles with a blend of "native roots of naturalism" and changing times of "cosmopolitan ultra modernism".

He is a master graduate in Psychology and Education and his poetry tries to unravel and explore the unexplored plains of human psyche. He had a credit of publishing thousands of essays on various topics like art, culture, heritage, literature, cinema, behaviour etc. which are published in National and International papers and magazines.

He introduced "Fusion Shayaree", a novel style of poetry writing in Telugu literature which gives scope and space to the multicultural and multilingual lives we live in contemporary society in literary format. He had edited more than 70 books in Telugu and English, such as **'Telangana Harvest'**: Telugu Short Fiction 1912 - 2011, 2017) with fifty Telugu short stories, **'A Green Garland**: an anthology of 114 poems on Ecology and Environment, which are unique in their nature and substance.

He has been selected as the National Telugu Poet for "National Symposium of Poets" in 2020, by the Ministry of Information & Broadcasting, Government of India.

He made a doctoral research on 'Folklore Elements in Telugu Cinema - A Study', which got Gold Medal from Telugu University, Hyderabad.

Presently he is the Director of the Department of Language and Culture, Government of Telangana State.

# ధన్యవాదాలు...

**అమ్మ నాన్న :** కీ॥శే॥ మామిడి స్వరాజ్యం, కీ॥శే॥ డా॥ మామిడి సుదర్శన్

**తమ్ముడు :** మామిడి జయకృష్ణ

**చెల్లెళ్ళు – బావలు – పిల్లలు :**
కందకట్ల స్రవంతి – జనార్ధన్ – హిమేశ్
మాసాని స్వాతి – రాజేంద్రప్రసాద్ – హరిణి
బాసాని సుకృతి – పవన్ కుమార్ – సుదీప్ శంకర్

**బాబాయిలు – చిన్నమ్మలు :**
కీ॥శే॥ మామిడి సుధాకర్ – సరోజన – రచన – నివేదిత
మామిడి సురేందర్ – రాజమణి – రంజిత్ – రాకేష్
మామిడి అశోక్ – రాజేశ్వరి – అరుణ్‌రాజా, అనూరాధ, అనూష

**అత్తమ్మలు – మామయ్యలు :**
కీ॥శే॥ దాసి మల్లికాంబ – కీ॥శే॥ శ్రీహరి
కందగట్ల సుగుణ – కీ॥శే॥ డా॥ చంద్రమౌళి
శిరుమళ్ళ శాంత – గోవర్ధన్
కీ॥శే॥ బండారి సరోజని – కీ॥శే॥ కుమార స్వామి

**పెద్దమ్మ – పెదబాపు కుటుంబం :**
కీ॥శే॥ గుర్రం విమల – కీ॥శే॥ ముత్తిలింగం
గుర్రం సురేష్ – నిర్మల, శ్యాంబాబు – పద్మ
డా॥ రమేష్ – వీణ, కీ॥శే॥ సబ్బని సరస్వతి – రాజేందర్
బొద్దుల మల్లయ్య – రమ, బలభద్రుల ఉమాదేవి – కృష్ణమూర్తి

**ఆత్మీయులు :**
అయినంపూడి సరోజిని – శ్యాంసుందర్ రావు
శ్రీలక్ష్మి – నాగేశ్వరరావు, నవ్యత – యశ్, హర్షిత–అభినవ్
చంద్రశేఖర్ – సుధ, సుబ్బారావు – బిందు
మహేశ్వర్ – మాధవి.

**–డా॥ మామిడి హరికృష్ణ**

# అంకితం

You are Half a Dream
Half a Reality
And a Vagabond of Unfinished Journey...

అసంపూర్ణ యాత్రికుడు
మా మేనల్లుడు **గౌతమ్** కి...

-డా. మామిడి హరికృష్ణ
-మామిడి జయకృష్ణ



# ప్రపంచ కవిత


| | | | | |
|---|---|---|---|---|
| I | కవితా గవాక్షంలోంచి ప్రపంచ సాహితీ వీక్షణం ! | – డా. మామిడి హరికృష్ణ | | VII |
| 1. | ఈ రాత్రి నేను రాస్తాను - Tonight I can Write | పాబ్లో నెరుడా | చిలీ | 01 |
| 2. | దుఃఖ భూమి - Sorrow Home | మార్గరెట్ వాకర్ | అమెరికా | 06 |
| 3. | నేను అక్కడ్నించే వచ్చాను - I am there | మహమూద్ దర్వీష్ | పాలస్తీనా | 10 |
| 4. | కావ్య కళ - Ars Poetica నువ్వు నిటారుగా నిలిచినంత వరకు...! As Long as You're Upright | బ్లాగా డిమిట్రోవా | బల్గేరియా | 14 |
| 5. | సంభాషణ - Conversation | అయ్ ఒగావా | జపనీస్ – అమెరికా | 19 |
| 6. | హలో, మీరు బాగున్నారా? - Hello, How are you | ఛార్లెస్ బుకోవ్ స్కీ | జర్మన్ – అమెరికన్ | 24 |
| 7. | ఆశ - Hope | జెస్లా మిలోజ్ | పోలిష్ – అమెరికన్ | 29 |
| 8. | వీడ్కోలు - Farewell | గు చెంగ్ | చైనా | 33 |
| 9. | నేను ఎదుగుతున్నపుడు - As I Grew Older | లాంగ్ స్టన్ హ్యూస్ | అమెరికా | 37 |
| 10. | వేదన - Anguish | పార్ లాగర్ క్విస్ట్ | స్వీడన్ | 41 |
| 11. | నిట్టూర్పుల లోంచి - Out of the Sighs | డిలాన్ థామస్ | ఇంగ్లండ్ | 45 |
| 12. | నేను నీకు ఏమవుతాను? - What I am for you | జువానా డి ఇబర్ బరో | ఉరుగ్వే | 50 |
| 13. | శవజీవం - Mortally Wounded | క్లారిబెల్ అలెగ్రియా | నికరాగువా | 54 |
| 14. | జీవిక – జీవితం - I may lose my Daily Bread | సమీ అల్ ఖసీమ్ | పాలస్తీనా | 59 |
| 15. | శరణార్థి శిబిరంలో మాతృమూర్తి - Refugee Mother and Child | చినువా అచెబె | నైజీరియా | 65 |
| 16. | ఛాయాస్వరం - The Shadow Voice | మార్గరెట్ ఆట్ వుడ్ | కెనడా | 69 |
| 17. | చిక్కటి చీకటి ఘడియలోకి - Into the Darkest Hour | మేడెలీన్ లె ఎంగ్లే | అమెరికా | 73 |

| | | | | |
|---|---|---|---|---|
| 18. | సరస్సు పక్కన - By the Lake | ఎడిత్ సిట్ వెల్ | ఇంగ్లండ్ | 77 |
| 19. | సాయంకాలాన - In the Evening | అన్నా అక్మతోవా | రష్యా | 81 |
| 20. | మట్టి నుంచి వచ్చేదేవరైనా - Whover Comes from the Earth | నెల్లీ సాక్స్ | జర్మన్ –స్వీడిష్ | 85 |
| 21. | నా సమాధి చెంత ఏడ్వకండి - Do not stand at My Grave and Weep | మేరీ ఎలిజబెత్ ఫ్రెయ్ | అమెరికా | 89 |
| 22. | కొత్త సంవత్సరం – ఓ సంభాషణ New Year: A Dialogue | ఎల్లావీలర్ విల్ కాక్స్ | అమెరికా | 93 |
| 23. | అసలేం జరిగింది? - What has happened | బెర్టోల్ట్ బ్రెక్ట్ | జర్మనీ | 98 |
| 24. | మృత్యువుతో ములాఖాత్ - I have a Rendezvous with Death | అలన్ సీగర్ | అమెరికా | 102 |
| 25. | నా అరచేతుల్లోనుంచి - Take from My Palms | ఒసిప్ మాండెల్ స్టామ్ | రష్యా | 107 |
| 26. | యాత్ర - The Journey | మేరీ ఆలివర్ | అమెరికా | 111 |
| 27. | మృత స్వప్నం - A Dram Lies Dead | డొరోతీ పార్కర్ | అమెరికా | 116 |
| 28. | ఒకానొక వాలెంటైన్ - A Valentine | ఎడ్గార్ అల్లెన్ పో | అమెరికా | 120 |
| 29. | అగ్ని దహిత - Hanging Fire | ఆడ్రి లార్డ్ | అమెరికా | 125 |
| 30. | ఓ స్వప్నం - A Dream | బోరిస్ పాస్టర్ నాక్ | రష్యా | 130 |
| 31. | ఆడాళ్ళ పని - Woman Work | మాయా ఎంజెలో | అమెరికా | 134 |
| 32. | ఆనందానికి ఓ విరామం - Interval of Joy | జార్గోస్ సెఫెరిస్ | గ్రీస్ | 139 |
| 33. | ఒకానొక ఆఫ్రికన్ స్మృతిగీతం - African Elegy | బెన్ ఓక్రీ | నైజీరియా | 144 |
| 34. | రాత్రి కురిసిన వాన - Rain in the Night | ఒమేరో ఆరిడ్జిస్ | మెక్సికో | 149 |
| 35. | ఓ ఏప్రిల్ సాయంత్రం - April Dusk | పాట్రిక్ కవనాగ్ | ఐర్లాండ్ | 154 |
| 36. | నూతన సంవత్సరానికి - To the New Year | విలియం మెర్విన్ | అమెరికా | 158 |
| 37. | తవ్వకం - Digging | సీమస్ హీనీ | ఐర్లాండ్ | 162 |
| 38. | ఎదురుకోలు - Encounter | వ్లాదిమిర్ నబొకొవ్ | రష్యా | 167 |
| 39. | నిర్జన గృహం - The Empty House | వాల్టర్ డి లామేర్ | ఇంగ్లండ్ | 172 |
| 40. | నాలుగు స్తంభాలాట - Square Dance | కార్లోస్ డ్రమ్మాండ్ | బ్రెజిల్ | 176 |



# కవితా గవాక్షంలోంచి ప్రపంచ సాహితీ వీక్షణం !

*"Unequivocally it is a fact that, every country, race, nation, region is distinctly different from the other in respect of geography, culture, tastes, thoughts, traditions, practices, food habits, costumes, crops, etc. But feelings, emotions and responses are one and the same for every human. This core element is the crux for connecting with the literature by all humans irrespective of caste, creed, religion, sex or place of birth, as literature portrays the inner thought process in a systematised order with the necessary aesthetics with the help of words and language. Here, poetry of literature of one language needs to be translated to other languages, to prove the human emotions are universal beyond language and culture.*

ప్రతి దేశానికి, జాతికి, భాషకి తనదైన వ్యక్తిత్వం *(Individuality)*, తనదైన అస్తిత్వం *(Identity)* ఉంటుంది అని నమ్మే వాళ్ళలో నేనూ ఒకడిని. ఆయా భౌగోళిక, నైసర్గిక పరిస్థితులు, సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, చారిత్రక, పాలనాపరమైన అంశాలు ఎన్నో కలిసి ప్రతి జాతికి తనదైన ప్రత్యేక గుర్తింపుని, వైవిధ్యతను, విశిష్టతని సమకూరుస్తాయి.

అలాగే ఆయా జాతులకీ, ఆయా భాషలకి ఉండే వైవిధ్యతను *(Diversity)*, వైరుధ్యాన్ని *(Difference)*, విశిష్ట*(Uniqueness)*, అంశాలని గౌరవించే హృదయ వైశాల్యం కూడా నాకు మొదటినుంచి ఎక్కువే. అందుకే నా చిన్ననాటి నుండే కేవలం తెలుగు భాషకు సంబంధించిన కవిత్వము, సాహితీ

ప్రక్రియలను మాత్రమే కాకుండా, ఇతర భాషల సాహితీ ప్రక్రియలు, కవిత్వం, నాటకం, నవల లాంటి అంశాలను కూడా విస్తృతంగా అధ్యయనం చేసే అవకాశం దక్కింది. అలా వాటి నుండి స్ఫూర్తిని పొంది ఎక్కడ ఏ భాషా సాహిత్యం కనిపించినా, ఎంతో ఆసక్తిగా వాటిని అధ్యయనం చేయడం, ఆ పుస్తకాలు-నవలలలో ప్రస్తావించిన ఆయా దేశాల సామాజిక, సాంస్కృతిక, భౌగోళిక పరిస్థితులను అర్థం చేసుకోవడం నా జ్ఞాన సముపార్జనలో *(Acquisition of knowledge)* ఒక అంతర్భాగంగా మారిపోయింది.

అలాగే సినిమాలకు సంబంధించి కూడా.. తెలుగు మాత్రమే కాకుండా భారతీయ భాషల్లోని చలనచిత్రాలు తమిళం, మలయాళం, కన్నడ, బెంగాలీ, మరాఠీ, హిందీ, లాంటి భాషా చిత్రాలు ఒకవైపు అయితే, మరొకవైపు హాలీవుడ్ సినిమాలతో పాటు ఇటాలియన్, జపనీస్, కొరియన్, రొమేనియన్, ఇరానియన్, రష్యన్ సినిమాలు చూడటం వాటిని సబ్ టైటిల్స్ సహాయంతో అర్థం చేసుకునే ప్రయత్నం చేయడం, సినిమా దృశ్యాలని చూస్తున్న క్రమంలోనే, వాటిని అర్థం చేసుకుంటున్న క్రమంలోనే, ఆయా దేశాలకు సంబంధించిన రీతులు, రివాజులు, ఆచారాలు, వ్యవహారాలు, కట్టుబాట్లు, నియమాలూ, వేషధారణ, గృహ నిర్మాణ శైలి, వాస్తు శిల్పం, చిత్రలేఖనం, శిల్పం లాంటి ఎన్నో అంశాలని కూడా ఎంతో నిశిత దృష్టితో గమనించడం, నా *cinema viewing*లో *integral part*గా మారిపోయింది.

ఈ క్రమంలో నాకు అర్థమైన సత్యం ఏంటంటే "ఈ ప్రపంచంలో ఏ ఇద్దరూ ఒకేలా ఉండరు" *(No two individuals are alike in this world)* అనేది జైవికంగా *(Biological)*, మానసికంగా *(Psychological)* ఎంత సత్యమో, ఒక దేశం మరో దేశానికి కాపీ కాదని, ఏ ప్రాంతం మరో ప్రాంతానికి నకలుగా ఉండలేదనేది కూడా అంతే వాస్తవం అనేది కూడా! అందుకే దేశాల మధ్య, మనుషుల మధ్య పోలికలు *(Similarities)*, తారతమ్యాలు *(Comparisons)* కంటే, వారివారి విశిష్టతని *(Uniqueness)*, వైవిధ్యత *(Diversity)* ను *as it is* గా గౌరవించాలనే ఆలోచనే సమ్యక్ జీవన విధానానికి సరైన మార్గంగా కనిపిస్తుంది.

ఈ నేపథ్యం లోంచి అవగతమైన మరో సత్యం ఏమిటంటే "ఒక ప్రాంతపు మనిషి, మరొక ప్రాంతం మనిషికి సంపూర్ణంగా అర్థం కాడు" *(A*

*man can't be understood by the other completely)* అని! అలాగే ఒక ప్రాంత జీవన సంస్కృతి, భాష, సాహిత్యం మరో భాషలోకి లేదా మరో ఉద్వేగం *(Emotion)* లోకి తర్జుమా చేయడానికి అంతగా సాధ్యం కాదు అనేది కూడా! ఈ సత్యం అర్థం అయిన తర్వాత, సాధ్యమైనంత వరకూ సాహిత్యాన్ని, సినిమాలని చూసేప్పుడు వాటి ఒరిజినల్ చూస్తే బాగుంటుంది అనే ఆలోచన దానికి తగిన ఆచరణ కూడా కొనసాగింది.

ఆ క్రమంలో ఇంగ్లీష్ సాహిత్యంలోని వేర్వేరు నవలలను, నాటకాలని, కవిత్వాన్ని చదవడం ఒక అంతర్గత చర్యగా పరిణమించింది. మరొకవైపున కొన్ని వాక్యాలు, లేదా కవితలు, సాహితీ పంక్తులు చదువుతున్న క్రమంలో మన మాతృభాష అయిన తెలుగులోకి ఈ సున్నితత్వాన్ని *(Sensibility)*, సునిశితత్వాన్ని *(Subtlety)* ఒంప కలిగితే ఎలా ఉంటుంది అనే ఆలోచన ఉండేది.

ఇలా ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా, యురేషియా ప్రాంతపు జీవన సంస్కృతులని, సాహిత్యాన్ని, ప్రాంతాలని అధ్యయనం చేస్తున్న క్రమంలో ప్రపంచం మొత్తం మీద ఉండే మానవ భావోద్వేగాలు అన్నీ దాదాపుగా ఒకటే అనే విషయం కూడా అవగతమైంది. రంగు, రుచి, వాసన, రూపు, రేఖా లావణ్యాలు, పరిస్థితులు, పరిణామాలు, సంఘటనలు, సన్నివేశాలు, వేదనలు, విప్లవాలు, వివరణలు, సంఘర్షణలు ఇవన్నీ వేర్వేరుగా ఉండొచ్చు. కానీ ఈ పరిస్థితుల పట్ల వివిధ దేశాలు జాతులు, భాషల ప్రజలు మాత్రం ఒకేలా స్పందిస్తారనే విశ్వజనీన *(Universality)* తత్వాన్ని నేను గమనించగలిగాను.

అందుకే *"Language may have barriers, but Emotions Not"* భాషలకు హద్దులు ఉండొచ్చు. దేశాలకు సరిహద్దులు ఉండొచ్చు... సంస్కృతులకీ పరిమితులు ఉండొచ్చు కానీ మానవ భావోద్వేగాలకి, సంవేదనలకి, మానవుడి స్పందనలకి మాత్రం లేవు అనేది ఖచ్చితంగా అంగీకరించాల్సిన సత్యం.

ప్రేమ, ద్వేషం, అనురాగం, ఆప్యాయత, మమకారం, స్నేహం, మైత్రి, అనుబంధం, వేదన, ఆక్రోశం, ఆక్రందన, ఆగ్రహం, అనుగ్రహం, సంతోషం, సంబరం, ఉత్సవం, ఉద్వేగం, ఉల్లాసం, ఉత్తేజం లాంటి మానవ భావోద్వేగాల

విషయంలో ఆయా సందర్భాలను బట్టి మనుషులందరూ ఒకే లాగా ప్రవర్తిస్తారనే నిజం సైకాలజిస్ట్ లందరూ నిరూపించి చూపించారు.

ఈ నేపథ్యంలోనే కవిత్వాన్ని అనువదించాలి అనే తపన మొదలైంది. భాషా పరంగా, సంస్కృతి పరంగా ఉన్నదున్నట్లుగా ఒక భాషలోని అంశాన్ని, సాహిత్య వస్తు సముదాయాన్ని, శిల్ప సంప్రదాయాన్ని మరో భాషలోకి అనువదించ లేకపోయినప్పటికీ ఆ కవితలోని లేదా మూల భాషా కవితలోని తాత్వికతను *(Philosophy),* దార్శనికతను (*Ideology*), ఉద్వేగాన్ని *(Emotion),* భావ సంచలనాన్ని*(Ideology),* దాని ఆత్మని (*Soul*), దాని స్ఫూర్తి *(Spirit)*ని మాత్రం ఖచ్చితంగా అను సృజించవచ్చు అని అర్థమైంది.

ఇది నాకు ఎప్పుడు స్పష్టంగా తెలిసింది అంటే భోపాల్ లో "కవితోత్సవం" పేరిట ప్రపంచ కవిసమ్మేళనం జరిగినప్పుడు! దాని గురించిన నివేదిక ఆంధ్రజ్యోతి వీక్లీలో ప్రచురణ అయినప్పుడు తెలిసింది. ఆ ఊపులోనే అప్పుడే *Omeiro Aridgis, Thomas Transtromer,* పాబ్లో నెరుడా, గాబ్రియెల్ గార్సియా మార్కెజ్, ఖలీల్ జిబ్రాన్ వంటి ప్రపంచ కవుల సాహితీ సృజనని చదివే భాగ్యం కలిగింది.

అదే ఉత్సాహంలో *Octavia Paz* ని కూడా చదువుతూ ఆయన రాసిన కవితను నేను తెలుగులో అనువదించడమే గాక "ఆహ్వానం" అనే మాసపత్రికలో **1992**లో "సరో తరంగాల స్వగతం" అనే పేరుతో ప్రచురించడం కూడా జరిగింది. అప్పటి నుంచి ఒకవైపు ప్రపంచ సాహిత్య అధ్యయనం, మరొకవైపు హృదయాన్ని స్పందింపచేసిన ఇతర భాషా కవిత్వాలని తెలుగులోకి అనువదించడం ఏక కాలంలో జమిలిగా మొదలయ్యాయి.

దీనికితోడు రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన కావ్యాలను అధ్యయనం చేస్తున్న క్రమంలో *(Fruit Gathering, Gardener, Crescent Moon, Gitanjali)* ఆయన చెప్పిన భావాలు చదువుతున్నకొద్దీ "ఆలోచనామృతం" లాగా అనిపించి వీటిని తెలుగులో చెబితే బాగుండు అనే ఆలోచన కూడా నాలో కలిగింది. అలాగే ఠాగూర్ రాసిన "గీతాంజలి" తెలుగు లో అత్యంత అద్భుతంగా అనువాదం చేసిన 'చలం' సృజనని చదివిన తర్వాత, రెండింటిని బేరీజు వేసుకున్న తర్వాత, ఎన్నెన్నో కొత్త విషయాలు, మెళకువలు తెలిసాయి.

అనువాదపు లోతులు భావోద్వేగ పరంపరకి అక్షరరూపం ఇవ్వడానికి మాత్రమే కాదనీ, మానవ ఆత్మ ఆవిష్కరణకి ఉద్దేశించబడ్డాయి అని మరింత స్పష్టంగా అర్థమైంది. అలా నేను ప్రపంచ సాహిత్యాన్ని తెలుగు ప్రేక్షకులకి, పాఠకులకి అందించాలనే తపనతో అనువాదం చేయడం ప్రారంభించాను.

అలాగే ప్రపంచ సాహిత్యం పట్ల నాకు మమకారం నేర్పడంలో రష్యన్ ప్రచురణలు, ఇంగ్లీషు సాహిత్య ప్రచురణలు ఎంతగా దోహదపడ్డాయో, వివిధ పత్రికలలో అప్పుడపుడూ ప్రచురించబడిన అనువాదాలు కూడా అంతగానే నా 'దాహార్తి'ని తీర్చగలిగాయి. 1990 దశకంలో బాలజ్యోతి, చందమామ, యువ, జ్యోతి, స్వాతి, ఆంధ్రప్రభ, ఆంధ్ర సచిత్ర వార పత్రిక, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి లాంటి  మాస, వారపత్రికలలో ఏదో ఒక సందర్భంలో అనువాద కథలు, అనువాద కవితలు ప్రచురించబడుతూ ఉండేవి. ఇక 'విపుల' లో సంపూర్ణంగా, 'చతుర'లో అప్పుడప్పుడూ ఇతర భాషల, ఇతర దేశాల కథ నవలలు అనువాద రూపంలో అందుబాటులో ఉండేవి. 'ఉదయం' వీక్లీ ప్రారంభమైన తర్వాత దాంట్లో తప్పనిసరిగా ప్రపంచ సాహిత్యాన్ని పరిచయం చేసే శీర్షికలతో "గైదీ మపాసా" కథల్ని, ఇతర రచయితలు రాసిన సాహిత్యాన్ని కూడా తెలుగులో అనువదించి ప్రచురించారు. వీటన్నిటిని నేను ఎంతో శ్రద్ధాసక్తులతో పఠిస్తూఉండేవాడిని.

అంటే బాల్యం నుంచే నాకు ఈ అనువాద సాహిత్యం, అనువాద ప్రక్రియ పట్ల ఒకలాంటి సత్ భావన, ఒక ఆకర్షణ ఏర్పడింది అని భావిస్తాను. 'చందమామ' వంటి బాలల పుస్తకాలలో చైనా, జపాన్, రష్యా, జానపద కథలు అనే పేరుతో కొన్ని సార్లు అనువాద కథలు వచ్చేవి ఆ కథలు ఆయా దేశాల వాతావరణాన్ని ప్రతిబింబించే విధంగా ఉండేవి. పాత్రలు, వేసుకునే డ్రెస్సులు, ఆభరణాలు, హెయిర్ స్టైల్, వంటి డీటెయిల్స్ గురించి ఆ కథలలో చేసిన వర్ణనలు, వేసిన బొమ్మల వల్ల ఇతర దేశాల పట్ల, ఇతర సంస్కృతులు, భాషలు, సాహిత్యం పట్ల ఒక లాంటి అభిమానం క్రమంగా రూపొందింది.

వీటన్నిటి నేపథ్యంతో, దశాబ్దాల కాలంగా నేను సముపార్జించిన, అవగాహన చేసుకున్న పరిజ్ఞానంతో సందర్భానుసారంగా అప్పుడప్పుడూ విదేశీ కవితలను, సాహిత్యాన్ని అనువాదం చేస్తూ వచ్చాను. ఈ ప్రయత్నాలన్నిటికీ పరాకాష్టగా అనువాద సాహిత్యానికి నా వంతు నీరాజనంగా "ప్రపంచ కవిత"

అనే పేరుతో ప్రపంచంలోని వివిధ భాషల్లో ఉన్న ఉత్తమ సాహిత్యం, ఉత్తమ కవిత్వాన్ని తెలుగులోకి అందించాలనే ఆలోచన మొదలైంది.

తెలంగాణ ప్రాంత కవులకి, అలాగే యువ కవులకు, యువ సాహితీవేత్తలకీ తెలంగాణ సాహిత్యం పట్ల మంచి అవగాహన ఉంది. తెలంగాణ భాష, జీవన విధానం, పోరాటం, మన తండ్లాట, మన గోస, మన యాస, మన పండుగల పట్ల మంచి అవగాహన ఉంది. ఈ అవగాహన స్థానిక *(Local)* అవగాహన. మనదైన మూలాల అవగాహన (*Understanding our own roots*). దీనికి తోడు ప్రాపంచిక దృక్పథం (*Worldly Outlook*), విశ్వజనీనత (*Universality*), మానవతత్వం (*Humanity*) మూడూ తోడైతే, రేపటి సాహితీ లోకంలో యువత మరింత పదును తేలుతుంది, ఒక గొప్ప జ్ఞాన సంచయం రాబోయే కాలంలో మొదలవుతుందని ఆలోచనతో 'ప్రపంచ కవిత' పేరిట ప్రతి సోమవారం, 'నమస్తే తెలంగాణ' పత్రిక సాహిత్యం పేజీ 'చెలిమె' లో అనువాద కవితలు రాయడం ప్రారంభించాను. అలా సంవత్సరకాలం పాటు వివిధ భాషలకు సంబంధించిన ప్రామాణిక రచయితలు, కవులు రాసిన వేలాది కవితలలోని ఎంపిక చేసిన ఒక కవిత ని తీసుకుని, దానిని తెలుగులో అనువదించి ఆ పత్రికలో ప్రచురించడం జరిగింది. ఆ కవితలన్నీ ఒక్కచోట చేర్చి ఇప్పుడు మీ ముందుకు "ప్రపంచ కవితగా" తెస్తున్నాను. నిజానికి నేను చేసిన అనువాద సాహిత్యం అందులోనూ కవిత్వం ఇంకా చాలా ఉంది . కానీ నమస్తే తెలంగాణ పత్రికలో ప్రచురితమైన కవితలతో మాత్రమే ఈ సంకలనాన్ని రూపొందించడం జరిగింది

అయితే ఈ సంకలనంలో ఎన్నో విశిష్టతలున్నాయి.

1) సాధారణంగా తెలుగు అనువాద కవితల సంకలనంలో కేవలం కవితని అనువాదం చేయడం, ఆ మూల కవి పేరు రాయడం మాత్రమే సంప్రదాయంగా ఉంది. ఈ సంకలనంలో అంతకే పరిమితం కాకుండా సాహితీ ప్రేమికులకు అనువాద సాహితీప్రియులకు మరింత అదనపు సమాచారం ఇస్తే బాగుంటుందనే ఆలోచన తో ప్రతి కవిత మొదట్లో మూల కవి జీవన పరిచయాన్ని, సాహిత్యంలో ఆ కవి చేసిన కృషిని సంక్షిప్తంగా వివరించడం జరిగింది.
2) అనువాదం చేసిన కవిత మూల భాష ఏదైనప్పటికీ, ఆ కవిత ఇంగ్లీష్

*Version* ను ముందుగా ప్రచురించి, ఆ తర్వాత తెలుగు లో చేసిన అనువాదాన్ని రెండింటినీ ఒక దాని తర్వాత మరొకటి చేర్చడం జరిగింది. దీని వల్ల భాషా పరిశోధకులకు, అనువాద సాహిత్య ప్రేమికులకు, రెండు భాషల్లో అనువాదం జరుగుతున్న క్రమంలో ఆదాన-ప్రదానాల పరంగా జరిగే తులనాత్మకత *(Comparative Analysis)* స్పష్టంగా తెలియ వస్తుంది.

**3)** దీనివల్ల మూల కవిత అసలు *Version*ను అన్వేషించాల్సిన అవసరం ఉండదు.

**4)** ఈ పుస్తకంలో కవిత ప్రారంభ సూచికగా ఆ అంతర్జాతీయ కవి ముఖచిత్రాన్ని పేజినిండా ప్రచురించడం జరిగింది. దీనివల్ల కవి రూపాన్ని పాఠకులు తెలుసుకొనేఅవకాశం ఏర్పడింది.

అలా వివిధ దేశాల కవితల (మూలం మరియు అనువాదం)తో రూపొందిన ఈ సంకలనం అనువాద పుస్తక ప్రచురణలో ఒక విభిన్నమైన విశిష్టమైన ప్రచురణగానే భావిస్తాను.

ఈ 'ప్రపంచ కవిత'ను మొదట ఫీచర్‌గా ప్రచురించిన "నమస్తే తెలంగాణ" పత్రికకు, పూర్వ సంపాదకులు కట్టా శేఖర్ రెడ్డి గారికి, ఆదరించిన పాఠకులకి, సాహితీ ప్రేమికులకు అందరికీ ధన్యవాదాలు!!

*And lastly, Every word we utter, Every sentence we speak, may be, we thought, it is our Lingua Franca! But psychologically, truly speaking, every word, letter or sentence is mere a translation, a translation of our mind, thoughts, ideas and expressions.*

మీ

డా. మామిడి హరికృష్ణ

**804** రాయల్ పెవిలియన్
అమీర్ పేట్, హైద్రాబాద్.


PABLO NERUDA
CHILE
ప్రపంచ కవిత



# పాబ్లో నెరుడా

**(1904, జులై 12 – 1973, సెప్టెంబర్ 23)**

చిలీ దేశపు జాతీయ కవిగా పేరొందిన పాబ్లో నెరుడా అసలు పేరు 'రికార్డో ఎలీసర్ నెఫ్తార్ రేయస్ బాసోల్టో'. 13 ఏండ్ల చిరుప్రాయంలోనే కవితా రచనను ప్రారంభించిన నెరుడా అధివాస్తవికం, చారిత్రకం, ప్రేమ, రాజకీయ నేపథ్యంతో కూడిన విభిన్న శైలితో కవిత్వాన్ని రాశారు. ఈ కవికి మన దేశంతో కూడా అనుబంధం ఉన్నది. 1927లో బర్మాలో చిలీ దేశ రాయబారిగా న్యూఢిల్లీలో ఉండి పనిచేశారు. (అప్పట్లో బర్మా బ్రిటిష్ ఇండియాలో భాగం). ఇలా రాయబారిగా, రాజకీయనేతగా, సాహితీ సృజనకారుడిగా కూడా బహుముఖ పాత్రలు పోషించిన నెరుడా, గాబ్రియెలా గార్షియా మార్క్వెజ్ వంటి సాహితీవేత్తల చేత ప్రపంచ భాషల్లోనే 20వ శతాబ్దపు మేటి కవిగా కీర్తించబడినారు.

ప్రేమకు పట్టం కట్టిన కవిగా ప్రఖ్యాతిగాంచిన ఆయన జీవితంపై 'నెరుడా' పేరుతో 2016లో పాబ్లో లారిన్ దర్శకత్వంలో ఓ బయోపిక్ సినిమా కూడా వచ్చింది. ఈయన రచనల్లో '100 *Love Sonnets, Twenty Love poems and a Song of Despair, Still Another Day, Book of Twilights, The book of Questions, Stones of the Sky, Winter Garden, the Separate Rose*' వంటి రచనలు ప్రముఖమైనవి.

## “TONIGHT I CAN WRITE”

Tonight I can write the saddest lines.

Write, for example, “The night is starry
and the blue stars shiver in the distance.”

The night wind revolves in the sky and sings.

Tonight I can write the saddest lines.
I loved her, and sometimes she loved me too.

Through nights like this one I held her in my arms.
I kissed her again and again under the endless sky.

She loved me sometimes, and I loved her too.
How could one not have loved her great still eyes.

Tonight I can write the saddest lines.
To think that I do not have her. To feel that I have lost her.

To hear the immense night, still more immense without her.
And the verse falls to the soul like dew to the pasture.

What does it matter that my love could not keep her.
The night is starry and she is not with me.

This is all. In the distance someone is singing. In the distance.
My soul is not satisfied that it has lost her.

My sight tries to find her as though to bring her closer.
My heart looks for her, and she is not with me.

The same night whitening the same trees.
We, of that time, are no longer the same.

I no longer love her, that’s certain, but how I loved her.
My voice tried to find the wind to touch her hearing.

Another’s. She will be another’s. As she was before my kisses.
Her voice, her bright body. Her infinite eyes.

I no longer love her, that’s certain, but maybe I love her.
Love is so short, forgetting is so long.

Because through nights like this one I held her in my arms
my soul is not satisfied that it has lost her.

Though this be the last pain that she makes me suffer
and these the last verses that I write for her.

*(Trans. W.S. Merwin)*

1

## ఈ రాత్రి నేను రాస్తాను!

ఈ రాత్రి నేను రాస్తాను
అత్యంత దుఃఖభరిత వాక్యాలను.

చెప్పాలంటే,
ఈ రాత్రి నక్షత్రాలతో తళుకుతోంది
నక్షత్రాలేమో నీలంగా నవ్వుతున్నాయి
దూరాన ఎక్కడ్నించో చిన్న వణుకు
రాత్రి పవనం
ఆకాశంలో గిర్రున తిరిగి పాటందుకుంటుంది.

ఈ రాత్రి నేను అత్యంత విషాద గీతాన్ని రాస్తాను
నేను ఆమెను ప్రేమించాను
కొన్నిసార్లు ఆమె కూడా నన్ను ప్రేమించింది.

ఇలాంటి రాత్రులలో ఒకానొకసారి
నేను ఆమెను నా బాహువుల్లో బంధించాను
అనంతాకాశ ఛత్రం దిగువన
ఆమెను పదేపదే ముద్దులాడాను

ఆమె నన్ను ప్రేమించింది, కొన్నిసార్లు నేను కూడా.
ఆమెవి అద్భుత ప్రశాంత నయనాలు
ఇక ప్రేమించకుండా ఎవరుంటారు?

ఈ రాత్రి నేను అత్యంత శోక వాక్యాలను రాస్తాను
నాతో ఆమె లేదనుకుని
నేను ఆమెను పోగొట్టుకున్నాననుకొని.

ఈ మహా రాత్రిని
ఆమె లేని ఈ బృహత్ రాత్రిని వినడానికి
పచ్చిక బయలు మీద మంచు బిందువులాగా
వచనం హృదయం మీద వాలుతుంది

నా ప్రేమ ఆమెను ఆపలేకపోయాక
ఇక ఏమైతే నాకేంటి?
ఆమె నా పక్కన లేకపోయాక
నక్షత్రాల రాత్రి జిలుగులెన్ని ఉంటే ఏంటి?

ఇది ఇంతే!

దూర సుదూరాలలో ఎవరో పాట పాడుతున్నారు
నా ఆత్మ ఆమెను కోల్పోయిన నైరాశ్యంలో ఉంది

నా చూపు ఆమెను వెదుకుతూ
ఆమెను నా దరికి తీసుకు రావాలనే వెర్రి ప్రయాసలో..
నా మనసు ఆమెను అందుకునే తీక్షణ వీక్షణలో...

అదే రాత్రి,
వృక్షాలకు వెలుతురు వర్ణాన్ని పులిమింది
వెలుగొచ్చాక మనం ఎప్పట్లా ఉండలేం కదా

ఇది నిశ్చయం,
గతంలో ఆమెను ఇష్టపడినంతగా
ఇప్పుడు ఆమెను ప్రేమించలేను
ఆమెను స్పృశించాలని చూసిన గాలి తరంగం
ప్రయత్నించి భంగపడ్డ నా స్వరం

ఇప్పుడిక ఆమె ఇతరులది.
అవును, ఆమె వేరొకరిది
నేను చుంబించడానికి ముందరి క్షణంలాగా
ఆమె స్వరం, మెరుపులీనే దేహం, అనంతనయనాలు, అన్నీ!

అది ఖచ్చితం,
ఇక ఏమాత్రం ఆమెను నేను ఇష్టపడలేను
కానీ ఆమెను ప్రేమిస్తూనే ఉంటానేమో
ప్రేమ తాత్కాలికం, విస్మరణం అత్యంత సుదీర్ఘం.

ఎందుకంటే,
ఇలాంటి ఒకానొక రాత్రి
ఆమెను నేను నా కౌగిలిలోకి తీసుకున్నాను
ఇప్పుడా శూన్యం
నా ఆత్మను అలజడిలోకి తోసేసింది

ఆమె నాకు చేసే గాయాలలో
ఇదే చివరి బాధ అని తెలుసు
అయినా, నేను ఆమె కోసం రాస్తాను
ఈ వాక్యాలను... నా ఆఖరి వాక్యాలను...!

(సోమవారం 16 జూలై 2018)

***



# MARGARET WALKER

UNITED STATES



# మార్గరెట్ వాకర్

**(1915, జులై 7 – 1998, నవంబర్ 30)**

అమెరికా సాహిత్య చరిత్రలో 1942లోనే యంగ్ పోయెట్ అవార్డ్ పొందిన తొలి నల్లజాతి సృజనకారిణి మార్గరెట్ వాకర్. 'చికాగో నల్లజాతి పునరుజ్జీవన ఉద్యమం'లో కీలక భూమిక పోషించిన ఆమె జాక్సన్ స్టేట్ యూనివర్సిటీలో మూడు దశాబ్దాల పాటు సాహిత్యం ప్రొఫెసర్‌గా పనిచేశారు.

ఆమె రాసిన For My People, Prophets for a New Day కవితా సంకలనాలు పీడిత తాడిత ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టాయి. వివక్షకు వ్యతిరేకంగా అక్షరోద్యమానికి ఆలంబనను ఇచ్చాయి. అమెరికా అంతర్యుద్ధ కాలంలో ఛిన్నాభిన్నమైన ఓ నల్లజాతి బానిస కుటుంబ గాధను జూబిలీ (1966) పేరుతో నవలగా 30 ఏండ్లపాటు రాసింది. ఈ నవలే ఆ తర్వాత అలెక్స్ హేలీ రాసిన 'ఏడు తరాలు' (Roots-1978) నవలకు ప్రేరణ అని చెపుతారు.

తన కవిత్వాన్ని కేవలం ప్రచురణకే పరిమితం చేయకుండా మూడు ఆడియో ఆల్బమ్‌లుగా కూడా విడుదల చేసి నవ్య ఆలోచనకు శ్రీకారం చుట్టింది.

## SORROW HOME

By Margaret Walker

My roots are deep in southern life; deeper than John Brown or Nat Turner or Robert Lee. I was sired and weaned in a tropic world. The palm tree and banana leaf, mango and coconut, breadfruit and rubber trees know me.

Warm skies and gulf blue streams are in my blood. I belong with the smell of fresh pine, with the trail of coon, and the spring growth of wild onion.

I am no hothouse bulb to be reared in steam-heated flats with the music of El and subway in my ears, walled in by steel and wood and brick far from the sky.

I want the cotton fields, tobacco and the cane. I want to walk along with sacks of seed to drop in fallow ground. Restless music is in my heart and I am eager to be gone.

O Southland, sorrow home, melody beating in my bone and blood! How long will the Klan of hate, the hounds and the chain gangs keep me from my own?

2

## దుఃఖభూమి

నా మూలాలన్నీ దక్షిణాది జీవితంలోకే లోతుగా పెనవేసుకుని ఉన్నాయి. జాన్ బ్రౌన్, నాట్ టర్నర్, రాబర్ట్ లీల కన్నా గాఢంగా, లోతుగా... నేను ఇక్కడే పుట్టి పెరగడం వల్ల ఉష్ణమండల ప్రపంచంలో ఇమిడిపోయేలా నేను అలవాటు చేయబడ్డాను. ఇక్కడి పామ్ చెట్లు, అరటి ఆకు, మామిడి, కొబ్బరి, రబ్బర్ చెట్లన్నిటికి నేను తెలుసు.

వెచ్చని ఆకాశాలు, నీలి నీటి అఖాతాలు నా రక్తంలో కలిసిపోయి ఉన్నాయ్. తాజా పైన్ చెట్ల సువాసనతోనూ, చిన్నారి రక్కూన్ జంతువుల గుంపులతోనూ, విరగకాసిన అడవి ఉల్లిగడ్డ చేలతోనూ నాకు గొప్ప అనుబంధం ఉంది.

నీటి ఆవిరితో వేడిమిని పెంచే సౌకర్యం ఉన్న గృహాలలో నేనేమీ ఇంటిని వెచ్చబరిచే దీపాన్ని కాను. చెవులలో పాతాళ గృహాన్ని, సంగీతాన్ని సృష్టించుకుని లేను. ఆకాశంలోకి ప్రకృతిలోకి తొంగిచూడటానికి అవకాశం లేని ఉక్కు–చెక్క–ఇటుకలతో పేర్చిన గోడల మధ్య అంతకన్నా లేను.

పత్తితోటలు, పొగాకు, చెరకు తోటలు నాకు కావాలి... నేల మీద విత్తనాలను చల్లుతున్న సంచుల సాలు వెంట నేను నడవాలను కుంటున్నా. నా మదిలో అవిశ్రాంత సంగీతాన్ని వింటూ నన్ను నేను కోల్పోయే ఆతురతలో ఉన్నా.

ఓ నా దక్షిణాది దేశమా, నా దుఃఖ గృహమా, నా అస్థికలలోనూ, రక్తంలోనూ సుశ్రావ్య స్వరమేదో ధ్వనిస్తూ ఉంది. ఎన్ని అసూయా ద్వేషాల సమూహాలూ, అల్లరిమూకలూ, చైన్ గ్యాంగ్‌లు వచ్చినా నన్ను నా జన్మభూమి నుండి ఎంతకాలం దూరంగా ఉంచగలుగుతాయి?

(23 జూలై 2018)

***


MAHMOUD DARWISSH
PALESTINA



# మహమూద్ దర్వీష్

**(1942, మార్చి13 – 2008, ఆగష్టు 9)**

నిరంతర ధిక్కార స్వరానికి, నిత్య వివాదాల నాదానికి చిరునామా మహమూద్ దర్వీష్! 1948లో ఇజ్రాయెల్ ఆక్రమణ కన్నా ఆరేండ్ల ముందటి పాలస్తీనాలోని బార్వా పట్టణంలో జన్మించారు. తన కుటుంబంతో పాటు వలస వెళ్లి తర్వాత మాస్కోలో ఉన్నత విద్య చదివి ఆ తర్వాత ఈజిప్టు రాజధాని కైరోకు వెళ్లాడు. అతని రాజకీయ భావాల కారణంగానూ, ప్రజల్లో బహిరంగంగా తన కవిత్వాన్ని వినిపించినందుకు గానూ కొంతకాలం గృహనిర్బంధాన్ని, ఆ తర్వాత జైలు జీవితాన్ని కూడా గడిపాడు. పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్‌లో కీలక బాధ్యతలు నిర్వహించినప్పటికీ ఆ తర్వాత అభిప్రాయ బేధాలతో దాన్నుండి విడిపోయాడు.

26 ఏండ్ల ప్రవాసానంతరం 1996లో తన జన్మస్థలానికి తిరిగి వెళ్లాడు. ఆ తర్వాత ఎన్నో పత్రికలకు సంపాదకుడిగా కూడా పనిచేసారు.

దర్వీష్ మొదటగా తన 19వ ఏట The Wingless Birds తో మొదలెట్టి The Music of Human Flesh (1980), Psalms (1995), Bed of the Stranger (1999), Mural (2000), The Adam of Two Edens (2001), Stage of Siege (2002) వంటి కావ్యాలను రాశారు.

ఆయన కవిత్వం శరణార్థుల పొలికేక!
ఆయన జీవితం పాలస్తీనా ప్రజల పతాక!

## I AM THERE

*by Mahmoud Darwish*

I come from there and remember,
I was born like everyone is born, I have a mother
and a house with many windows,
I have brothers, friends and a prison.
I have a wave that sea-gulls snatched away.
I have a view of my own and an extra blade of grass.
I have a moon past the peak of words.
I have the god sent food of  birds and an olive tree
    beyond the kent of time.
I have traversed the land before
    swords turned bodies into banquets.
I come from there,
I return the sky to its mother
    when for its mother the sky cries,
    and I weep for a returning cloud to know me.
I have learned the words of blood-stained courts
    in order to break the rules.
I have learned and dismantled all the words
    to construct a single one:
Home

3

# నేను అక్కడ్నించే వచ్చాను!

నేను అక్కడ్నించి వచ్చాను!
అందుకే నాకెన్నో జ్ఞాపకాలు మిగిలాయ్
అందరు మర్త్యులకు లాగే నేనూ జన్మించాను
నాకూ ఓ తల్లి ఉంది
బహు కిటికీల గృహం కూడా ఉంది
నాకు సోదరులు, స్నేహితులు
శీతల గవాక్షపు జైలుగది కూడా ఉంది
సాగర పక్షులు కరుచుకెళ్లిన కెరటం నాదే
నాకంటూ ఓ చూపుంది
అదనంగా మరో గడ్డి పరక నా వెంట ఉంది
పదాల అంచుల వెంట
సుదూరాలలోని చందమామ నాదే
ఎగుర్తున్న పిట్టల సమూహాలు
నశించలేని సతత ఆలివ్ చెట్టు కూడా నాతోనే...
ఈ నేల మీద కత్తుల కవాతు కన్నా ముందే
నేను నడిచాను
దాని సజీవ సచేతన దేహాన్ని బరువైన బల్లగా మలిచాను

నేను అక్కడ్నించే వచ్చాను!
అక్కడ అమ్మకోసం శోకాలు పెడ్తున్న ఆకాశాన్ని చూశాను.
నీలాకాశాన్ని దాని తల్లికి అప్పగించాను
తిరిగొస్తున్న మేఘానికి నా ఉనికిని తెలపడం కోసం
నేను కూడా శోకాలు మొదలెట్టాను
ఇక నేను సునాయాసంగా శాసనోల్లంఘన చేయడానికి
న్యాయస్థానంలోని చట్టాలన్నిటిని ఔపోసన పట్టాను
అంతేనా, సమస్త పదాలనూ పుక్కిట పట్టాను
సకల శాస్త్రాలనూ ధ్వంసం చేసాను
వాటన్నిటినీ ఒకే ఒక్క పదంగా సృష్టించడం కోసం
ఆ ఒక్క పదం --
స్వదేశం!

(30 జూలై, 2018)

***



# BLAGA DIMITROVA

BULGARIA



# బ్లాగా డిమిట్రోవా

**(1922 జనవరి 2 – 2003 మే 2)**

స్లావిక్ భాషా శాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించిన బ్లాగా నికొలోవా డిమిట్రోవా బల్గేరియా దేశపు ప్రముఖ కవయిత్రి, రాజనీతిజ్ఞురాలు, జర్నలిస్ట్, హక్కుల కార్యకర్త. 1970 దశకంలో నాటి బల్గేరియా ప్రభుత్వ ఆంక్షలను ఎదుర్కొన్నప్పటికీ అణిచివేతకు వ్యతిరేకంగా కవితాగానాన్ని చేసిన ధీరురాలు.

Fire Flies Fading, Questions, Because the Sea is Black, Scars, Forbidden Sea, The Last Rock Eagle వంటి ఎన్నో కావ్యాలను రాసి బల్గేరియన్ మేధోవర్గంలో సంచలనాన్ని, ఆలోచనలను రేకెత్తించారు. ప్రముఖ రచయిత జాన్ అప్‌డైక్ రాసిన The Bulgarian Poetess అనే కథకు ఈమెనే స్ఫూర్తి.

బల్గేరియాలో కమ్యూనిస్టు ప్రభుత్వం పతనమైన తర్వాత 1992లో ఆ దేశ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన తొలి మహిళ ఆమె.

మొత్తంగా ఆమె కవనం – ప్రపంచ మహిళల హృదయ స్వర్గం!

ఆమె గమనం – అంతర్ బహిర్ ప్రపంచ సంఘర్షణల భాస్వరం!!

## Ars Poetica

***by Blaga Dimitrova***

Write each of your poems
as if it were your last.

In this century, saturated with strontium,
charged with terrorism,
flying with supersonic speed,
death comes with terrifying suddenness.

Send each of your words
like a last letter before execution,
a call carved on a prison wall.

You have no right to lie,
no right to play pretty little games.
You simply won't have time
to correct your mistakes.

Write each of your poems,
tersely, mercilessly,
with blood — as if it were your last.

## As Long as You're Upright

Don't forget to rejoice! —
the wise trees whisper
as they crash on failing knees
under the ax.

Don't forget to rejoice!
As long as you're upright,
as long as you encounter the wind,
as long as you breathe the heights.

As long as the ax slumbers.

4

## కావ్య కళ!

నీ ప్రతీ కవితనీ రాయి
అదే నీ ఆఖరి వాక్యం అని నమ్ము!

ఈ శతాబ్దం యావత్తూ
ఎర్ర వెలుగును నిలువెల్లా కట్టుకుంది
స్ట్రాన్షియం మంటల నుంచి పుట్టిన జ్వాల అది
తీవ్రవాదాన్ని ఆవాహన చేసుకొని ఉంది
సూపర్ సోనిక్ వేగంతో ఎగిరెళ్తోంది
మృత్యువు కూడా అంతే
అకస్మాత్తుగా ఏ దిక్కునుండో
బీభత్స రూపంతో ప్రత్యక్షమవుతుంది

అది జరుగడానికన్నా ముందే–
ఉరి తీయడానికి ముందరి
చిట్టచివరి లేఖలాగా
నీ ప్రతి మాటని జాగ్రత్తగా పంపించు
జైలు గోడలపై నీ నినాదాన్ని చెక్కు.

ఇప్పుడిక,
విరామం తీసుకోవడానికి నీకు హక్కు లేదు
చిన్నారి పొన్నారి ఆటలాడటానికీ నీకు హక్కు లేదు
నీ తప్పులను నువ్వు సరిదిద్దుకోవడానికి
అసలు సమయమే లేదు.

అందుకే
నీ ప్రతీ కవితనీ రాయి
సంక్షిప్తంగా, నిర్ధాక్షిణ్యంగా, నిర్దయగా
రక్తంతో.. స్వేదంతో.. కన్నీళ్లతో..
బహుశా అదే నీ ఆఖరి వాక్యం అని అనుకొని రాయి!

5

## నువ్వు నిటారుగా నిలిచినంత వరకు...!

'ఆనందాన్ని
క్షణకాలమైనా మరిచిపోకు!'
గొడ్డలి వేటుకు
మోకాళ్ళకంటా కూలిపోతున్న నిమిషాల
మేధోవృక్షాల గుసగుసల ఆలాపన.

'సంతోషాన్ని
లిప్త సమయమైనా విస్మరించకు!'
నువ్వు నిటారుగా నిలిచినంత కాలం
నువ్వు గాలితో పోరాడినంతకాలం
నువ్వు శిఖరాలని శ్వాసిస్తున్నంత కాలం
గండ్ర గొడ్డలి నిద్రాణమై ఉన్నంత కాలం...

6 ఆగష్టు 2018

***


AI OGAWA
UNITED STATES



# అయ్

**(1947 అక్టోబర్ 21- 2010 మార్చి 20)**

తనని తాను 1/2 జపనీస్‌గా, 1/8 చాక్టా-చికాసా జాతిగా, 1/4 నల్లజాతి వనితగా అభివర్ణించుకున్న ఈ అమెరికన్ కవయిత్రి అసలు పేరు ఫ్లోరెన్స్ ఆంథోనీ! చాలా ఏండ్ల వరకు తన తండ్రి ఎవరో తెలియకుండా పెరిగిన ఆమె, తన తండ్రి ఓ జపాన్ దేశీయుడని తెలుసుకున్న తర్వాత తన పేరును అయ్‌గా మార్చుకున్నది. జపాన్ భాషలో దీనర్థం ప్రేమ!

19వ శతాబ్దంలో రాబర్ట్ బ్రౌనింగ్ ప్రచారంలోకి తెచ్చిన Dramatic Monologue ప్రక్రియకి సమకాలీన సంవేదనలను జోడించి కవిత్వాన్ని రాసిన ఆమె, Cruelty (1973), Killing Floor (1979), Sin (1986), Fate (1991), Greed (1993), Dread (2003) వంటి కావ్యాలను ప్రచురించింది.

1999లో Vice కవితా సంకలనానికి ప్రతిష్టాత్మక నేషనల్ బుక్ అవార్డును, మరెన్నో పురస్కారాలను అందుకున్నది.

## CONVERSATION

by *Ai Ogawa*

We smile at each other
and I lean back against the wicker couch.
How does it feel to be dead? I say.
You touch my knees with your blue fingers.
And when you open your mouth,
a ball of yellow light falls to the floor
and burns a hole through it.
Don't tell me, I say. I don't want to hear.
Did you ever, you start,
wear a certain kind of dress
and just by accident,
so inconsequential you barely notice it,
your fingers graze that dress
and you hear the sound of a knife cutting paper,
you see it too
and you realize how that image
is simply the extension of another image,
that your own life
is a chain of words
that one day will snap.
Words, you say, young girls in a circle, holding hands,
and beginning to rise heavenward
in their confirmation dresses,
like white helium balloons,
the wreathes of flowers on their heads spinning,
and above all that,
that's where I'm floating,
and that's what it's like
only ten times clearer,
ten times more horrible.
Could anyone alive survive it?

6

## సంభాషణ!

మనం ఒకరినొకరు చూసుకొని చిరునవ్వుకుంటాం
చువ్వలతో అల్లిన సోఫాకి అభిముఖంగా
నేను వెనక్కి వాలుతాను
'మరణించడమనేది ఎలా ఉంటుంది?' నేనంటాను
నీ నీలి వేళ్ళతో నా మోకాళ్ళని స్పృశిస్తావు
ఏదో చెప్పడానికి నువ్వు నోరు తెరిచిన మరుక్షణం
ఓ పసుపు పచ్చ కాంతి బంతి దొర్లిపడి
నేలపై మంటలతో అగాథాన్ని సృష్టిస్తుంది
'నాకేమీ చెప్పకు', నేనంటాను,
నేనేమీ వినదల్చుకోలేదు
'నువ్వు ఎప్పుడైనా, యాదృచ్ఛికంగానైనా, అనుకోకుండానైనా
ఒకలాంటి గమ్మత్తయిన దుస్తులను ధరించావా?'

అలా అయితే...
నీ గమనింపు లేకుండానే అప్రయత్నంగానే
నీ చేతివ్రేళ్ళు ఆ దుస్తులను తడుముతాయి
అనాలోచితంగానే నువ్వు
కాగితాన్ని కత్తిరిస్తున్న కత్తి సవ్వడిని వింటావు
నువ్వు చూస్తావు కూడా
అప్పుడు నీకు తెలిసొస్తుంది
ఆ దృశ్యం మరో దృశ్యానికి కొనసాగింపు అని
నీ సొంత జీవితం ఓ మాటల సంకెల అని
ఒకానొకరోజు అవి దుర్భర ధ్వని అవుతుందని...!

నువ్వెన్నో మాటలు చెప్తావు
అమ్మాయిలెందరో వృత్తాకారంలో
చేతులు కలిపి హారంలా నిలబడి ఉంటారు
హీలియం నింపిన ధవళ బెలూన్‌లలాగా
వారి వారి మత సంప్రదాయ వస్త్రాలలో..
వారి తలలపై అలంకారాలుగా పూల కిరీటాలు
అవి అలవోకగా జారిపడుతుంటాయి
వారు మాత్రం

స్వర్గలోకం దిశగా పయనించడానికి సమాయత్తమౌతూ...
అయితే, వీటన్నింటికీ అతీతంగా, ఎగువగా
నేను ఏ అనామక లోకంలోకో తేలిపోతూ ఎగిరెళ్ళుతుంటాను
అది ఎలా ఉంటుందంటే
విహారయానంలోని అమ్మాయిల కన్నా
పదిరెట్లు స్పష్టంగా
పదిరెట్లు భారంగా...
ఇప్పుడు చెప్పు –
ఈ ప్రపంచంలో బతికిన ఏ ఒక్కడైనా
ఇలాంటి జీవితాన్ని తట్టుకుని గెలిచి ఉంటాడా?

(13 ఆగష్టు 2018)

***



# CHARLES BUKOWSKI

GERMANY



# చార్లెస్ బుకోవ్ స్కీ

**(1920 ఆగస్ట్ 16 – 1994 మార్చి 9)**

"కవి నిరంతరం ప్రజల పక్షమే! అందులోనూ పేదప్రజలకు ఇరుదిక్కులా అక్షరాలతో రక్షణగా నిలబడేవాడు!" అని నమ్మి, దాన్నే ఆచరించి జీవితానికి – సాహిత్యానికి అభేదతను పాటించిన జర్మన్–అమెరికన్ కవి హెన్రీ చార్లెస్ బుకోవ్‌స్కీ. లాస్ ఏంజెల్స్ నగరం నుంచి ప్రచురించే పత్రిక 'ఓపెన్ సిటీ'లో అమెరికన్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల మీద ధిక్కార స్వరాన్ని వ్యాసాలుగా రాసి ఎఫ్.బి.ఐ. పోలీసుల నిర్బంధాన్ని చవిచూశాడు. విప్లవ మేధావులతో అజ్ఞాత జీవితపు రారాజుగానూ, ప్రఖ్యాత 'టైమ్' మ్యాగజైన్ వారిచేత అమెరికన్ అట్టడుగు, అణగారిన ప్రజల గొంతుకగా అభివర్ణించబడిన బుకోవ్‌స్కీ నిమ్నస్థాయి సామాన్యుల గుండెల్లో తన కవితల ద్వారా సుస్థిరస్థానం సాధించారు.

సాధారణ ప్రజానీకం దుఃఖాన్నీ, అవసరాలనీ, ఆకాంక్షలనీ వ్యక్తం చేయడానికి కవిత్వాన్ని బలమైన సాధనంగా మలుచుకున్న ఆయన, చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని పత్రికలకు తన కవితలను రాసేవాడు. తన అక్షరాలూ, భావాలు విస్తృతం కావడానికి ఇది ఓ మార్గమని చెప్పే ఆయన, మొదట్లో పోస్టాఫీస్‌లో చిన్న ఉద్యోగం చేసి, ఆ తర్వాత పూర్తిస్థాయి కవిగా కలం పట్టారు. ఆయన Flower, Fist and Bestial Wall (1960), It Catches My Heart in its Hands (1963), Crucifix in a Deathhand (1965), At Terror Street and Agony Way (1968), Fire Station (1970), Burning in Water, Drowning in Flame (1974), Maybe Tomorrow (1977), People Poems (1991) వంటి ఎన్నో కావ్యాలను రాశారు.

మొత్తంగా ఆయన గళం అమెరికన్ నగర జీవిత సాగరంలో నిప్పులు పుట్టించింది! ఆయన కలం సామాన్యుల గుండెల్లోని అగ్నిజ్వాలలకు ఆర్ద్రతను అందించింది!

## HELLO, HOW ARE YOU?

*Charles Bukowski*

Hello, How Are You?
this fear of being what they are:
dead.

At least they are not out on the street, they
are careful to stay indoors, those
pasty mad who sit alone before their tv sets,
their lives full of canned, mutilated laughter.

Their ideal neighborhood
of parked cars
of little green lawns
of little homes
the little doors that open and close
as their relatives visit
throughout the holidays
the doors closing
behind the dying who die so slowly
behind the dead who are still alive
in your quiet average neighborhood
of winding streets
of agony
of confusion
of horror
of fear
of ignorance.

A dog standing behind a fence.

A man silent at the window.

# 7

## హలో, మీరు బాగున్నారా?

హలో, మీరెలా ఉన్నారు?
ఇప్పుడు వాళ్ళున్న స్థితిలో
తట్టుకోలేని భీతి ఒక్కటే..
చనిపోవడం!

కనీసం వాళ్ళు
నట్టనడి వీధిలో లేరు
చాలా సురక్షితంగా, భద్రంగా గదుల్లో ఉన్నారు
కాకపోతే ఒంటరిగా టీవీలకు అతుక్కుపోయి
పాలిపోయిన ముఖాలతో
జీవితాలను డబ్బాల్లోకి కుదించేసుకొని
సొట్టపోయిన వంకర టింకర నవ్వులతో ఉన్నారు

వారి పొరుగుతనం ఎంతో ఆదర్శవంతం
అది వారి ప్రతీ పనిలో ప్రస్ఫుటం
వాహనాలను పార్క్ చేసిన రీతిలో
పచ్చిక బయళ్లను సతతం హరితంగా ఉంచుకున్న తీరులో
చిన్న గదులను సైతం అలంకరించిన విధానంలో..
సెలవు రోజుల్లో
వారి బంధువుల రాకపోకల సందర్భంలో
ఇంటి తలుపులు
తెరుచుకుంటూ మూసుకుంటూన్న క్షణాలలో...

అయితే ఒక్కోసారి వారి ఇంటి తలుపులు మూసుకుంటాయి
ఎవరైతే అంతిమ ఘడియలలో
మరణానికి సమీపంగా ఉంటారో
వారి విషయంలో తలుపులు మూసుకుంటాయి
నీ పొరుగుతనపు సగటు ప్రశాంత సమయంలో
మెల్లగా జీరాడే గాలివీధుల్లో
మరణానికి ఆసన్నమవుతూ
ఎవరైతే ఇంకా సజీవంగా ఉంటారో
వారి కోసం తలుపులు మూసుకునే ఉంటాయి
ఎవరైతే ఒక మహావిషాదానికి – ఓ భారీ సందిగ్ధతకు

ఓ బీభత్సానికి – ఓ భయానికి
ఓ అజ్ఞానానికి సాక్షిగా నిలుస్తారో
వారికి తలుపులు మూసుకునే ఉంటాయి

ఆ క్షణం –
కంచెకు ఆవల నిలబడి
ఓ కుక్క బిత్తర చూపులు చూస్తుంది

కిటికీ చెంత ఓ మనిషి
నిశ్శబ్దాన్నే నివాళిగా గానం చేస్తూ ఉంటాడు!

(20 ఆగష్టు 2018)

***



# CZESLAW MILOSZ

Polish American



# జెస్లా మిలోజ్

**(1911 జూన్ 30 – 2004 ఆగష్టు 14)**

లిథువేనియాలో పుట్టి పెరిగి, చదువుకొని 'పోలిష్' భాషలో రచనలు చేసి, అమెరికాలో పౌరసత్వం పొందిన జెస్లా మిలోజ్ కవి మాత్రమే కాదు, రచయిత, అనువాదకుడు, దౌత్యవేత్త కూడా.

స్టాలినిజంకు వ్యతిరేకంగా The Captive Mind (1953) అనే పుస్తకం రాసి సంచలనం సృష్టించిన ఆయన, ఆ తర్వాత పోలండ్ జాతి వ్యతిరేకిగా, క్యాథలిక్ మత వ్యతిరేకిగా కూడా విమర్శలకు గురయ్యాడు.

ఆయన రాసిన Three Winters (1936), Rescue (1945), The World (1945), A Treatise on Poetry (1957), City without a Name (1969), Unattainable Earth (1984), Facing the River (1994), The Second Space (2002) వంటి కావ్యాలు ఆయనలోని తాత్త్విక సంఘర్షణలకు, నిర్మొహమాట ధోరణికి, నిరంతర సత్యాన్వేషణా స్ఫూర్తికి అద్దంపట్టి, 'కవి నిరంకుశుడు' అన్న మాటని నిజం చేస్తాయి.

ఆయన 1980లో ప్రతిష్ఠాత్మక నోబెల్ సాహిత్య బహుమతిని గెల్చుకున్నారు.

# HOPE

*Czeslaw Milosz*

Hope is with you when you believe
The earth is not a dream but living flesh,
That sight, touch, and hearing do not lie,
That all things you have ever seen here
Are like a garden looked at from a gate.

You cannot enter. But you're sure it's there.
Could we but look more clearly and wisely
We might discover somewhere in the garden
A strange new flower and an unnamed star.

Some people say we should not trust our eyes,
That there is nothing, just a seeming,
These are the ones who have no hope.
They think that the moment we turn away,
The world, behind our backs, ceases to exist,
As if snatched up by the hands of thieves.

8

## ఆశ!

నువ్వెన్నైనా చెప్పు
నీతోనే ఆశ ఉంటుంది
భూమి ఓ స్వప్న శకలం కాదు
సజీవ మాంసపు ముద్ద అని
నువ్వు నమ్మినంతవరకు!

ఆ చూపు.. స్పర్శ.. వినికిడి.. ఏవీ అబద్ధమాడవు కదా
అందుకే గేట్ ముందు నిలబడి
తోటలోకి చూసినట్లు చూడకు
అప్పుడు మాత్రమే నీ జీవితంలో
నువ్వెప్పుడూ కనీ వినీ ఎరగని విశేషాలన్నీ
అక్కడే నీకు సాక్షాత్కరిస్తాయి!

నిత్య నిరాశలను మోసుకుంటూ
నువ్వు యే తోటలోకీ ప్రవేశించలేవు
కానీ దాని ఉనికిని నువ్వు ఖచ్చితంగా నమ్ముతావు
మనం మరింత స్పష్టంగా, బౌద్ధికంగా
ఈ నిజాన్ని చూడగలమా?
అలా అయితే...
ఆ తోటలో ఏదో ఓ మూల
మన దృష్టిపడని ప్రదేశంలో
ఓ వింతైన కొత్త పుష్పాన్నో
ఓ అనామక నక్షత్రాన్నో
మనం కనుగొనగలం!

కొంతమంది అంటారు..
మన కళ్ళను మనం నమ్మొద్దని
అక్కడేమిలేదని,
అది అంతా మనం అనుకుంటున్నది మాత్రమేనని!
మనం వెనుతిరిగిన మరుక్షణం
ఏ దొంగల ముఠా కబంధ హస్తాలో
ఈ లోకాన్ని కబళిస్తాయని
మన తర్వాత ఈ ప్రపంచం ఇక మనలేదని...
వాళ్ళు లోకంపై ఆశను పోగొట్టుకున్నవారు...
అప్పుడు అక్కడ శూన్యం తప్ప మరేదీ కనిపించదు!

(3 సెప్టెంబర్ 2018)

***



# GU CHENG

CHINA



# గు చెంగ్

**(1956 సెప్టెంబర్ 24 - 1993 అక్టోబర్ 8)**

ఆధునిక చైనా కవిత్వాన్ని మలుపు తిప్పిన కవి గు చెంగ్! తన తండ్రి ప్రముఖ సైనిక కవి అయిన గు గోంగ్ నుంచి వారసత్వంగానూ, ప్రకృతి-సామాజిక పరిశీలన నుంచి బౌద్ధికంగానూ కవిత్వాన్ని పుణికిపుచ్చుకొని, కవిత్వాన్ని తన లోలోపలి మనోభావాల అభివ్యక్తీకరణ సాధనంగా నమ్మిన ఆయన తన బాల్యం నుంచే కవితా సృజనను ఆరంభించారు.

చైనాలో 1966-76 కాలంలో సంభవించిన సాంస్కృతిక విప్లవంలో భాగంగా, కళా, సాంస్కృతిక, సాహితీరంగాలపై చైనా ప్రభుత్వం విధించిన ఆంక్షలకు వ్యతిరేకంగా రూపొందిన Misty Poets ఐదుగురిలో ఒకడిగా (బెయ్‌దావో, షు టింగ్, హె డాంగ్ యాంగ్ లియాన్‌లు మిగతా నలుగురు) క్రియాశీల పాత్ర పోషించారు. దీనికి 'టుడే' పత్రిక ద్వారా అస్పష్ట కవితా ఉద్యమానికి (Menglong Shi) శ్రీకారం చుట్టారు.

బీజింగ్‌లో పుట్టి, దేశదేశాలూ తిరిగి, 1989లో ప్రవాసంలోకి వెళ్లిపోయి, చివరికి ఆక్లాండ్ విశ్వవిద్యాలయంలో (న్యూజీలాండ్) అధ్యాపకుడిగా పనిచేసిన ఆయన, వ్యక్తిగత కారణాలతో తన భార్య 'జై యి'ని హత్య చేసి, ఆ తర్వాత ఉరి వేసుకొని మరణించాడు.

ఆయన కవితా సంకలనాల్లో Sea of Dreams, Nameless Flowers వంటివి ప్రముఖమైనవి.

జీవితంలోనూ, కవిత్వంలోనూ ధిక్కారాన్నే ప్రకటించి, ఆంక్షలను కాలదన్ని స్వేచ్ఛను ప్రేమించి, నిత్య వివాదాలతో వ్యవస్థను ప్రశ్నించి, అస్పష్ట జగతే సమకాలీన సార్వత్రిక సత్యంగా భావించిన 'గు చెంగ్'నవీన చైనా వచన కవిత్వానికి దిక్సూచి!

## FAREWELL

*Gu Cheng*

Today
You and I
Are stepping over that venerable threshold
Don’t offer blessings
Don’t say goodbye
To do so would sound like a performance
Better to keep silence
Concealing isn’t necessarily deceptive
Why not leave memories for the future
Just as we leave dreams in the night
Or tears in the sea
And wind in the sails

*translated by Fang Dai, Dennis Ding, & Edward Morin*

9

# వీడ్కోలు!

ఆ రోజు..
నువ్వు – నేను – మనిద్దరం
ప్రాచీన సంప్రదాయపు గడపను దాటేసి నడుద్దాం
నాకు మేలు జరగాలని ప్రార్థించకు
నాకు వీడ్కోలూ పలకకు
అదంతా ఓ తమాషా మాత్రమే!
మౌనమే మహోన్నత వ్యక్తీకరణ
వంచనకు తావులేని నిజ నిర్ధారణ

ఇప్పుడిక –
రాత్రి కోసం స్వప్నాలను వదిలేసినట్లుగా
సాగరం కోసం కన్నీళ్లను తర్పణం ఇచ్చినట్లుగా
చీకటి నదిలో గాలిని తరలించినట్లుగా
గతకాలపు ఆలోచనలను వదిలేయ్
రేపటి వెలుగుల భవిత కోసం...!

(10 సెప్టెంబర్ 2018)

***



# LANGSTON HUGHES

UNITED STATES



# లాంగ్ స్టన్ హ్యూస్

**(1902 ఫిబ్రవరి 1 – 1967 మే 22)**

కవిగా, సామాజిక కార్యకర్తగా, నవలా, నాటక రచయితగా అమెరికన్ సాహిత్యానికి కొత్త పోకడలను అందించినవాడు 'జేమ్స్ మెర్సర్ లాంగ్‌స్టన్ హ్యూస్'! 1920 దశాబ్దంలో వచ్చిన జాజ్ కవిత్వోద్యమానికి (జాజ్ సంగీతపు లయతో, జాజ్ గీతకారులు, సంగీతాన్ని కవితా వస్తువులుగా చేసుకొని వచ్చిన కవిత్వం), న్యూయార్క్ నగరంలో మొదలైన "హార్లెమ్ పునరుజ్జీవనోద్యమానికి" ఆలోచనా ధోరణుల్లో బౌద్ధిక, సామాజిక, కళాత్మక చేతనాన్ని కలిగించింది. ('నవ నీగ్రో ఉద్యమం' అని మరో పేరు) దోహదం చేసిన తొలితరం మార్గదర్శి లాంగ్‌స్టన్!

పుట్టుకతో నీగ్రోగా జన్మించి వర్ణ వివక్ష తాలూకు అన్ని దుఃఖాలనూ అనుభవించిన ఆయన, జీవించినంతకాలం సమానత్వం కోసం పరితపించి, దాన్నే తన సాహిత్యం నిండా పరిచారు ఆయన, The Weary Blues (1926) తో మొదలుపెట్టి Dear Lovely Death (1931), A New Song (1938), Fields of Wonder (1947), Montage of a Dream Deferred (1951), The Panther and the Lash (1967) వంటి ఎన్నో కావ్యాలను రాశారు.

Walt Whitman కవిత్వం చేత ప్రభావితమైన ఆయన, అమెరికన్ సాహిత్యంలో నీగ్రోల అస్తిత్వ ప్రకటనకు వెర్రి గొంతుకనిచ్చి మోసిన విశ్వనరుడు!

## AS I GREW OLDER

*Langston Hughes*

It was a long time ago.
I have almost forgotten my dream.
But it was there then,
In front of me,
Bright like a sun—
My dream.
And then the wall rose,
Rose slowly,
Slowly,
Between me and my dream.

Rose until it touched the sky—
The wall.
Shadow.
I am black.
I lie down in the shadow.
No longer the light of my dream before me,
Above me.
Only the thick wall.
Only the shadow.
My hands!

My dark hands!
Break through the wall!
Find my dream!
Help me to shatter this darkness,
To smash this night,
To break this shadow
Into a thousand lights of sun,
Into a thousand whirling dreams
Of sun!

10

## నేను ఎదుగుతున్నప్పుడు...!

యుగాల క్రితం నాటి మాట ఇది
నా చిరకాల స్వప్నాన్ని నేను
దాదాపుగా మర్చిపోయిన కాలమది
కానీ అప్పట్లో ఆ స్వప్నం
నా కళ్ళముందు సాక్షాత్కరించింది
సూర్యునంత తేజోవంతంగా...
అప్పుడే ఎక్కడినుంచో ఓ గోడ మొలిచింది
నెమ్మదిగా ఎదిగింది
నాకు నా స్వప్నానికీ మధ్య నిలువుగా...

మెల్ల మెల్లగా పెరుగుతూ పోయింది
నా స్వప్నానికీ నాకూ మధ్య అడ్డంగా...
అలా పెరిగి పెరిగి... ఆకాశాన్ని అందుకుంది!
ఇప్పుడిక నా మీదంతా నీడదే రాజ్యం
నా ముఖం నల్లబడిపోయింది
నా స్వప్నజ్యోతి ఎంతోకాలం నిలువలేదు
నా ముందూ... నా పైనా...
కేవలం మందపు గోడ మాత్రమే
కేవలం అంధకార ఛాయ మాత్రమే!

ఇప్పుడిక నాకు నా హస్తాలే శరణ్యం
చేతుల చేతలే నా ఆయుధం
అడ్డంగా ఎదిగిన గోడల్ని బద్దలు కొట్టడానికి
నా స్వప్నాన్ని నేను తిరిగి కనుక్కోడానికి...
ఈ గాఢాంధకారాన్ని ముక్కలు చేయడానికి!
నాతో సహకరించండి..
ఈ నిశీధి రాత్రిని అంతం చేయడానికి
ఈ గోడ నీడలని ఛిద్రం చేయడానికి...!
నాతో కలిసి రండి..
వేల కాంతుల సూర్యునిలోకి పయనించడానికి
సూర్యుని వేనవేల సుడుల
స్వప్నాన్ని ఆహ్వానించడానికి..!!

(17 సెప్టెంబర్ 2018)

***



# PÄR LAGERKVIST

SWEDEN



# పార్ లాగర్ క్విస్ట్

**(1956 సెప్టెంబర్ 24 – 1993 అక్టోబర్ 8)**

దక్షిణ స్వీడన్‌లో ఓ స్టేషన్ మాస్టర్ కొడుకుగా జన్మించి ఆ తర్వాత ఫ్రాన్స్, ఇటలీలలో అత్యధిక కాలం పర్యటించిన కవి, రచయిత, నాటకకర్త, చిత్రకారుడు పార్ ఫేబియస్ లాగర్ క్విస్ట్!

అనాది కాలం నుంచి ఏ పురాణ ప్రతీకలు, నీతి సూత్రాలు సమాజగతిని నిర్దేశిస్తూ వచ్చాయో, అవే పురాణ గాథలను, ప్రతీకలను నిరసన ధ్వనులుగా, నవ్య ఆలోచనా ప్రేరకాలుగా కవిత్వీకరించిన ఆధునిక కవి లాగర్ క్విస్ట్!!

పుట్టి పెరిగిందంతా సంప్రదాయ క్రైస్తవ కుటుంబం లోనే అయినా, దానికి అతీతంగా తొలినాళ్ళలో రాడికలిస్ట్ దృక్పథాన్ని, ఆ తర్వాత మానవతా ధోరణిని, సర్వ మానవ సమానత్వ స్ఫూర్తిని తన జీవితంలో – సాహిత్యంలో ఆచరించి, మతం కన్నా మానవుడు, మానవుడి కన్నా మానవాళికే తన ప్రాధాన్యం అని చాటిచెప్పిన సాహితీమూర్తి!

విలువల విధ్వంసాన్ని, యుద్ధ బీభత్సాన్ని, ప్రకృతి వినాశనాన్ని చూసి చలించిన ఆయన, మానవ వేదనను, సంవేదనలను, యాతనను, గోసను తన అక్షరాల్లో అద్దం పట్టే ప్రయత్నం చేశారు. నిరంతరం గెలుస్తున్న మానవుడు అంతరంగంలో ప్రతీక్షణం ఓడిపోతున్న దృశ్యాన్ని, విశ్వప్రేమలో తనను తాను పునర్నిర్మించుకుంటున్న వాస్తవాన్ని తన కవిత్వంలో సాక్షాత్కరింపజేశాడు.

Anguish (1916), Songs from the Heart (1926) వంటి కావ్యాలతో ప్రసిద్ధికెక్కిన ఆయనను 1951లో ప్రతిష్ఠాత్మక నోబెల్ సాహిత్య బహుమతి వరించింది.

## ANGUISH

*Pär Lagerkvist*

Anguish, anguish is my heritage,
the wound of my throat,
the cry of my heart in the world.
Now the lathered sky congeals
in the coarse hand of night;
now the forests
and the rigid heights
rise barrenly against
the dwarfed vault of the sky.
How hard everything is,
how stiffened, black and silent!

I grope about this darkened room,
I feel the sharp edge of the cliff against my finger.
I tear my sore and aching hands
on the hills and darkened woods,
on the black iron of sky
and on the cold earth!

Anguish, anguish is my heritage,
the wound of my throat,
the cry of my heart in the world.

11

## వేదన!

వేదన...
వేదనే నా తరతరాల వారసత్వ సంపద
నా స్వరాన్ని ఛిద్రం చేసిన గాయం
నా హృదయ రోదన
మొత్తంగా ఈ ప్రపంచానికో శోక గీతం!

ఇప్పటి ఆకాశం
నురగలు కక్కుతున్న సముద్రం
అంతరిక్షం ఓ శవం
గడ్డకట్టి బిగుసుకుపోయిన హస్తంలా రాత్రి!

ఇపుడీ చిక్కటి వనాలు
దృఢంగా ఎత్తుగా నిటారైన శిఖరాలు
పచ్చదనం కరువైన బంజరులు
కుప్ప కూలిన మరుగుజ్జు ఆకాశానికి వ్యతిరేకంగా
ఎగిసి నిలుస్తాయి
ఇదంతా ఎంత కష్టమో కదా
బిగదీసుకొని శిలలా మారడం
చీకట్లోకి, అశ్శబ్దంలోకి కూరుకుపోవడం...!

అంధకార మందిరంలో
చేతుల కళ్ళతో వెదుకులాడాను
నా వేలి కొసలకి ఏదో గుచ్చుకున్న అనుభూతి
బహుశా మొనదేలిన కొండ అంచు కావచ్చు!
విలవిలలాడేలా నొప్పి
చేతుల్ని విరిచేసి విసిరేసాను
కొండల మీదికి – కారడవుల మీదికి
ఇనుప గగనపు నిశీధిపైకి
శీతల భూతలం మీదికి...!

ఆఖరికి వేదన... వేదనే
నా యుగయుగాల పరంపర
గాయం పలికే గానం
ఈ లోకంలో
మనసు వెక్కిళ్ళ మౌన దుఃఖం..!

(1 అక్టోబర్ 2018)

***



# DYLAN THOMAS

UNITED KINGDOM

# డిలాన్ థామస్

**(1914 అక్టోబర్ 27 – 1953 నవంబర్ 9)**



ఇంగ్లీష్ సాహిత్య ప్రొఫెసర్ అయిన తండ్రి ద్వారా బాల్యంనుంచే కవిత్వాన్ని వింటూ పెరిగిన డిలాన్ మార్లెయస్ థామస్, తన అనారోగ్యం, ఆత్మన్యూనత, సిగ్గరితనం వల్ల చదువుకు 16వ ఏటనే స్వస్తి పలికాడు. ఇంగ్లీష్ తప్ప అన్ని సబ్జెక్టులనూ నిర్లక్ష్యం చేసిన ఆయన South Wales Daily Post పత్రికా విలేఖరిగా జీవితాన్ని ప్రారంభించి, ఆ తర్వాత పూర్తిస్థాయి కవిగా మారి, తన 20వ యేట తొలి కవితా సంకలనం 18 Poems ప్రచురించాడు.

BBC Radio కి స్క్రిప్ట్ రచయితగా, Me and My Bike, Rebecca's Daughters వంటి సినిమాలకు కథా రచయితగా పనిచేశాడు. ఇటలీ, అమెరికాలలో విస్తృతంగా పర్యటించి కావ్య పఠనంను ఒక కళగా ప్రచారం చేశాడు. Romanticism ఛాయలో, గాఢమైన ప్రతీకలను పొదిగి, ఎన్నెన్నో మానవ భావోద్వేగాలకు తన కవిత్వంలో పట్టంగట్టారు.

డిలాన్ The Map of Love (1939), The World I Breath (1939), Deaths and Entrances (1946), In Country Sleep and other Poems (1952) వంటి కావ్యాలతో, సాహితీ లోకంలో బలమైన ముద్రవేశాడు.

## OUT OF THE SIGHS

*Delan Thomas*

Out of the sighs a little comes,
But not of grief, for I have knocked down that
Before the agony; the spirit grows,
Forgets, and cries;
A little comes, is tasted and found good;
All could not disappoint;
There must, be praised, some certainty,
If not of loving well, then not,
And that is true after perpetual defeat.
After such fighting as the weakest know,
There's more than dying;
Lose the great pains or stuff the wound,
He'll ache too long
Through no regret of leaving woman waiting
For her soldier stained with spilt words
That spill such acrid blood.

Were that enough, enough to ease the pain,
Feeling regret when this is wasted

That made me happy in the sun,
How much was happy while it lasted,
Were vagueness enough and the sweet lies plenty,
The hollow words could bear all suffering
And cure me of ills.

Were that enough, bone, blood, and sinew,
The twisted brain, the fair-formed loin,
Groping for matter under the dog's plate,
Man should be cured of distemper.
For all there is to give I offer:

Crumbs, barn, and halter.

12

# నిట్టూర్పుల లోంచి

వేదన వృక్షపు ఛాయకు ఆవల
దీర్ఘకాల నిట్టూర్పులలోంచి ఓ చిన్ని ఆశ ఉద్భవిస్తుంది
విషాదపు మహా ఆయుధంతో దాన్ని నేను నేల కూలుస్తాను
ధైర్యం మొలకెత్తుతుంది
మర్చిపోతుంది... వెక్కివెక్కి ఏడుస్తుంది
మళ్ళీ ఓ చిన్నారి ఆశ తొంగిచూస్తుంది
ఆస్వాదిస్తాం.. బాగుంది అనుకుంటాం
మొత్తంగా ఏదీ నిరాశ పరచదు
గొప్పగా ప్రేమించకపోయినా ఫరవాలేదు
కనీసం ఒక ప్రశంస, ఒకింత నిశ్చింత కావాలి
శాశ్వత ఓటమి పొందిన తర్వాత
నిగ్గు తేలే సత్యం మాత్రం ఇదే!

మొదటి అడుగు వేసిన మనిషికి
జ్ఞాత బలహీనతల మధ్య యుద్ధానంతరం
మృత్యువును మించినదేదో అనుభవంలోకి వస్తుంది
నొప్పులన్నిటినీ మటుమాయం చేసి గాయాన్ని కప్పేసి
ఆ విషాదాన్ని మాత్రం గుండెల్లో మోస్తూనే ఉంటాడు
తనకోసం ఎదురుచూస్తున్న ఓ అనామకురాలిని
అర్థాంతరంగా వదిలేసాననే చింతయినా లేకుండా...
ఇది దుర్భాషల మురికిని నిలువెల్లా కప్పుకున్న సైనికుడి నిస్తేజం
చిమ్ముతున్న పచ్చి నెత్తురు ఒలుస్తున్న నిజం

ఈ నొప్పిని తగ్గించడానికి అది సరిపోతుందా
వగచి వగచి చింతించిన వృథా సమయాలు
కలలన్నీ నెరవేరాక నాలో సంతోషాన్ని నింపే ఘడియలు

ఇదెంత ఆనంద సందర్భం
అది నిలిచేది యెంతకాలం
ఈ అస్పష్టత యుక్తమైనదేనా? తీయని అబద్ధాలు సమృద్ధమేనా?
ఈ ఖాళీ మాటలు సమస్త దుఃఖాన్నీ మూట కట్టగలుగుతాయా?
నా సమస్త రోగాలనీ అవి నయం చేస్తాయా?

ఇది సరిపోతుందా
ఎముకలు, రక్తం, కండరాలు
మెలిపడ్డ మెదడు, తెల్లగా మెరిసే ఊరువులు
పళ్ళెంలోని ఆహారాన్ని గతికే కుక్క తీరు మార్చడానికి,
మనిషి చిరాకు నుండి స్వాంతన పొందాలి
దానికోసం ఈ నిమిషం, మీకు నేను అర్పిస్తున్నాను
జ్ఞాన శకలాలను.. అనుభవాల గాదెను..
ఆశల పలుపు త్రాడును..!

(15 అక్టోబర్ 2018)



# JUANA DE IBARBOUROU

URUGUAY



# జువానా డి ఇబర్ బరో

**(1892 మార్చి 8 – 1979 జూలై 15)**

సాధారణంగా కరెన్సీ నోట్ల మీద ఆయా దేశాల జాతీయ నాయకులు, వీరుల బొమ్మలను ముద్రిస్తారు. కానీ, 1000 పీసో (ఉరుగ్వే దేశ కరెన్సీ) నోట్ మీద ఒక సాహితీవేత్త ఫొటో ముద్రించారు. అలాంటి అరుదైన గౌరవం పొందిన ఉరుగ్వే దేశపు జాతీయ కవయిత్రి జువానా ఫెర్నాండెజ్ మొరాలిస్ డి ఇబర్ బరో!

దక్షిణ అమెరికా ఖండంలోని స్పానిష్ భాషా కవులందరిలో అత్యంత ప్రజాదరణ పొందిన సాహితీమూర్తి, తొలినాళ్ళలో శృంగార ప్రధానంగా కవితా రచన చేసినప్పటికీ, ఆ తర్వాత ప్రకృతిని, ప్రపంచాన్ని, మానవ సంబంధాలను తన దృక్కోణంలో పరిశీలిస్తూ కవితలు రాశారు.

తన 17వ యేటనే మహిళా హక్కుల మీద రచనలు చేసి దక్షిణఅమెరికా ఖండంలోని తొలితరం ఫెమినిస్ట్‌గా తర్వాతి తరం రచయితలపై చెరగని ప్రభావాన్ని వేసిన ఆమె, నాలుగుసార్లు నోబెల్ బహుమతికి నామినేట్ అయ్యారు.

డ్రగ్స్‌కు, జూదానికి బానిస అయిన కొడుకు వల్ల సమస్త సంపదనూ, ఆస్తులనూ పోగొట్టుకొని అవసాన కాలంలో అతి పేదరాలిగా మరణించారు. ఆమె కవితలు మాత్రం ఆమెను సాహితీ ప్రపంచంలో శిఖరస్థాయిలో నిలిపాయి.

## WHAT I AM FOR YOU

***Juana de Ibarbourou***

A doe
eating fragrant grass out of your hand.

A dog
that follows everywhere in your footsteps.

A star
twice as bright and sparkly just for you.

A spring
rippling snake-like at your feet.

A flower
whose honey and whose scent are yours alone.

For you I'm all of these,
I gave you my soul in all its guises.
The doe, the dog, the heavenly body and the flower,
the living water flowing at your feet.
My soul is all
for you, my
Love.

13

## నేను నీకు ఏమవుతాను?

ఒక జింక
నీ చేతుల్లోంచి పరిమళపు గడ్డి పరకలను తింటూ ఉంది..

ఒక కుక్క
నీ అడుగు జాడల వెంట
నువ్వు వెళ్ళిన ప్రతి దిక్కును అనుసరిస్తుంది

ఒక ఆకాశ తార నీకోసం
ద్విగుణీకృతం అయిన వెలుగులతో ప్రకాశిస్తూ
మిల మిల మెరుస్తూంది

ఒక వసంతం
అలలు అలలుగా కదలాడుతూ
నీకు పాదాక్రాంతమై పడి ఉంది

ఒక పుష్పం
నీకు మాత్రమే చెందేలా
దాని తేనెలు – సుగంధాలను వెదజల్లుతోంది.

నేను అన్ని అవతారాలను ఎత్తింది
నీ కోసమే!
నా ఆత్మకున్న అన్ని రూపాల ద్వారా
నన్ను నేను అర్పించుకున్నది నీకే!

హరిణం, శునకం, ఆకాశంలోని నక్షత్రం
ఇంకా ఈ పూలు...
ఇప్పుడు నీ పాదాలను అభిషేకిస్తున్న జీవజలం
అన్నీ నేనే!
అవి మాత్రమేనా,
నా ప్రియతమా..
మొత్తంగా నా ఆత్మ కూడా
నీదే కదా...!

(22 అక్టోబర్ 2018)

***



# CLARIBEL ALEGRÍA

NICARAGUA



# క్లారిబెల్ ఆలెగ్రియా

**(1924 మే 12 – 2018 జనవరి 25)**

తండ్రిది నికారాగువా! తల్లిది సాల్వడార్! దేశాల హద్దులను చెరిపేసిన ప్రేమకు పుట్టిన బాల మేధావి.. క్లారా ఇజాబెల్ అలెగ్రియా విడెస్! నికారాగువాపై అమెరికా ఆక్రమణకాలంలో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనను వ్యతిరేకిస్తూ ప్రవాస పోరాటం చేసిన విప్లవవాది బిడ్డగా ఆమెకు బాల్యంలోనే తగిన ప్రాపంచిక జ్ఞానం అలవడింది.

తన ఆరవ ఏట నుంచే కవిత్వాన్ని తల్లికి చెబుతూ రాయించిన ఆమె, ఆ తర్వాత ప్రఖ్యాత ఆస్ట్రియన్ కవి రెయినర్ మేరియా రిల్కే (1875–1926) సాహిత్యం చేత తీవ్రంగా ప్రభావితమైంది.

1950–60 కాలంలో వచ్చిన నిబద్ధతరం సాహిత్యోద్యమం (Committed Generation Movement) లో కీలకపాత్ర పోషించి, స్వేచ్ఛకు, మానవ హక్కులకు అక్షర పతాకమై నిలిచింది. మధ్య అమెరికా ప్రాంతం నుంచి అంతర్జాతీయ కవిత్వాన్ని సృష్టించిన సృజనకారిణిగా పేరొందిన ఆమె, అమెరికన్ నోబెల్ ప్రైజ్‌గా ప్రఖ్యాతి గాంచిన News tadt International Prize for Literature ను 2006లో గెలుచుకున్నది.

Ring of Silence (1948), Flowers from the Volcano (1982), Sorrow (1999) వంటి కావ్యాలు, ఆమెలోని స్వేచ్ఛా కాంక్షకు, పీడిత ప్రజల గోసతో మమేకం చెందిన తీరుకు నిలువుటద్దాలు.

**MORTALLY WOUNDED**

*Claribel Alegría*

When I woke up
this morning
I knew you were
mortally wounded
that I was too
that our days were numbered
our nights
that someone had counted them
without letting us know
that more than ever
I had to love you
you had to love me.
I inhaled your fragrance
I watched you sleeping
I ran the tips of my fingers
over your skin
remembered the friends
whose quota was filled
and are on the other side:
the one who died
a natural death
the one who fell in combat
the one they tortured
in jail
who kicked aside his death.
I brushed your warmth
with my lips:
mortally wounded
my love
perhaps tomorrow
and I loved you more than ever
and you loved me as well.

14

## శవజ్జీవం!

నేను తెలుసుకున్నాను
ఈ ప్రభాత సమయాన
నిద్రలోంచి మేల్కొన్న క్షణాన...
నువ్వు తీవ్ర గాయాల పాలై
చావు తప్పి కొన ఊపిరితో ఉన్నావని...
నేను కూడా..
మన దినాలు దగ్గర పడ్డాయని
మనకు తెలీకుండానే
మన రాత్రుల్ని మరెవరో కాజేసారని...
అందుకే
మున్నెన్నడూ లేనంతగా ఇపుడు
నేను నిన్ను ప్రేమించాలి
నువ్వు కూడా నన్ను ప్రేమించాలి
అందుకే ఇపుడు అపురూపంగా
నీ దేహ వాసనని నేను ఆఘ్రాణించాను
నువ్వు నిశ్చింతగా నిద్రిస్తుంటే
నేను తదేకంగా చూస్తూ గడిపాను
నీ సున్నిత చర్మంపై
నా వేలి కొసలను ఇష్టంగా పరుగెత్తించాను
అలా చేస్తూనే –
మరో దిక్కు పయనించిన
నా మిత్రులను గుర్తు చేసుకున్నాను
సహజ మరణం పొందిన ఒకణ్ణి,
తిరుగుబాటు పోరాటం చేసిన మరొకణ్ణి,
జైలులో తీవ్ర హింసలకు గురై
మృత్యువును ముద్దాడిన ఇంకొకణ్ణి!
స్మృతుల మధ్యనే
నా పెదాల కుంచెలతో
నీ వెచ్చని దేహాన్ని దిద్దాను.
ప్రియా, నువ్వు
జీవచ్ఛవం అయ్యేంతగా

గాయపడ్డావు కదా
శవజ్జీవంగా కదలాడుతున్నావు కదా
బహుశా, ఇప్పుడైనా నేను
నిన్ను గతంలో కన్నా
మిన్నగా ప్రేమిస్తానేమో
నువ్వు కూడా...
అంతే కదా...!

(29 అక్టోబర్ 2018)

***



# SAMI AL QASSIM

PALESTINA



# సమీ అల్-ఖసీమ్

**(11 మే 1939 – 19 ఆగష్టు 2014)**

మధ్య ఆసియాలోని అరబిక్ దేశాలలో అత్యంత ప్రఖ్యాతి గాంచిన కవి, జర్నలిస్ట్, సంపాదకులు, రాజకీయవేత్త – సమీ అల్–ఖసీమ్! ప్రస్తుత జోర్డాన్ దేశంలోని జార్ఖా పట్టణానికి దగ్గరలోని ఓ గ్రామంలో అయన జన్మించారు. అయితే అయన పూర్వీకులు పాలస్తీనా వాసులు కావడంతో ఈ కవి తనని తాను ఎప్పుడూ పాలస్తీనాతో ఐడెంటిఫై చేసుకునేవాడు.

జోర్డాన్ రాజు అబ్దుల్లా ఆస్థానంలో తండ్రికి ఉద్యోగం రావడంతో బాల ఖసీమ్ కూడా తరలివచ్చినప్పటికీ తన మూలాలు అన్నీ పాలస్తీనానే అని చెప్పుకునేవాడు. 1948లో ఇజ్రాయెల్ పాలస్తీనాను ఆక్రమించిననాడు ఖసీమ్ వయస్సు కేవలం 11ఏళ్ళు మాత్రమే. అయితే తనలో భావావేశానికి కారణం – కారకం ఈ యుద్ధమే అని నమ్మే ఆయన, తన సమస్త ఆలోచనలు, సృజనలు అన్నీ '48' సంఖ్య చుట్టే అల్లుకుని ఉంటాయని చెప్పేవాడు.

అరబ్ జాతీయవాదాన్ని నిలువెల్లా జీర్ణించుకున్న ఆయన– రాజకీయాల ద్వారానే అనుకున్నది సాధించవచ్చుని భావించి Rakah (ఇజ్రాయిల్ కమ్యూనిస్ట్ పార్టీ) లో క్రియాశీలంగా వ్యవహరించి లెక్కకు మిక్కిలిసార్లు అరెస్ట్ అయ్యారు. ఆ తరువాత Hadash అనే ప్రజాస్వామ్య పార్టీలో చేరి ప్రతి వేదికనీ, ప్రతి అక్షరాన్ని ఇజ్రాయెల్‌లో మైనారిటీలైన తోటి అరబ్బుల గురించి, వారి జీవన స్థితిగతుల గురించి వ్యక్తీకరించడానికి ఉపయోగించాడు.

ధిక్కార కవి (Resistence Poet)గా నిరంతర ఆర్ద్రత, నిత్య సంఘర్షణాతత్వం, నిరుత్సాహపడని పోరాటస్ఫూర్తి ఆయన కవితలన్నింటిలోని అంతస్సూత్రం.

## I MAY LOSE MY DAILY BREAD

*Sami Al Qasseem*

I may lose my daily bread, if you wish
I may hawk my clothes and bed
I may become a stonecutter, or a porter
Or a street sweeper
I may search in animal dung for food
I may collapse, naked and starved
Enemy of light
I will not compromise
And to the end
I shall fight.

You may rob me of the last span of my land
You may ditch my youth in prison holes
Steel what my grandfather left me behind:
Some furniture or clothes and jars,
You may burn my poems and books
You may feed your dog on my flesh
You may impose a nightmare of your terror
On my village.

Enemy of light
I shall not compromise
And to the end
I shall fight.

Enemy of light
The signs of joy and the tidings
Shouts of happiness and anthems
Are there at the port
And at the horizon
A sail is defying the wind and the deep sees
Overcoming all the challenges
It is the return of Ulysses
From the lost sees

It is the return of the sun
And the return of the ousted

And for their sake
I swear
I shall not compromise
And to the end

I shall fight!

15

# జీవిక–జీవితం !

నువ్వు తలుచుకుంటే
క్షణంలో నా జీవికను కోల్పోతానేమో
నా దుస్తులు,మంచం
ఎవరైనా తన్నుకెళ్తారేమో...
నేను ఓ రాళ్ళు కొట్టే కూలీగానో
బరువులు మోసే హమాలీ గానో
వీధులు ఊడ్చే చప్రాసీగానో జీవితాన్ని మోస్తానేమో
నా ఆకలి తీర్చే అన్నం కోసం
జంతువుల పెండని కెలికి వెతుకుతానేమో....

నగ్న దేహంతో– నకనకలాడే ఆకలితో
నేను కూలిపోతానేమో...
ఓ నా వెలుగు విద్వేషకుడా !
అయినా, నేను రాజీ పడలేను
ఆఖరి శ్వాస దాకా పోరాడుతాను

నా భూమిలో చివరి గజాన్ని కూడా
నువ్వు కబ్జా చేస్తావేమో
జైలు గది కందకాల్లో నా యవ్వనాన్ని పాతిపెడతావేమో
మా తాత లిచ్చిన వారసత్వాన్ని
కొన్ని వస్తువులను, వస్త్రాలను, మరికొన్ని కూజాలను
నా నుండి దొంగిలిస్తావేమో..
నువ్వు నా కవితలను – కావ్యాలను కాల్చి వేస్తావేమో
నా మాంసాన్ని నీ కుక్కకి ఆహారంగా వేస్తావేమో
నా పల్లె పై నీ విధ్వంసపు భయాల
పీడ కలల్ని రుద్దుతావేమో.....

ఓ నా కాంతి శత్రువా!
నేను మాత్రం రాజీ పడలేను
ఆఖరి క్షణం దాకా నేను తిరుగబడుతూనే ఉంటాను
ఓ నా వెలుగు శత్రువా!
సంతోష చిహ్నాలు..ఆనందాల కేరింతలు..సంబర సంగీతాలు..
అవన్నీ ఆ రేవులోనే ఉన్నాయా

దిగంతాల దాకా విస్తరించాయా తెలీదు
గాలివాటుని – లోతైన సాగర జలాలను
ధిక్కరించి చేస్తున్న నౌకాయానమిది
అన్ని సవాళ్ళనూ అధిగమించి చేస్తున్న యాత్ర ఇది
పోగొట్టుకున్న సాగరాల నుండి
తిరిగొచ్చిన Ulysses ఇది
సూర్యుడి పురోగమనమిది
బహిష్కృతుల పునరాగమనమిది !

వాళ్ళ కోసమైనా ఒట్టేసి చెపుతున్నా
నేను రాజీ పడను కాక పడను
ఆఖరి చూపు దాకా
నేను యుద్ధం చేస్తూనే ఉంటాను!!

(5 నవంబర్ 2018)

***


CHINUA ACHEBE
NIGERIA



# చినువా అచెబె

**(16 నవంబర్ 1930– 21 మార్చ్ 2013)**

“సింహాలు తమ చరిత్రను రాయనంత కాలం వేటగాడు రాసిందే చరిత్ర అవుతుంది” అనే వాక్యంతో ప్రపంచ వ్యాప్తంగా అణగారిన ప్రజల గొంతుకగా గుర్తింపు సాధించిన ప్రజాకవి, రచయిత, ప్రొఫెసర్, రాజకీయవేత్త, పోరాట యోధుడు ఆల్బర్ట్ చినువాలుమొగు అచెబె!

నైజీరియా లోని ఇగ్బో పట్టణంలో జన్మించిన అచెబె, ఆధునిక ఆఫ్రికన్ సాహిత్యానికి చుక్కానిగా కీర్తి గడించాడు. మొదట్లో నైజీరియన్ బ్రాడ్ కాస్టింగ్ సర్వీస్‌లో ఉద్యోగం చేసినప్పటికీ, తర్వాత తాను రాసిన తొలి నవల – Things Fall Apart (1958) తో అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించాడు. 1967లో నైజీరియా దేశం నుండి స్వతంత్రం కోసం పోరాడిన “బయాఫ్రా “ప్రజలకు మద్దతుగా నిలిచి, ఆ దేశ ప్రజల రాయబారిగా వివిధ అంతర్జాతీయ వేదికల మీద వారి వాణిని వినిపించాడు. జాతుల స్వతంత్ర పోరాటాలకు ప్రోత్సాహాన్నివ్వడం ద్వారా నిజమైన సాహితీవేత్త నిరంతరం సామాన్య ప్రజల పక్షమే నిలుస్తాడు అనే విషయాన్ని తాను ఆచరణలో నిరూపించాడు. అయితే, బయాఫ్రా ఉద్యమాన్ని 1970లో నైజీరియా ప్రభుత్వం అణిచివేసినపుడు, అచెబె పూర్తి స్థాయి రాజకీయాలలోకి కూడా ప్రవేశించాడు. కానీ, అక్కడ పొసగ లేక అమెరికాకు వలస వచ్చి అక్కడి విశ్వ విద్యాలయాలలో ఆఫ్రికన్ స్టడీస్ ప్రొఫెసర్‌గా పనిచేశాడు.

Beware Soul Brother and other Poems (1972), Christmas in Biafra (1973), Another Africa (1997), Collected Poems (2002) వంటి కావ్యాలు ఆయన రాసిన ప్రముఖ రచనలు.

ఆఫ్రికాలోని విస్మృత సమాజాల పోరాటాన్ని, వలస పాలనలోని దుర్భర జీవితాలని తన రచనలలో ఆవిష్కరించి, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా గాయం ఎక్కడైనా రక్తాన్నే చిందిస్తుందని, దుఃఖం ఎక్కడైనా కన్నీళ్లనే ప్రవహింప చేస్తుందని, మానవులందరి విశ్వ విషాదం ఒక్కటేనని నమ్మిన అచెబెను 2007లో ప్రతిష్టాత్మక బుకర్ పురస్కారం వరించింది.

## REFUGEE MOTHER AND CHILD

*Chinua Achebe*

No Madonna and Child could touch
that picture of a mother's tenderness
for a son she soon would have to forget.
The air was heavy with odours

of diarrhoea of unwashed children
with washed-out ribs and dried-up
bottoms struggling in laboured
steps behind blown empty bellies. Most
mothers there had long ceased
to care but not this one; she held
a ghost smile between her teeth
and in her eyes the ghost of a mother's
pride as she combed the rust-coloured
hair left on his skull and then –

singing in her eyes – began carefully
to part it… In another life this
would have been a little daily
act of no consequence before his
breakfast and school; now she
did it like putting flowers
on a tiny grave.

16

# శరణార్థి శిబిరంలో మాతృమూర్తి!

మాడొన్నా మాత కూడా
ఆ తల్లి ముందు తలవంచాల్సిందే
ఆమె బిడ్డ మీద ఆమెకున్న మార్దవత– మమకారం విషయంలో...
ఇదంతా ఆ తల్లి త్వరలోనే మర్చిపోయి ఉండాలి.

ఇక్కడి గాలి అంతా
డయేరియా దుర్వాసనతో బరువెక్కి ఉంది
విరోచనాలతోనే నీరసించిన పిల్లలు
పేగులు మెలిపడి లోపల ఏమీ మిగలని డొక్కలు
శూన్యమైన పొట్టలోంచి పైకి తేలిన పక్కటెముకలు
కనీసం నీళ్లతో కడిగే దిక్కులేని దేహాలు....

అక్కడ ఉన్న కొంత మంది తల్లులు
తమ పిల్లల పట్ల జాగ్రత్త తీసుకోవడాన్ని
ఏనాడో మరిచిపోయారు
కానీ, ఈ తల్లి అందరి లాంటి తల్లి కాదు కదా
అందుకే, ఆమె పళ్ళ దిగువన అకారణ ఆనందం కదలాడుతోంది
ఆమె కళ్ళలో ఓ చిన్ని గర్వం తొణికిసలాడుతోంది
బహుశా, ఆమె బిడ్డ చేసిన ఏ అల్లరి పనో గుర్తుకొచ్చి ఉంటుంది !

ఆమె అతనికి చక్కగా స్నానం చేయించింది
అరచేతులతో అతని దేహాన్నంతా శుద్ధిగా రుద్దింది
ఆమె దగ్గరున్న లెక్కకు మిక్కిలి సరంజామా లోంచి
విరిగిన దువ్వెన ముక్కను వెదికి తీసి
అతని తలమీద ఎర్రబారిన వెంట్రుకలను
సరిచేసి దువ్వింది
ఆ తర్వాత కళ్ళతోనే లాలి పాట పాడుతూ
శ్రద్ధగా పాపిట తీసే ప్రయత్నం చేసింది

వారిద్దరి పూర్వ జీవితంలో
ఉదయం భోజనం చేసి బడికి వెళ్ళడానికి ముందు
బహుశా, ఇది రోజువారీ నిత్య కృత్యమై ఉండవచ్చు
దీనివల్ల పెద్ద ప్రయోజనమూ– ఫలితమూ లేకపోవచ్చు
కానీ, అదే పనిని ఆ తల్లి
ఈ పూట కూడా ఎంతో నిష్ఠతో చేసింది
చిన్నారి సమాధిపై పూలు పేర్చినంత భక్తిగా.....

(12 నవంబర్ 2018)

***



# MARGARET ATWOOD

CANADA



# మార్గరెట్ ఆట్ వుడ్

**(1939 నవంబర్ 18)**

కెనడా రాజధాని అట్టావాలో జన్మించిన మార్గరెట్ ఎలియనార్ ఆట్‌వుడ్, తన 6వ ఏటనుంచే రాయడం ఆరంభించింది. బాల్యంనుంచే ఆమెలో మొదలైన అధ్యయన పిపాస తర్వాతి జీవితంలో ఆమె కవిగా, నవల, అపేరా, టీవీ సీరియల్స్, సినిమా కథా రచయితగా, స్త్రీవాదిగా, పర్యావరణ హక్కుల కార్యకర్తగా, ఉపాధ్యాయురాలిగా బహుముఖ ప్రతిభ కనబర్చడానికి దోహదం చేసింది. తన రచనలన్నింటిలోనూ కెనడా దేశ ప్రజలు – సంస్కృతీ – వారి సంఘర్షణలను సహజత్వానికి దగ్గరగా చిత్రించడం వల్ల ఆమె, కెనడా అస్తిత్వ ప్రతీకగా జేజేలు అందుకున్నది.

ఆమె Double Persephone (1961) తో మొదలెట్టి, The Circle Game (1964), The Animals in the Country (1968) కావ్యాలలో మానవ ప్రవర్తనను, ప్రకృతిని, ఆధునిక వస్తు సంస్కృతిని విమర్శనాత్మకంగా, సౌందర్యాత్మకంగా చర్చించింది. అలాగే Power politics (1971), Two-Headed Poems (1978) ద్వారా తాత్విక–రాజకీయ–ప్రగతిశీల భావనలను వెల్లడిచేసింది.

The Heart Goes (2015) తో సీరియల్ ఈ–బుక్‌ను, షేక్స్పియర్ The Tempest ను Hag-seed (2016) పేరుతో Retelling చేసి సాహితీ ప్రయోగాలెన్నింటికో పునాదులు వేసింది.

2006లో ప్రతిష్ఠాత్మక బుకర్ పురస్కారాన్ని సాధించింది!

## THE SHADOW VOICE

*Margaret Atwood*

My shadow said to me:
what is the matter

Isn't the moon warm
enough for you
why do you need
the blanket of another body

Whose kiss is moss

Around the picnic tables
The bright pink hands held sandwiches
crumbled by distance. Flies crawl
over the sweet instant

You know what is in these blankets

The trees outside are bending with
children shooting guns. Leave
them alone. They are playing
games of their own.

I give water, I give clean crusts

Aren't there enough words
flowing in your veins
to keep you going.

17

## ఛాయా స్వరం!

నా నీడ నన్నడిగింది
విషయం ఏమిటి అని!

ఈ వెన్నెల వెచ్చదనమే నీకు సరిపోవట్లేదా?
మరొక దేహపు దుప్పటిని
నువ్వెందుకు వాంఛిస్తున్నావు అని!

ఈ సమయాన ఎవరి చుంబనమో
నదీ తీరం మీద నావలా
మన భోజనపు బల్లల చుట్టూ
వెలుగులీనే గులాబీ హస్తాల్లో
ఇమిడిపోయిన రొట్టెల్లో నిక్షిప్తం అయి ఉంది!
పెరిగిన హృదయ దూరాలు...
ముక్కలు ముక్కలైన మనసులు!
ఎవరిలోకి వారు ముడుచుకుపోయాక
తాజా పిండి వంటలపై ముసురుతున్న ఈగలు!

ఇంతకీ ఈ దుప్పట్లో ఏముందో నీకు తెలుసా?
తెలీదు కాక తెలీదు!
చిన్న పిల్లలు యుద్ధం ఆట ఆడుకుంటున్నారు
తుపాకుల కాల్పుల ఉధృతికి
ఆరుబయటి చెట్లు వంగిపోతున్నాయి
వాళ్ళని వంటరిగానే వదిలెయ్యండి
వాళ్ళు వారిదైన ఆటల్ని
వారి పద్ధతిలో ఆడుకుంటున్నారు
వాళ్ళలోకంలో వాళ్ళని విహరించనియ్యండి!

అయినా, ఇన్ని గోలల మధ్య
నిన్ను ఎప్పుడూ కనిపెట్టుకునే ఉన్నాను కదా!
నీ దాహం తీర్చడానికి నీళ్ళిచ్చాను
నీ ఆకలి తగ్గించడానికి శుభ్రమైన రొట్టెముక్కలనిచ్చాను
ఇప్పుడు చెప్పు,
నీ రక్తనాళాల్లో ప్రవహిస్తున్న పదాలు
నీ నిరంతర ప్రస్థానానికి కొనసాగింపులు!
ఇంతకీ అవి సరిపోయేంతగా ఉన్నాయా, లేవా?

(19 నవంబర్ 2018)

***



MADELEINE L'ENGLE

UNITED STATES



# మేడలీన్ లే ఎంగ్లే

**(29 నవంబర్ 1918– 6 సెప్టెంబర్ 2007)**

అమెరికాలోని న్యూయార్క్ నగరంలో జన్మించిన మేడలీన్ లే ఎంగ్లే , బాల్యంలో పాఠశాల వ్యవస్థలో ఇమడలేక పుస్తకాలలో తన ప్రపంచాన్ని వెతుక్కునేది. ఎన్నో పాఠశాలలు మారి చివరికి స్విట్జర్లాండ్ కూడా వెళ్లి అక్కడ కూడా వొదగలేక తిరిగి అమెరికాకు వచ్చి డిగ్రీ పూర్తి చేసింది.

కానీ చిన్ననాటి నుండి సృజనాత్మక రచనలు చేయడంలోనే ఆనందాన్ని పొందిన ఆమె, తన రచనలను ప్రచురణకు పంపిస్తే అవి వరుసగా తిరిగి వచ్చేవి. తన 40వ ఏట వరకు ఆమె రచనలు పత్రికాఫీసుల వద్ద తిరస్కరణకు గురవుతూనే ఉన్నాయి. అయినా పట్టు వదలకుండా 1960లో A Wrinkle In Time నవలను రాసింది.

ఈ నవల దాదాపు 30 సార్లు తిరస్కరించబడి చివరికి 1962లో ప్రచురణకు నోచుకుంది. ఈ నవల ఎంతో సంచలనాన్ని సృష్టించి రాత్రికి రాత్రే మేడలిన్ గొప్ప రచయితగా గుర్తింపు పొందింది.

ఇలా అతి పిన్న వయసులోనే రచనలు మొదలెట్టి, అతి ఆలస్యంగా 44 ఏళ్ల కు గుర్తింపు కు నోచుకున్న ఆమె ఎన్నో పుస్తకాలను రాసింది . బాలసాహిత్యంలో, క్రైస్తవ సాహితీ రచన లో కూడా విశేష కృషి చేసిన ఆమె Lines Scribbled On An Envelope(1969), The Weather of the Heart(1978), A Cry Like A Bell (1987) వంటి కావ్యాలతో ప్రసిద్ధికెక్కింది.

## INTO THE DARKEST HOUR

*Madeleine L'Engle*

It was a time like this,
war & tumult of war,
a horror in the air.
Hungry yawned the abyss –
and yet there came the star
and the child most wonderfully there.

It was a time like this
of fear & lust for power,
license & greed and blight –
and yet the Prince of bliss came into the darkest hour
in quiet & silent light.

And in a time like this
how celebrate his birth
when all things fall apart?
Ah! Wonderful it is:
with no room on the earth,
the stable is our heart.

18

# చిక్కటి చీకటి ఘడియలోకి ....

ఈ కాలం ఇలాంటిదే –
యుద్ధం మాత్రమే కాదు
యుద్ధపు వికటాట్టహాసం కూడా భీభత్సమే
గాలి అంతటా భయోత్పాతమే!
ఆకలి గొన్న అంతులేని అఖాతాల నోళ్ళు
ఆవులిస్తున్న క్షణం
ఒక నక్షత్రం దిగివొచ్చింది
కొత్త ఆశల బాలుడొకడు
పరమాద్భుతంగా ఉద్భవించాడు!

ఈ కాలం ఇట్లాగే ఉంటుంది –
భయ విహ్వలత ఒక వైపు
అధికార లాలస మరోవైపు
ఏమైనా చేసే అరాచకం,
ఆకాశాన్ని తాకే అత్యాశ,
విధ్వంసం చేసే విపత్తు ఇంకో వైపు !
ఐనా లోకానికి మహదానందాన్ని ప్రసాదించే యువరాజు
ఈ చిక్కటి చీకటి ఘడియల్లో ఇక్కడికి వేంచేశాడు
చాలా ప్రశాంతంగా నీరవ కాంతిలో!

ఇట్లాగే ఉండే ఇలాంటి కాలంలో
ఎల్లెడలా విచ్ఛిన్నత, విద్వేషం రాజ్య మేలుతున్న చోట
విలువలు క్షీణించిన సమయాన
అతని జననాన్ని ఎలా వేడుక చేసుకుంటాం?

ఆహా.. ఏమి అద్భుతం ఇది
భూగోళం మొత్తం మీద ఎక్కడా నిశ్చలత లేదు
కేవలం నా హృదయం మాత్రమే  అచంచలం !

(26 నవంబర్ 2018)

***



EDITH SITWELL

ENGLAND



# ఎడిత్ సిట్ వెల్

**(1887 సెప్టెంబర్ 7 – 1964 డిసెంబర్ 9)**

ఇంగ్లండ్ దేశంలో యార్క్‌షైర్‌లోని స్కార్ బరో ప్రాంతంలో ఒక ప్రముఖ సాహితీ కుటుంబంలో జన్మించిన డేమ్ ఎడిత్ లూయిసా సిట్ వెల్, వెన్నెముక సంబంధ సమస్యలతో బాధపడుతూ ఉండి, కుర్చీకే అతుక్కుపోయి ఉండేది. యవ్వన ప్రాయం నాటికి ఆమె ఆ సమస్యను అధిగమించి ఫ్రాన్స్‌కు వెళ్ళింది. ఆ తర్వాత రెండో ప్రపంచయుద్ధకాలంలోని సంఘటనల స్ఫూర్తితో తన కవిత్వాన్ని రాసింది. ఆ సమయంలో ఆమె రాసిన Street Songs (1942), Song of the Cold (1945) వంటి కావ్యాలు ఆమెకు ప్రపంచవ్యాప్త గుర్తింపును తెచ్చాయి. యుద్ధం వల్ల లండన్ నగరమంతా కరెంట్ లేక అంధకారమయమైనప్పటికీ, నూనె దీపాల వెలుగులోనే ఆమె ఈ కవిత్వాన్ని సృజించింది. తన శారీరక సమస్యలను సైతం లెక్కచేయక, యుద్ధ సైనికుల కోసం స్వెట్టర్‌లను అల్లి పంపించింది.

ఆ తర్వాత ఆమె అమెరికాలో పర్యటించి కవితా పఠనాన్ని ఒక ఉద్యమంలా మలచడంలో తీవ్ర కృషి చేసింది. చివర్లో ఆమె వీల్ చైర్‌కే పరిమితమైనప్పటికీ, కావ్య గానాన్ని మానలేదు. ఇలా జీవిత పర్యంతం అవివాహితగానే బ్రతికిన సిట్ వెల్ 1918లో Clowns Houses తో మొదలెట్టి Facade (1922), The Sleeping Beauty (1924), Rustic Elegies (1927), Gardeners and Astronomers (1953), The Outcasts (1962) వంటి కవితా సంకలనాలతో అమరత్వాన్ని సాధించింది.

## BY THE LAKE

*Dame Edith Sitwell*

ACROSS the flat and the pastel snow
Two people go . . . .
'And do you remember
When last we wandered this shore?' . . .
'Ah no!
For it is cold-hearted December.'
'Dead, the leaves that like asses's ears
        hung on the trees
When last we wandered and squandered joy here;
Now Midas your husband will listen for these
Whispers--these tears for joy's bier.'
And as they walk, they seem tall pagodas;
And all the ropes let down from the cloud
Ring the hard cold bell-buds upon the trees--codas
Of overtones, ecstasies, grown for love's shroud

19

## సరస్సు పక్కన..!

నేలనంతా కప్పేసిన మంచు తిన్నెల మీదుగా
ఇద్దరు మనుషులు ప్రయాణం మొదలెడతారు!

'నీకు గుర్తుందా
ఈ తీరం వెంట మనం
గతంలో చివరిసారి ఎప్పుడు సంచరించామో?'
'అయ్యో, నాకు గుర్తు లేదు
ఇది గడ్డకట్టిన డిసెంబర్ మాసపు కాలం కదా'

గాడిదల చెవులలా
చెట్లకు వేళ్ళాడుతున్న ఆకులు
జీవాన్ని కోల్పోయి ఉన్నకాలం
మనం గతంలో చివరిగా
ఇక్కడ విచ్చలవిడిగా సంచరిస్తూ
ఆనందోల్లాసాలను పంచుకున్న కాలం కదా!'

'ఇప్పుడు నీ భర్త
ఈ సొగసరి గుసగుసలను వింటాడేమో
ఈ ఆనందాశ్రువులను మోసే పాడెను చూస్తాడేమో'

ఈ సంభాషణలోనే వాళ్ళు నడుస్తున్నారు
ఎత్తయిన పగోడాలను చూస్తూ
మబ్బులలోంచి జారిన తాళ్ళలా ఉన్న
మంచు దారాలను గమనిస్తూ
చెట్లకు వేళ్ళాడుతున్న
ఘంటాకృతి పూమొగ్గలను తడుముతూ
నర్మ సంగీతానికి పరాకాష్ట స్వరాన్ని పలుకుతూ
మహదానందంతో
ప్రేమ వస్త్రాలలోకి ఒదుగుతూ.. ఎదుగుతూ..!!

(3 డిసెంబర్ 2018)

***



# ANNA AKHMATOVA

RUSSIA



# అన్నా అక్మతోవా

**(23 జూన్ 1889 – 5 మార్చ్ 1966 )**

ఉక్రెయిన్ దేశంలోని ఒడెస్సా పట్టణంలోని సంపన్న కుటుంబంలో జన్మించిన అన్నా గోరెంకో కు సాహిత్యం, రచన అంటే విపరీతమైన ప్రేమ. అయితే ఆమె తండ్రి మాత్రం ఆమె ఆసక్తిని నిరుత్సాహ పరచడమే కాక, తమ కుటుంబ పరువును భ్రష్టుపట్టించవద్దని చెప్పడంతో, చివరికి తన అమ్మమ్మ పేరు "అన్నా ఆంద్రియేవ్నా అక్మతోవా"ను కలం పేరుగా పెట్టుకుని కవిత్వం రాసింది.

1912లో తన తొలి కావ్యం Evening తో రష్యన్ సాహితీ వేత్తలందరి దృష్టిని ఆకర్షించి, ఆ తర్వాత Rosary (1914) కావ్యంతో సాహితీ ప్రపంచంలో "స్పష్టతావాదం" (ACMEISM) (కవిత్వంలో మితి మీరిన ప్రతీక వాదాన్ని తిరస్కరించి వచనంలో స్పష్టత ముఖ్యమని ప్రచారం చేసిన) ఉద్యమాన్ని తీసుకొచ్చి, అప్పటి బోల్షెవిక్ ప్రభుత్వం చేత 1925–40 వరకు నిషేధానికి గురయింది.

ప్రఖ్యాత రచయిత పుష్కిన్ రచనలను ఎన్నింటినో అనువాదం చేసిన ఆమె, స్టాలిన్ కాలపు అణచివేత, అరాచకాలను వ్యతిరేకిస్తూ ధిక్కార నాదాన్ని వినిపించింది. స్టాలిన్ బాధితుల స్మృతిలో Requiem దీర్ఘ కవితను, ఆ కాలంలోని భయోత్పాతాన్ని Anno Domini MCMXXI (1922), Poem Without A Hero పేరుతో కావ్యాలుగా వెలువరించి, బ్రతికినంతకాలం తన రచనలపైన సెన్సార్ షిప్ ను చవి చూసింది. ఆఖరుకి ప్రభుత్వం తన కొడుకును జైలు పాలు చేసినా ధైర్యంగా పోరాడింది.

తన జీవితంలో మొత్తం మూడు సార్లు వివాహం చేసుకున్న ఆమె, ప్రఖ్యాత రచయిత బోరిస్ పాస్టర్ నాక్ కు అభిమాన కవయిత్రిగా పేరొందింది. సామాన్య రష్యన్ ప్రజల పక్షాన నిలిచి వారి మనోభావాలను స్పష్టంగా అక్షరీకరించిన ఆమె కవిగా, అనువాదకురాలిగా, సాహితీ విమర్శకురాలిగా, ఉద్యమకారిణిగా రష్యన్ ప్రజలు అమితంగా ఆరాధించే వ్యక్తిగా తిరుగులేని స్థానాన్ని సాధించింది.

## IN THE EVENING

***Anna Akhmatova***

Translated by the late Richard McKane,

There was such inexpressible sorrow
in the music in the garden.
The dish of oysters on ice
smelt fresh and sharp of the sea.

He said to me 'I am a true friend!'
He touched my dress.
There is no passion
in the touch of his hands.

This is how one strokes a cat or a bird,
this is how one looks at a shapely horsewoman.
There is only laughter in his eyes
under the light gold of his eyelashes.

The violins' mourning voices
sing above the spreading smoke:
'Give thanks to heaven:
you are alone with your love for the first time.'

20

## సాయంకాలాన...!

ఎంతో పరిచయం ఉన్న తోటనే ఇది
కానీ ఈ రోజు
ఈ తోట అవ్యక్త నిరాశ తో కూర్చిన
ఓ కొత్త సంగీతాన్ని ఆలాపిస్తుంది
మంచు ముక్కల మీద పేర్చిన
ఆల్చిప్పల కూర
తాజాగా .....సూటిగా..
సముద్ర వాసన మోసుకు వస్తూంది!

అతను– “నేను విశ్వసనీయ నేస్తాన్ని” అంటూ
నా వస్త్రాలని సున్నితంగా స్పృశించాడు
ఆ రెండు హస్తాల స్పర్శ
ఆలింగనం కన్నా ఎంత భిన్నంగా ఉందీ?

ఆవిధంగా అతను  పిల్లినో, పిట్టనో పడగొట్టేసే తీరు అది
అంతే మోహనంగా అతను
సన్నని నాజూకు స్త్రీ అశ్వీకుల వంక
మెరిసే బంగారు కనురెప్పల క్రింది నుంచి చూస్తాడు
అతని ప్రశాంత నయనాలలో
చిత్రమైన నవ్వొకటి దోబూచులాడుతుంది!

వయోలిన్ ల నుంచి జాలువారుతున్న నిర్లిప్త స్వరాలు
గాలిలో తేలుతూ వేలాడుతున్న పొగను దాటి
ఏదో తెలియని రాగాన్ని పాడుతున్నాయి!

పైనున్న స్వర్గానికి ఇప్పటికైనా నువ్వు ధన్యవాదాలు తెలియజెయ్యి
“ఇన్నాళ్లకు నువ్వు నీ ప్రేమిక సమక్షంలో
ఏకాంత క్షణాలను జీవిస్తున్నందుకు...!”

(10 డిసెంబర్ 2018)

***



# NELLY SACHS

German-Swedish



# నెల్లీ సాక్స్

**(10 డిసెంబర్ 1891 – 12 మే 1970)**

జర్మన్ రాజధాని బెర్లిన్ నగరంలో సంపన్న యూదు కుటుంబంలో జన్మించిన లియోనీ నెల్లీ సాక్స్ అంతర్జాతీయంగా పేరు పొందిన కవయిత్రి, అనువాదకురాలు! రెండో ప్రపంచ యుద్ధ కాలంలో నాజీల దురాగతాలకు, అమానుష హత్యాకాండకు భయపడి, 1940లో పారిపోయి స్వీడన్‌లో తలదాచుకుంది. అక్కడే స్వీడన్ భాషను నేర్చుకుని అక్కడి ప్రముఖ కవుల కవిత్వాన్ని అనువాదం చేసింది.

అత్యంత ఆలస్యంగా తన 56 వ యేట In The Houses of Death (1947) తో తొలి కవితా సంకలనాన్ని ప్రచురించింది.ఆ తర్వాత Eclipse of Stars (1949), And No One Knows Where To Go (1957), Flight and Metamorphosis (1959) వంటి కావ్యాలతో ప్రపంచ వ్యాప్త కీర్తిని సంపాదించింది.

తన అక్షరాలలో యూదుల జీవన శైలిని, వారి ప్రవాసాన్ని, దుఃఖాన్ని, మృత్యు విధ్వంసాన్ని, యుద్ధ భీభత్సాన్ని మార్మికంగానూ, తాత్వికంగానూ చిత్రించింది. తాను చూసిన జీవనానుభవాలను ఆలంబనగా చేసుకుని విశ్వజనీన దృక్పథంతో మానవ జీవనంలోని విషాదాన్ని, నిరాశని, స్వేచ్ఛా రాహిత్యాన్ని, నిత్య శంకిత సమాజాన్ని, నిరంతర శృంఖలాబద్ధమైన ఆలోచనలను, వాటి చుట్టూ అల్లుకున్న నిర్లిప్త ,నిర్జీవ భావాలని, ఆశావహ స్పందనలని తన ప్రతీ కవితలో ప్రత్యక్షం చేయించింది. వ్యక్తిగతంగా నిరంతర అంతర్ముఖురాలై జీవితాంతం ఏకాంతంగా అవివాహితగానే గడిపింది.

ఆమె సాహితీ సృజనకు 1966 సంవత్సరంలో ప్రతిష్టాత్మక నోబెల్ సాహిత్య బహుమతి పట్టం కట్టింది.

## WHOEVER COMES FROM THE EARTH

***Nelli Sachs***

Whoever
comes from the Earth
reaching for the moon
or
other heavenly mineral flower –
will soar high
wounded by blasts
of memory
shot from the explosive burst of yearning
for
out of Earth's painted night
his winged prayers arise
out of daily destructions
seeking the inner pathways of the eyes.

Craters and arid seas
filled with tears
travelling through starry stations
escaping from dust and ashes.

Everywhere the Earth
is building its colonies of homesickness.
Not to land
on the oceans of addicted blood
only to sway
in the luminous music of ebb and flood
only to sway
to the rhythm of the unscathed
mark of eternity:
life – death –

21

# మట్టి నుంచి వచ్చేదెవరైనా ....!

భూమి నుంచి వచ్చేది ఎవరైనా
వారి అంతిమ గమ్యం
చంద్రున్ని చేరటమే
లేదా
స్వర్గలోకపు లోహ పుష్పాన్ని అందుకోవటమే!

ప్రగాఢ కాంక్ష ఓ నిద్రాణ మందుగుండు సామాగ్రి
అనూహ్యంగా ఒక్కసారి పేలుతుంది
జ్ఞాపకాల విస్ఫోటనంలో గాయపడ్డ బంధాలు
చెల్లా చెదురై గాలిలో కలుస్తాయి!

భూమికి ఆవల రాత్రిని పులుముకున్న కాలం
నిత్య వినాశనంలోంచి ఎగసిన నయనం
అంతర్ధారులను వెదుకుతూ
రెక్కలు తొడుక్కున్న ప్రార్థనలై ఎగిరి వెళ్లిపోతాయి!

మహాబిలాలు - నిర్జల సముద్రాలు
అశ్రువులతో నిండిపోయి
ధూళి నుండి బూడిద కుప్పల నుండి తప్పించుకుంటూ
నక్షత్ర మజిలీల వెంట పయనిస్తుంటాయి!

ప్రతీ చోటా భూమి
బెంగటిల్లిన ఆత్మలకు ఆవాసాలను కడుతుంది
దిగులు నిండిన దేహాలకు శిబిరాలను నిర్మిస్తుంది!

ఇక ఇప్పుడు
నేల మీద కాలూనటానికి చోటులేదు
అలవాటైన రక్త సముద్రాల మీద
అలుపు తీర్చుకోడానికి మాటు లేదు!

జాజ్వల్యమానమైన సంగీతపు అంచుమీద
ప్రకాశవంతంగా పొంగుతున్న స్వరాల వరద మీద
ఒడుపుగా తేలుతూ వెళ్లడమే....
అమర్త్య సంకేతపు లయానుగుణంగా
చాకచక్యంగా నడుస్తూ వెళ్లడమే....

ఇది జీవితం....ఇదే మరణం!
ఇది యే శవం...ఇదే జీవం !!

(17 డిసెంబర్ 2018)

***



# MARY ELIZABETH FRYE

United States



# మేరీ ఎలిజెబెత్ ఫ్రెయ్

**(1905 నవంబర్ 13 – 2004 సెప్టెంబర్ 3)**

ఒక సృజనశీలికి కవిగా ప్రఖ్యాతి రావడానికి ఎన్ని కవితలు రాయాలి? ఎన్ని పుస్తకాలు రాయాలి? వంద, రెండొందలు, మూడొందలు? అవేవీ కాదు కేవలం ఒక్క కవితతోనైనా ప్రపంచ ప్రఖ్యాతి సాధించవచ్చని నిరూపించిన కవి మేరీ ఎలిజెబెత్ ఫ్రెయ్!

అమెరికా ఒహియోలోని డేటన్‌లో జన్మించిన మేరీ తన 8వ ఏటనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథ అయింది. పెద్దగా చదువుకోకపోయినా విస్తృత సాహిత్యాధ్యయనంలో తనకు తాను ఒంటరితనాన్ని అధిగమించేది. దుస్తులు – పూల దుకాణాన్ని నిర్వహించే సాధారణ గృహిణిగానే కొనసాగిన మేరీ, రెండో ప్రపంచ యుద్ధకాలంలో తన దగ్గర పనిచేసే ఓ జర్మన్ యూదు అమ్మాయి తన తల్లిని కోల్పోయిన దుఃఖంలో ఉన్న పరిస్థితికి చలించి, 1932లో ఒక కవితను రాసింది. Do Not Stand at My Grave and Weep! అయితే ఈ కవితను ఎంతోమంది ఎవరికి వారు తామే రాశామని ప్రకటిస్తూ ఎన్నెన్నో వివాదాలను రగిలించినప్పటికీ, 1988లో జరిగిన పరిశోధనలో ఈ కవితను రాసింది ఆమెనే అని నిర్ధారణ అయింది.

ఇంగ్లీషు సాహిత్యంలో మృత్యుస్మృతి కవితలలో అత్యంత ప్రజాదరణను, ప్రాముఖ్యాన్ని సాధించిన ఈ కవిత – ఇప్పటికీ విపత్తులు, విధ్వంసాలు, యుద్ధాల్లో మరణించిన ప్రజల బంధువులకు ధైర్యాన్ని, ఓదార్పునిచ్చే కవితగా చిరస్మరణీయ స్థాయిని పొందింది. 1996లో బీబీసీ నిర్వహించిన సర్వేలో "The Nation's Favourite Poem" గా అరుదైన గౌరవాన్ని కూడా అందుకుంది.

## DO NOT STAND AT MY GRAVE AND WEEP

***Mary Elizabeth Frye***

Do not stand at my grave and weep
I am not there; I do not sleep.
I am a thousand winds that blow,
I am the diamond glints on snow,
I am the sun on ripened grain,
I am the gentle autumn rain.
When you awaken in the morning's hush
I am the swift uplifting rush
Of quiet birds in circled flight.
I am the soft stars that shine at night.
Do not stand at my grave and cry,
I am not there; I did not die.

22

## నా సమాధి చెంత ఏడ్వకండి..!

నన్ను వెతుక్కుంటూ వచ్చిన నా హితులారా!
నా సమాధి వద్ద నిలబడి
నాకోసం ఏడ్వకండి
నా ఖననస్థలి చెంత
నాకోసం చింతించకండి
నేను అక్కడ లేను
నేను అక్కడ నిద్రిస్తూ కూడా లేను!
నేను ఇప్పుడు
సహస్ర పవనాల వీచికను
మంచుపై కురుస్తున్న వజ్ర వాహికను
కోతకొచ్చిన ధాన్యంపై ప్రసరిస్తున్న సూర్యరశ్మిని
సున్నితంగా కురుస్తున్న శిశిర కాలపు వర్షాన్ని!
వేకువ సందడికి నువ్వు మేల్కొన్న క్షణాన
వేగంగా సంచరించే జనం హోరును నేనే
ఆకాశంలో వృత్తాకారంలో
ఎగురుతున్న ప్రశాంత పక్షుల హొయలును నేనే
రాత్రి చీకట్లలో
మిణుకు మిణుకున మెరిసే మెత్తని నక్షత్రాల్ని
నేనే...!
అందుకే నా సన్నిహితులారా,
నా సమాధి వద్ద నిలబడి
నా కోసం దుఃఖించకండి
నేను అక్కడే ఆగిపోలేదు
నేను మరణించనూ లేదు...!

(24 డిసెంబర్ 2018)

***



# ELLA WHEELER WILCOX

United States



# ఎల్లా వీలర్ విల్ కాక్స్

**(5 నవంబర్ 1850 – 30 అక్టోబర్ 1919)**

'నువ్వు నవ్వినప్పుడు ప్రపంచం నీతో పాటే నవ్వుతుంది. నువ్వు ఏడ్చినప్పుడు , నువ్వు మాత్రమే ఒంటరిగా ఏడవాల్సి వస్తుంది" అనే వాక్యంతో చిరస్మరణీయతను సాధించిన కవయిత్రి ఎల్లా వీలర్ విల్ కాక్స్!

మేధావుల కుటుంబంలో జన్మించిన ఎల్లా, తల్లి చేత ప్రభావితమై చిన్ననాటి నుంచే పుస్తక అధ్యయనాన్ని అలవరుచుకుంది. తన మనోభావాల వ్యక్తీకరణకు కవిత్వమే సరైనదని భావించి 8 వ ఏట కవితా రచనను మొదలెట్టి, 13వ ఏట తొలి కవితను ప్రచురించింది. అయితే, ఎల్లా కుటుంబం వ్యాపారంలో తీవ్రంగా నష్టపోయినందువల్ల పత్రికలు కొనడం కష్టమైన పరిస్థితులలో, పత్రికలలో తన కవిత ప్రచురితం అయితేనైనా తనకు ఆ పత్రికను పంపిస్తారనే ఆశతో కవితా రచనను సీరియస్ గా తీసుకుంది.

1884లో వివాహం తర్వాత, ఎల్లా దంపతులకు ఒక బాలుడు జన్మించి, బాల్యంలోనే మరణించాడు. దాంతో వారు దివ్య జ్ఞానం వైపు, ఆధ్యాత్మికత వైపు తమ దృష్టిని మరల్చారు. పునర్జన్మ వంటి అతీత విషయాలను నమ్మిన ఎల్లా తన ఇంటినే సాహితీ చర్చా కార్యక్రమాల వేదికగా మలచి, అమెరికాలో New Thought Movement వ్యాప్తికి కృషి చేశారు.

తొలి కావ్యం Drops of Water (1872)తో మొదలెట్టి, Shells (1873), Poems of Passion (1883), Poems of Pleasure (1888), A Woman of the World (1904), Poems of Reflection (1905), Poems of Peace (1906), Poems of Experience (1910) వంటి కావ్యాలతో అమెరికాలో Popular Poetess గా పేరు పొందారు!

# NEW YEAR: A DIALOGUE

***Ella Wheeler Wilcox***

MORTAL:
"The night is cold, the hour is late, the world is bleak and drear;
Who is it knocking at my door?"

THE NEW YEAR:
"I am Good Cheer."

MORTAL:
"Your voice is strange; I know you not; in shadows dark I grope.
What seek you here?"

THE NEW YEAR:
"Friend, let me in; my name is Hope."

MORTAL:
"And mine is Failure; you but mock the life you seek to bless. Pass on."

THE NEW YEAR:
"Nay, open wide the door; I am Success."

MORTAL:
"But I am ill and spent with pain; too late has come your wealth. I cannot use it."

THE NEW YEAR:
"Listen, friend; I am Good Health."

MORTAL:
"Now, wide I fling my door. Come in, and your fair statements prove."

THE NEW YEAR:
"But you must open, too, your heart, for I am Love."

23

# కొత్త సంవత్సరం – ఓ సంభాషణ !

*మనిషి:*

"ఈ రాత్రి ఎంతో చల్లగా ఉంది
చాలా పొద్దు పోయింది
ప్రపంచమంతా విషాదంగా నిరుత్సాహంగా ఉంది
ఇలాంటి సమయాన నా ఇంటి తలుపును
కొడుతున్నదెవరు?"

*కొత్త సంవత్సరం:*

"నేను ఆనందాన్ని"

*మనిషి:*

"నీ గొంతు కొత్తగా ఉంది నువ్వెవరో నాకు తెలియదు
నేను నిశీధి నీడల్లో ఉన్నాను
ఎందుకోసం వచ్చావు నువ్విక్కడికి"

*కొత్త సంవత్సరం:*

"మిత్రమా ! నన్ను లోపలికి రానివ్వు
నేను ఆశను"

*మనిషి:*

"నాదంతా వైఫల్యాల గాథ
పరాజితుడి జీవితాన్ని పావనం చేద్దామని వస్తున్నావా
వెళ్లిపో..వద్దు వెళ్లిపో"

*కొత్త సంవత్సరం:*

"ముందు నీ తలుపులను బార్లా తెరువు
నేను విజయాన్ని"

*మనిషి:*

"కానీ నేను జబ్బుపడి తీవ్ర వేదనలో మునిగి వున్నాను
ఇప్పుడిక చాలా ఆలస్యంగా నీ సంపద నన్ను చేరింది
ఇప్పుడు నేను దాన్ని ఏమాత్రం ఉపయోగించలేను"

*కొత్త సంవత్సరం:*

"మిత్రమా ! ఒక్కసారి విను..నేను మంచి ఆరోగ్యాన్ని !"

*మనిషి:*

"ఇప్పుడు నా తలుపును పూర్తిగా తెరుస్తాను, లోపలికి రా
నువ్వు చెప్పినవన్నీ నిజమో కాదో తేలుస్తాను"

*కొత్త సంవత్సరం:*

"కానీ ఒక్క షరతు – నువ్వు నీ తలుపుని మాత్రమే కాదు
నీ హృదయాన్ని కూడా బార్లా తెరవాలి
నేను ప్రేమను !"

(31 డిసెంబర్ 2018)

***


BERTOLT BRECHT
Germany
బెర్టోల్ట్ బ్రెక్ట్



# బెర్టోల్ట్ బ్రెక్ట్

**(1898 ఫిబ్రవరి 10 – 1956 ఆగస్ట్ 14)**

20వ శతాబ్దపు ప్రపంచాన్ని మేధాపరంగా ప్రభావితం చేసిన నాటక కర్త, కవి, మార్క్సిస్ట్ మేధావి యూజీన్ బెర్టోల్ట్ ఫ్రెడ్రిక్ బ్రెక్ట్! జర్మనీలోని బవేరియా ప్రాంతం ఆగ్స్‌బర్గ్ పట్టణంలో జన్మించిన బ్రెక్ట్, తన తల్లిద్వారా చిన్ననాడే బైబిల్‌ను ఆసాంతం చదివాడు. అది ఆయనలో ఎన్నెన్నో ప్రశ్నలను లేవనెత్తి దాని ప్రభావం ఆయనలో సరికొత్త భావజాలం ఎదుగటానికి తోడ్పడింది.

బ్రెక్ట్‌కు 16వ ఏట మొదటి ప్రపంచయుద్ధం ప్రారంభమైనప్పుడు, తోటి విద్యార్థులంతా సైన్యంలో చేరగా తానుమాత్రం అందుకు నిరాకరించడంతో పాఠశాలనుంచి బహిష్కృతుడైనాడు. ఆ తర్వాత ఎలాగో మ్యూనిక్ యూనివర్సిటీలో వైద్యవిద్యలో చేరినప్పటికీ అక్కడ నాటకాల వైపు ఆకర్షితుడై 1918లో Baal నాటకాన్ని తొలిసారిగా ప్రదర్శించి ఒక్కసారిగా ప్రజల దృష్టిలో పడ్డారు. ఆ తర్వాత ఎన్నో నాటకాలు రాసి, వేసి నాటకరంగంలో ఆధునిక ప్రయోగాలెన్నింటినో చేసి, Epic Theatre కు ఆద్యుడిగా నిలిచాడు.

బతికినంత కాలం మార్క్సిస్ట్‌గా బతికి ప్రపంచాన్ని, జీవితాన్ని గతితార్కిక భౌతికవాద కోణంలోంచే అర్థం చేసుకునే ప్రయత్నం చేసిన బ్రెక్ట్, రెండో ప్రపంచ యుద్ధకాలంలో హిట్లర్‌కు వ్యతిరేకంగా పనిచేసినందుకు గాను, 1933లో జర్మనీని వదిలి ప్రవాసాన్ని గడుపాల్సి వచ్చింది. ఆ కాలంలో డెన్మార్క్, స్వీడన్, ఫిన్లాండ్ దేశాల్లో తలదాచుకున్నాడు. అనంతరం అమెరికాకు వెళ్లిన బ్రెక్ట్ అక్కడ ఎన్నో నాటకాలను సృష్టించడమే కాక, The Hangman Also Die! సినిమాకు స్క్రీన్ ప్లే కూడా రాశాడు.

కవిగా బ్రెక్ట్ తన యవ్వన ప్రాయంలోనే, అంటే 1914లోనే జానపద కథల ప్రభావంతో తొలి కవితను రాసి, ఆ తర్వాత నాటకాల్లో భాగంగానూ, విడిగానూ వందలాది కవితలు రాశాడు. సమస్త రకాల అణిచివేతలపై ప్రజల్లో తిరుగుబాటుకు చోదకశక్తిగా కళ ఉండాలని నమ్మి, ఆచరించి, నిరూపించిన బ్రెక్ట్ ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ ఎంతో మంది నాటకకర్తలకు, కవులకు నిత్యస్ఫూర్తిగా వెలుగుతున్నాడు!

# WHAT HAS HAPPENED?

***Bertolt Brecht***

The industrialist is having his aeroplane serviced.
The priest is wondering what he said in his sermon eight weeks ago
about tithes.
The generals are putting on civvies and looking like bank clerks.
Public officials are getting friendly.
The policeman points out the way to the man in the cloth cap.
The landlord comes to see whether the water supply is working.
The journalists write the word People with capital letters.
The singers sing at the opera for nothing.
Ships' captains check the food in the crew's galley,
Car owners get in beside their chauffeurs.
Doctors sue the insurance companies.
Scholars show their discoveries and hide their decorations.
Farmers deliver potatoes to the barracks.
The revolution has won its first battle:
That's what has happened.

24

# అసలేం జరిగింది?

ఒకానొక పారిశ్రామికవేత్త
తన విమానానికి మరమ్మతులు చేయిస్తున్నాడు
ఒక ఆధ్యాత్మికవేత్త
ఎనిమిది వారాల క్రితం నాటి తన ప్రవచనంలో
ఏం చెప్పానోనని ఆశ్చర్యపోతున్నాడు
సైనిక దళపతులంతా పౌరులుగానూ
బ్యాంక్ గుమాస్తాల్లాగానూ కనిపిస్తున్నారు
ప్రభుత్వ ఉద్యోగులంతా
మైత్రీ పూర్వకంగా మెలుగుతున్నారు
ఖద్దరు టోపీ పెట్టుకున్న ఒకానొక మనిషికి
రక్షకభటుడొకరు దారిని చూపిస్తున్నాడు
అద్దెకిచ్చిన ఒక భవనంలో
నీటి సరఫరా సాగుదల గురించి కనుక్కోవడానికి
యజమానే స్వయంగా వచ్చాడు
జర్నలిస్టులంతా తాటికాయంత అక్షరాల్లో
ప్రజలు అని పత్రికల్లో రాస్తున్నారు
గాయకులంతా గొంతెత్తి పాడుతున్నారు
ఓడల కెప్టెన్లు తమ సిబ్బంది బసలో
ఆహారం ఉందా అని ఆరా తీస్తున్నారు
కార్ల యజమానులు తమ డ్రైవర్ల పక్కన కూర్చుంటున్నారు
వైద్యులంతా బీమా కంపెనీలపై దావాలు వేస్తున్నారు
మేధావులంతా తమ అలంకరణల్ని దాచుకుంటూ
ఆవిష్కరణలను మాత్రమే ప్రదర్శిస్తున్నారు
రైతులు తాము పండించిన బంగాళదుంపల్ని
సైనిక శిబిరాలకు చేరవేస్తున్నారు
నిజానికి జరిగిందేంటో తెలుసా?
విప్లవం తన తొలి యుద్ధాన్ని గెలిచింది!!

(7 జనవరి 2019)

***




# ALAN SEEGER

United States



# అలన్ సీగర్

**(1888 జూన్ 22 – 1916 జులై 4)**

దేశభక్తిని, స్వీయ వ్యక్తిత్వాన్ని, సౌందర్యాత్మక భావజాలాన్ని, యుద్ధాన్ని, కవిత్వాన్ని సమానంగా ప్రేమించిన అరుదైన సైనిక కవి అలన్ సీగర్! న్యూయార్క్ నగరంలోని ఓ కులీన కుటుంబంలో జన్మించిన సీగర్, హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుతున్న సమయంలో భావవాద కాల్పనిక కవిత్వానికి ఆకర్షితుడై, టి.ఎస్. ఇలియట్ రచనలచేత ప్రభావితమై, బాధ్యతలేవీ లేకుండా ప్రాకృతిక సౌందర్యారాధన లోనే జీవించాలని నిర్ణయించుకున్నాడు.

తన స్నేహితుడు, కమ్యూనిస్టు విప్లవకారుడు జాన్ రీడ్‌తో కలిసి ఒకే ఇంట్లో కొంతకాలం నివసించినప్పటికీ, వాస్తవికత కన్నా, కాల్పనికత వల్లే జీవితం మీద ప్రేమకు కారణమని నమ్మాడు. తన ఆలోచనలకు, భావాలకు న్యూయార్క్ కన్నా, పారిస్ నగరం అనుకూలంగా ఉంటుందని భావించి, పారిస్‌కు వెళ్ళి అక్కడ స్థిరపడి, అక్కడి జీవనశైలితో ఎంతో మమేకమయ్యాడు.

1914లో మొదటి ప్రపంచయుద్ధం మొదలైనప్పుడు, తాను ఎంతగానో ప్రేమించిన ఫ్రెంచ్ దేశం తరఫున సైన్యంలో చేరాడు. ఆయన రాసిన I Have a Rendezvous with Death కవిత ప్రపంచ సాహిత్యంలోని యుద్ధ కవితల్లోనే మహోన్నతమైన కవితగా ప్రశంసలు పొందడమే గాక, అమెరికన్ ప్రెసిడెంట్ జాన్ కెన్నడీకి అత్యంత ఇష్టమైన కవితగా కూడా ప్రత్యేకతను సాధించింది. అయితే యుద్ధం మీద ఇంత చక్కటి కవిత రాసిన సీగర్, యుద్ధక్షేత్రంలోనే ప్రాణాలు కోల్పోవడం ఒక విషాదం!

తనకు నచ్చిన దేశంతో ప్రేమలో పడి, ఆ దేశంకోసం తన ఆఖరి ఊపిరిని కూడా అర్పించిన సీగర్‌ను ఫ్రెంచ్ ప్రభుత్వం Croix De Guerre, Medallie Militaire అవార్డులతో సత్కరించడమే కాక, Biarritz నగరంలోని ఒక వీధికి ఆయన పేరును పెట్టి నీరాజనాలు అర్పించింది!

# I HAVE A RENDEZVOUS WITH DEATH

***Alan Seeger***

I have a rendezvous with Death
At some disputed barricade,
When Spring comes back with rustling shade
And apple-blossoms fill the air -
I have a rendezvous with Death
When Spring brings back blue days and fair.

It may be he shall take my hand
And lead me into his dark land
And close my eyes and quench my breath -
It may be I shall pass him still.
I have a rendezvous with Death
On some scarred slope of battered hill,
When Spring comes round again this year
And the first meadow-flowers appear.

God knows 'twere better to be deep
Pillowed in silk and scented down,
Where love throbs out in blissful sleep,
Pulse nigh to pulse, and breath to breath,
Where hushed awakenings are dear...
But I've a rendezvous with Death
At midnight in some flaming town,
When Spring trips north again this year,
And I to my pledged word am true,
I shall not fail that rendezvous.

25

# మృత్యువుతో ములాఖత్!

ఒకానొక వివాదాస్పద సరిహద్దుల కంచె వద్ద
మృత్యువుతో నాకు ముఖాముఖి జరిగింది
గలగల సవ్వడుల నీడలతో
వసంతం తిరిగొచ్చిన సమయాన
యాపిల్ తోటల పరిమళాలు గాలినంతా నింపిన క్షణాన
గతించిన దుఃఖ పరిమళాలు గాలినంతా నింపిన క్షణాన
గతించిన దుఃఖ దినాలను, విషాద సన్నివేశాలను
వసంతం తిరిగి తీసుకొచ్చిన క్షణాన
నాకు మృత్యువుతో సమావేశం జరిగింది!

బహుశా అతనేననుకుంటా..
నా చేతిని తన చేతిలోకి తీసుకొని
తన చీకటి దేశం వైపు నన్ను తీసుకెళ్లింది..
నా కళ్ళని మూసేసి నా ఊపిరిని లాగేసింది
నేనింకా అతనిని దాటి వెళ్లినట్టు లేను
చరియలు విరిగిపడ్డ కొండచివరి అంచుల మీద
వసంతం మళ్లీ తిరిగొచ్చిన సంవత్సరాన
గడ్డిపూవులు తొలిగా వికసించిన కాలాన
నాకు మృత్యువుతో ముచ్చట మొదలైంది.

దేవుడికి ఎప్పుడో తెలుసు
ఎక్కడైతే పట్టుబట్టల్లో దాగిన మెత్తలు
దిగువ దాకా వ్యాపించిన సుగంధాలు
ప్రశాంత నిద్రని దోచేసినప్రేమలు ఉంటాయో..
ఎక్కడైతే గుండెకు చేరువగా మరో గుండె చప్పుడు
ఊపిరితో ఏకమైన మరో ఊపిరి మమేకమై ఉండి
విరామ మెలుకువలు అరుదుగా ఉంటాయో
అక్కడ లోతుల్లోకి విస్తరించడమే మేలని!

కానీ నేనింకా మృత్యువుతో చర్చలు జరుపాల్సి ఉంది
ఒకానొక దగ్ధ నగరంలో అర్ధరాత్రి సమయాన
వసంతం మళ్లీ ఉత్తరాది దిశగా సంచరించే కాలాన

నేను ప్రతిజ్ఞ చేసిన వాక్యాలంత నిజంగా..
నా సంప్రదింపులలో నేను
మృత్యువుతో రాజీ పడలేను...!
ఆ ములాఖత్‌లో నేను విఫలం కాలేను..!!

(14 జనవరి 2019)

***



# OSIP MANDELSTAM

RUSSIA



# ఒసిప్ మాండెల్ స్టామ్

**(1891 జనవరి 14 – 1938 డిసెంబర్ 27)**

అప్పటి రష్యన్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉన్న వార్సా నగరంలో సంపన్న యూదు కుటుంబంలో జన్మించిన కవి, వ్యాసకర్త, ప్రజాహక్కుల కార్యకర్త ఒసిప్ ఎమిలివిచ్ మాండెల్ స్టామ్! పారిస్, జర్మనీ, సెయింట్ పీటర్స్‌బర్గ్‌లలో ఉన్నత విద్యాభ్యాసం చేసిన ఒసిప్ 1905లో తొలి రష్యన్ విప్లవకాలంలో తన కవిత్వంతో ప్రజలను ఎంతో ఉత్తేజపరిచారు. కవులందరి తరఫున ఓ ప్రజా మ్యానిఫెస్టోను 1913లో రాసి, విప్లవ రష్యన్ ప్రభుత్వానికి అందించారు.

మొదట్లో ప్రభుత్వ అనుకూలంగా ఉన్నప్పటికీ, తర్వాత స్టాలిన్ విధానాలతో విభేదించడంతో 1938లో మాస్కో వ్యతిరేక విధానాలను ప్రజల్లో వ్యాప్తి చేస్తున్నాడని, విప్లవ వ్యతిరేక కార్యకలాపాలను ప్రేరేపిస్తున్నాడనే ఆరోపణల మీద అరెస్టయ్యాడు. అలా ఐదేండ్ల పాటు జైలు జీవితం గడిపాడు. అయినా చివరివరకు అణచివేతకు, నియంతృత్వానికి ఎదురొడ్డి నిలిచిన ఓసిప్ సాహిత్యంలో స్వేచ్ఛా భావనలకు జయపతాకగా నిలిచాడు.

The Sone (1913) కవితా సంకలనంతో మొదలెట్టి, Tristia (1922), On Poetry (1928), The Egyptian Stamp (1928) వంటి కావ్యాలతో సాహితీ జగతిలో కొత్త ఆలోచనలకు దారులు వేశాడు.

## TAKE FROM MY PALMS

***Osip Mandelstam***

“Take from my palms, to soothe your heart,
a little honey, a little sun,
in obedience to Persephone's bees.

You can't untie a boat that was never moored,
nor hear a shadow in its furs,
nor move through thick life without fear.

For us, all that's left is kisses
tattered as the little bees
that die when they leave the hive.

Deep in the transparent night they're still humming,
at home in the dark wood on the mountain,
in the mint and lungwort and the past.

But lay to your heart my rough gift,
this unlovely dry necklace of dead bees
that once made a sun out of honey.

26

## నా అరచేతుల్లో నుంచి...!

ని మనుసు నిమ్మళం కోసం
కాసింత సూర్యుడిని కొంచెం తేనెను
నా అరచేతుల్లో నుంచి తీసుకో...
Persephone గ్రీక్ పురాణాల ప్రకారం అధోజగత్ దేవత. ఆమె తేనెలూరే మూర్తిగా
పేరెన్నిక గన్నది. ఆమె చుట్టూ ఉండే భ్రమరాలకు కజగత్తులోనే
రహస్యమార్గాలు అన్ని తెలుసు అనేది కథనం
భ్రమరాలు ఆదేశించినట్లుగా!
ముడితీసి వదిలేశాక
పడవ ఇంకెప్పుడూ తీరంలో నిలవదు
తోలు–ఉన్ని నీడల్లో
ఏ సందేశమూ వినిపించదు
ఇదో చిక్కటి కారడవి జీవితం
భయాన్ని అధిగమించటం దుర్గమం!

ఇక ఇప్పుడు మన కోసం
కేవలం చుంబనాలు మాత్రమే మిగిలాయి
చిక్కటి ఉన్నిలాగా చిన్నారి తేనెటీగలు
తుట్టెని విడిచిన మరుక్షణం మరణిస్తాయి!

పారదర్శకంగా కనిపించే నిశిరాత్రి
అవి చిటపటల సవ్వడి చేస్తాయి
దట్టమైన టైగా చెట్లే వాటి ఇల్లు
అదే వాటి ఆహారం, పుదీనా,
వాటి సమయం, వాటి నిధి అన్నీనూ..

అందుకే నేనిస్తున్న
ఈ మోహపూరిత కానుకను
స్వీకరించు... ఆస్వాదించు!
అవి తేనెటీగలే..
తేనెపట్టు చుట్టూ కంఠహారంలా
అల్లుకొని ప్రాణత్యాగం చేశాయి
అవి ఎండిపోయి నిర్జీవమయ్యాయి అయితేనేం...
అవి సేకరించిన తేనెను మాత్రం
సూర్యుడిగా మార్చాయి!

(21 జనవరి 2019)

***



# MARY OLIVER

UNITED STATES



# మేరీ ఆలివర్

**(10 సెప్టెంబర్ 1935 – 17 జనవరి 2019)**

"అత్యంత ప్రజాదరణ పొందిన అమెరికన్ కవయిత్రి"గా 2007 లోనే ప్రఖ్యాత న్యూయార్క్ టైమ్స్ పత్రిక ప్రశంసలు పొందిన సృజన మూర్తి – మేరీ జేన్ ఆలివర్! ఒక కవి తన జీవితంలో ఇన్ని పుస్తకాలు రాయగలుగుతారా? అని ఆశ్చర్యపడేంతగా సంఖ్యాపరంగా అన్ని పుస్తకాలు రాసి, ప్రచురించిన సంపూర్ణ సాహితీ స్రష్ట ఆమె!!

ఒక ఉపాధ్యాయుడి కూతురిగా జన్మించిన మేరీ, బాల్యంలో లైంగిక వేధింపులకు గురై, దాని తాలూకు పీడకలలతోనే జీవిత పర్యంతం బాధపడింది. గ్రామీణ జీవితం నుంచే రావడం వల్ల ఆమె, జనసమూహంలో కన్నా ప్రకృతి సమక్షంలో గడపడాన్నే ఎక్కువగా ఇష్టపడేది.

తన 14 వ యేటనే కవితా రచనను ప్రారంభించిన ఆమె, తన 17 వ యేట ప్రముఖ కవి Edna Vincent Millay రచనల చేత ప్రభావితం అయింది. ఆ తర్వాత Thoreau, Walt Whitman సాహిత్యాన్ని ఎంతగానో ఇష్టపడిన ఆమె, తన 28 వ ఏట 1963 లో No Voyage and Other Poems పేరుతో తొలి కవితా సంకలనం ప్రచురించి, ఆ తరువాత The River Styx (1972), The Night Traveller(1978), Twelve Moons(1979) , Dream Work (1986), House of Light(1990), The Blue Partners (1995), The Leaf and Cloud(2000), Why I Wake Early (2004), Red Bird (2008) వంటి ఎన్నో కావ్యాలను ప్రచురించింది.

ఆమె రాసిన American Primitive కావ్యానికి 1984 లో ప్రతిష్టాత్మక పులిట్జర్ బహుమతిని, New and Selected Poems కి 1992 National Book Award ను గెల్చుకుంది. Prose Poems పేరిట వినూత్న ప్రయోగాలు చేసిన మేరీ, ఈ శైలిలో White Pine (1994) , West Wind(1997) , Winter Hours (1999), Swan (2010) వంటి కావ్యాలను కూడా రాసింది.

## THE JOURNEY

***Mary Oliver***

One day you finally knew
what you had to do, and began,
though the voices around you
kept shouting
their bad advice --
though the whole house
began to tremble
and you felt the old tug
at your ankles.
"Mend my life!"
each voice cried.
But you didn't stop.
You knew what you had to do,
though the wind pried
with its stiff fingers
at the very foundations,
though their melancholy
was terrible.
It was already late
enough, and a wild night,
and the road full of fallen
branches and stones.
But little by little,
as you left their voice behind,
the stars began to burn
through the sheets of clouds,
and there was a new voice
which you slowly
recognized as your own,
that kept you company
as you strode deeper and deeper
into the world,
determined to do
the only thing you could do --
determined to save
the only life that you could save.

27

## యాత్ర!

చివరికి ఒకానొక రోజు
అసలు నువ్వు చేయాల్సిందేమిటో
నువ్వు తెల్సుకుంటావు
అప్పుడు నువ్వు నీ యాత్రను ఆరంభిస్తావు
నీ చుట్టూ ఉండే గొంతులన్నీ
అరుపులు, కేకల్తో నిన్ను వారిస్తాయి
మొత్తం ఇల్లు ఇల్లంతా
ప్రకంపించడం మొదలెడ్తుంది
అప్పుడు ప్రాచీన బంధనమేదో
నీ కాళ్ళను కట్టి పడేసినట్టనిపిస్తుంది
ప్రతి స్వరమూ
"నా జీవితాన్ని చక్కదిద్దు " అని ఆక్రందిస్తుంది
అయినా నువ్వు ఆగవు!

నువ్వేం చేయాల్సి ఉండిందో
ఇప్పుడు నీకు తెల్సిపోయింది
మూలాల నుంచే నిన్ను పెకిలించడానికి
గాలి తన బలిష్ఠమైన చేతి వేళ్ళను ప్రయోగించి,
విషాదం లోని భీభత్సాన్ని ప్రత్యక్షం చేస్తుంది !

ఇప్పటికే చాలా ఆలస్యమైంది, ఇక చాలు
ఇక్కడంతా
కాల రాత్రి - గమ్యం తెలియని దారి
విరిగిపడ్డ చెట్లు - కొమ్మలు
దారి అంతటా జారిపడ్డ రాళ్ళు-కొండలు....

కొంచెం కొంచెంగా నువ్వు
ఆ గొంతుల ఆదేశాలను వదిలించుకుంటూ
దూరంగా జరుగుతూ వెళుతున్న క్షణాన-
మబ్బుల దొంతరలోంచి
నక్షత్ర జ్వలనం రాజుకుంటుంది

నెమ్మది నెమ్మదిగా
ఓ కొత్త స్వరం పలుకేదో దగ్గరవడం నీకు తెలుస్తుంది
అనతికాలంలోనే
ఆ స్వరం నీదే అని కూడా నీకు ఎరుకవుతుంది
ప్రపంచం లోలోతుల లోతుల్లోకి
నువ్వు పెద్ద పెద్ద అంగలతో దూసుకెళ్తూ
నువ్వు చేయగల్గిన ఒకే ఒక్క పనిని
నువ్వు చేయాలని నిర్ధారించుకున్న నిమిషాన
నీకు నువ్వే, నీ స్వరం మాత్రమే తోడు అని
నీకు ఖుల్లమ్ ఖుల్లాగా సమజవుతుంది!

ఆఖరికి ఒకానొక రోజు –
నువ్వు రక్షించాలని నిశ్చయించుకున్న జీవితం
నువ్వు మాత్రమే కాపాడగలిగిన జీవితం
రెండూ ఒక్కటే అని నీకు జ్ఞానోదయమవుతుంది!

(28 జనవరి 2019)

***



DOROTHY PARKER

UNITED STATES



# డొరొతీ పార్కర్

**(22 ఆగస్ట్ 1893 – 07 జూన్ 1967)**

సృజనాత్మకత, హక్కుల పోరాటం, రాజకీయ సిద్ధాంతం, విస్తృత సాహితీ వ్యవసాయం, జర్నలిజం, సినీరంగ ప్రస్థానం – అన్నింటినీ ఒక్కచోట కలిపితే ప్రత్యక్షమయ్యే మానవ రూపం– డొరొతీ రోత్ షిల్డ్ పార్కర్ !

అమెరికాలోని న్యూజెర్సీ నగరంలో స్కాటిష్ తల్లికీ, జర్మన్ యూదు తండ్రికీ జన్మించిన డొరొతీ, తన ఐదవ ఏటనే తల్లిని కోల్పోయింది. తండ్రి మరో స్త్రీని పెళ్లాడటం నచ్చని డొరొతీ, తండ్రికీ, సవితి తల్లికీ దూరంగానే పెరిగింది. జీవిక కోసం కొద్దినాళ్ళు పియానో టీచర్ గా పనిచేసినప్పటికీ తర్వాత జర్నలిస్ట్ గా, రచయితగా Vogue, Vanity Fair వంటి పత్రికల్లో పనిచేసింది. ఆ తర్వాత కొంతమంది మిత్రులతో కలిసి Algonquin Round Table పేరిట ఒక రచనా ఉద్యమాన్ని ప్రారంభించి, సమకాలీన అంశాలపై వ్యంగ్యంగా, చతురంగా, సరదా వ్యాఖ్యలతో రచనలు చేసి విస్తృత ప్రజాదరణను సాధించింది.

1914లో తన 21వ ఏట తొలి కవితను Vanity Fair పత్రికలో ప్రచురించిన డొరొతీ, 1926లో తన తొలి కవితా సంకలనం Enough Rope తో మొదలుపెట్టి, Sunset Guns (1928), Death and Taxes (1931), Not So Deep As Well (1936) వంటి కావ్యాలను ప్రచురించింది. కథలను, నాటకాలను కూడా రచించిన డొరొతీ, ఆ తర్వాత హాలీవుడ్ సినిమాలకు రచనలు చేసి A Star is Born (1937) సినిమాకు, Smash-Up, the Story of A Woman (1947) సినిమాకు గాను రెండుసార్లు ఉత్తమ స్క్రీన్ ప్లే రచయిత్రిగా ఆస్కార్ అవార్డుకు నామినేషన్ లు పొందింది.

1930 దశకంలో సంభవించిన ఆర్థిక మాంద్యం కాలంలో వివిధ పౌర హక్కులు, మానవ హక్కుల సంస్థలతో కలిసి చురుకుగా పనిచేసింది. 1936లో Hollywood Anti-Nazi League పేరిట ఒక మేధో బృందాన్ని స్థాపించి, నాటి ప్రపంచంలో విజృంభించిన ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడింది. అలా స్వేచ్ఛా భావనల కోసం, ప్రజా హక్కుల కోసం పోరాడిన డొరొతీని కమ్యూనిస్ట్ గా భావించిన అమెరికన్ FBI, ఆమెపై 1000 పేజీల నివేదికను రూపొందించింది. దీంతో హాలీవుడ్ సినీ ప్రపంచం 1949లో డొరొతీ పై నిషేధాన్ని విధించింది. ఆ తర్వాత మద్య వ్యసనానికి అలవాటుపడిన ఆమె, చివరివరకూ నిత్య సంచలనాలకు మారుపేరుగా నిలిచింది.

## A DREAM LIES DEAD

***Dorothy Parker***

A dream lies dead here. May you softly go
Before this place, and turn away your eyes,
Nor seek to know the look of that which dies
Importuning Life for life. Walk not in woe,
But, for a little, let your step be slow.
And, of your mercy, be not sweetly wise
With words of hope and Spring and tenderer skies.
A dream lies dead; and this all mourners know:

Whenever one drifted petal leaves the tree-

Though white of bloom as it had been before
And proudly waitful of fecundity-
One little loveliness can be no more;
And so must Beauty bow her imperfect head
Because a dream has joined the wistful dead!

28

## మృత స్వప్నం!

ఇక్కడ ఓ స్వప్నం
మృతిచెంది పడివుంది
ఈ ప్రదేశం గుండా నువ్వు
నెమ్మదిగా నడవాల్సి ఉంటుంది సుమా!
నీ కళ్ళను మరో వైపు తిప్పుకుని
నీ చూపుల భారాన్ని తెల్సుకునే ప్రయత్నం చేయకు
జీవించటం కోసం
జీవిత పోరుని తట్టుకోలేక మరణించిందని
విషాద పాదాలతో నడవకు
కానీ,నీ అడుగుల్ని మాత్రం నెమ్మదిగా వెయ్యి!
నా మాట మీద దయ ఉంచి
మీ మధురమైన వివేకాన్ని ఉపయోగించి
ఆటలలో ఆశలని, వసంతాన్ని,
లేలేత ఆకాశాన్ని చూపించు!
ఇప్పటికి ఆ విషయం
దుఃఖితులందరికీ తెలిసిపోయింది.
ఇక్కడ ఒక స్వప్నం నిర్జీవమై పడి ఉందని!

ఎప్పుడైతే ఒక పండుటాకు
చెట్టు కొమ్మలలోంచి రాలిపోయిందో
పూర్వం తనలో ఉన్న ధవళ వికసనం
నిరీక్షిత జన్మల గర్వపు ఆవిష్కారం స్తంభించిందో
అప్పుడే ఒకింత ప్రేమత్వం కూడా
కనిపించకుండా పోయింది
అలాగే,సౌందర్యం కూడా
తన అసంపూర్ణ శిరస్సుని
నిస్త్రాణయై వాల్చేసింది!
ఎందుకంటే –
ఆ చిరస్వప్నం మోహావేశ పరవశమై
వాంఛిత మృత్యువుతో జత కూడింది!!

(4 ఫిబ్రవరి 2019)

***


EDGAR ALLAN POE
UNITED STATES



# ఎడ్గార్ అల్లెన్ పో

**(1809 జనవరి 19 – 1849 అక్టోబర్ 7)**

కేవలం రచననే జీవనాధారంగా చేసుకొని బతికిన అమెరికన్ కవి, రచయిత, సంపాదకుడు, సాహితీ విమర్శకుడు ఎడ్గార్ అలెన్ పో. అమెరికన్ సాహిత్యంలో కాల్పనిక భావవాదానికి పునాదులు వేయడమే కాక, కథానికా సాహిత్యానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచాడు. ఆంగ్ల సాహిత్యంలో డిటెక్టివ్ కథలకు సాహిత్య ప్రతిపత్తి వచ్చేంతస్థాయిలో రచనలు చేసిన కథన శిల్పి ఎడ్గార్.

అమెరికాలోని బోస్టన్ నగరంలోని నటుల కుటుంబంలో జన్మించిన ఎడ్గార్ పుట్టిన కొన్నాండ్లకే, ఆయన తండ్రి కుటుంబాన్ని వదిలేసి వెళ్ళిపోయాడు. మరి కొన్నాండ్లకే తల్లి మరణించింది. దాదాపు అనాథగానే ఎదిగిన ఎడ్గార్, సైన్యంలో చేరి కొద్దికాలం పనిచేసే సమయంలోనే అజ్ఞాత నామంతో తొలి కవితా సంకలనం Tamerlane and Other Poems (1827) ను ప్రచురించాడు.

ప్రపంచ సాహిత్యాన్ని తన రచనలచేత విస్తృతంగా ప్రభావితం చేసిన ఎడ్గార్ The Raven (1845) పేరిట రాసిన కవిత సాహితీవేత్తలందర్నీ ఆకర్షించింది. ఆ తర్వాత ఆయన The City in the Sea (1831), A dream within a Dream (1849), ElDorado (1849) వంటి ఎన్నో కవితలను, మరెన్నో కథలను రాశాడు.

40 ఏండ్లు మాత్రమే జీవించిన ఎడ్గార్ స్మృతిలో Mystery Writers of America సంస్థ ఏటా మిస్టరీ కథలకిచ్చే అత్యుత్తమ పురస్కారాన్ని 'Edgar Award' గా ఆయన పేరిటనే ప్రదానం చేస్తున్నది.

ఇక ఈ 'A Valentine' కవిత ప్రయోగపరంగా ఒక విశిష్టమైన కవిత. తను ఎంతగానో ఇష్టపడిన Frances Sargent Osgood అనే స్త్రీ కోసం, ఆమె పేరులోని అక్షరాలనే నర్మగర్భంగా ఉపయోగిస్తూ ఈ కవితను రాశాడు. కవితా రచనలో కూడా Mystery style ని అద్దిన కవితగా ఇది ప్రపంచ ప్రసిద్ధం!

## A VALENTINE

***Edgar Allan Poe***

For her this rhyme is penned, whose luminous eyes,
Brightly expressive as the twins of Loeda,
Shall find her own sweet name, that, nestling lies
Upon the page, enwrapped from every reader.
Search narrowly the lines!—they hold a treasure
Divine—a talisman—an amulet
That must be worn at heart. Search well the measure—
The words—the syllables! Do not forget
The trivialest point, or you may lose your labor!
And yet there is in this no Gordian knot

Which one might not undo without a sabre,
If one could merely comprehend the plot.
Enwritten upon the leaf where now are peering
Eyes scintillating soul, there lie perdus
Three eloquent words oft uttered in the hearing
Of poets, by poets—as the name is a poet's, too.
Its letters, although naturally lying
Like the knight Pinto—Mendez Ferdinando—
Still form a synonym for Truth—Cease trying!
You will not read the riddle,
though you do the best you can do.

29

## ఒకానొక వాలెంటైన్!

ఆమె కోసమే నేను
ఈ కవితను రాశాను
ఎవరి ప్రకాశవంతమైన నయనాలు
Leda స్త్రీకు పురాణాలలో స్పార్టా మహారాణి.
మంచులాంటి తెల్లని దేహ సౌందర్యానికి,
అందమైన నల్లని నిగారింపు కురులకు
ఆమె ప్రసిద్ధి  మహారాణి కవల పిల్లల్లా
శోభాయమానంగా అభివ్యక్తం అవుతాయో
ఎవరి మధురనామ స్మరణలో
తమను తాము కనుక్కుంటాయో
ఆమె గురించి రాశాను!
గూడు కట్టుకుంటున్న అసత్యాలెన్నో
పేజీ మీద అల్లుకుపోతూ
ప్రతి పాఠకుని మస్తిష్కాన్ని చుట్టేస్తాయి
వాక్యాలను నిశితంగా అన్వేషిస్తాయి!
వాటిని దివ్యంగా, మంత్రాక్షరిగా, రక్షరేకుగా మలిచి
ఒక పవిత్ర నిధిలా నిక్షిప్తం చేసి
గుండెలపై ధరించాలి
అవి నీ మనోగతాన్ని వెల్లడి చేయాలి!

సరిగ్గా అన్వేషించు
పదాలు - వర్ణాలే
ఇక మనకున్న కొలమానాలు!
ఏ చిన్న అంశాన్నీ విస్మరించకు
లేకపోతే నీ శ్రమ అంతా వృథా అవుతుంది
ఇదేమీ... విప్పలేనంత సంక్లిష్టమైన ముడి కాదు
ఈ మోహ రహస్యాన్ని
సరిగా అర్థం చేసుకోవడానికి
దీన్ని ఛేదించడానికి
మహాకరవాలమేదీ అక్కర్లేదు
తాళపత్రంపై రాసి, జంటకళ్ళతో,
మిరుమిట్లు గొలిపే ఆత్మతో వెతికినా
అదంతా కేవలం వృథా ప్రయాసే!

కవుల సమక్షంలో
కవుల చేత చెప్పాల్సిన పేరు కూడా కవిదే...
కనుక ఆ మూడు మార్మిక పదాలను
నేను ఇక ఉచ్చరిస్తాను
దానిలోని అక్షరాలు
అత్యంత సహజంగా కనిపిస్తాయి
యోధుడు Pinto- Mendez Ferdinando 1509–1583 మధ్య జీవించిన
పోర్చుగీసు నావికుడు.
చరిత్రకారుడు. ఆయన యాత్రానుభవాన్ని 1614 లో
pilgrimage పేరిట గ్రంథ సంస్థ అయ్యాయి
యాత్రా కథనం లాగా..
ఇన్ని చేసి
ఒక మహా సత్యానికి పర్యాయపదాన్ని
రూపొందిస్తూ – కనుక్కుంటూ
ఆ ప్రయత్నంలో విఫలమై చేతులెత్తేస్తాను!

చివరికి నీ సర్వశక్తులూ ఒడ్డి
ఏకాగ్రచిత్తంతో సమాలోచించినా
ఎప్పటికీ నువ్వు.. ఈ పొడుపు కథను విప్పలేవు!

(11 ఫిబ్రవరి 2019)

***



# AUDRE LORDE

UNITED STATES



# ఆడ్రి లార్డ్

**(1934 ఫిబ్రవరి 18 – 1992 నవంబర్ 17)**

తనని తాను లెస్బియన్‌గా, తల్లిగా, యోధురాలిగా, కవయిత్రిగా ప్రకటించుకున్న అమెరికన్ నల్లజాతి పౌర హక్కుల కార్యకర్త ఆడ్రి గెరాల్డిన్ లార్డ్!

వెస్టిండీస్ దేశాల నుంచి వలస వచ్చి అమెరికాలో స్థిరపడిన కుటుంబంలో జన్మించిన ఆమె. తన బాల్యంలో భావ వ్యక్తీకరణ విషయంలో చాలా తడబడేది. దాన్ని అధిగమించడానికి ఆమె, ఇంగ్లీష్ కవిత్వాన్ని బాగా చదివి బట్టీ పట్టడమే కాక, సందర్భానుసారంగా వివిధ కవితల పంక్తులనే తన మాటలుగా చెప్పేది.

తన 12వ ఏటనే కవిత్వాన్ని రాయడం ఆరంభించిన ఆడ్రి, ప్రఖ్యాత Seventeen మ్యాగజైన్‌లో తన తొలి కవితను ప్రచురించింది. ఆ తర్వాత ఆమె The first Cities (1968) తో మొదలుపెట్టి, Cables to Rage (1970), From A Land Where Other People Live (1972), Coad (1976), Between Ourselves (1976), Handing Fire (1978), The Black Unicorn (1978) వంటి ఎన్నో కావ్యాలతో అమెరికన్ నల్లజాతి సాహిత్యంలో తనదైన ముద్రను వేసింది.

తన సైద్ధాంతిక నిబద్ధతకు జీవితాంతం కట్టుబడిన ఆడ్రి, లెస్బియన్ హక్కులకోసం వారి సమానస్థాయి కోసం పోరాడడమే గాక, వారి వాణిని వినిపించడానికి, వారి ప్రత్యేక జీవితాన్ని ఆస్వాదించడానికి తగిన సంస్థలను కూడా స్థాపించింది.

ఆమె అభిమానులు, లెస్బియన్ కవిత్వాన్ని రాసిన వారి కోసం ఓ విశిష్ట పురస్కారాన్ని Audre Lorde Award పేరిట ఏర్పాటు చేసి 2001 నుంచి ప్రదానం చేస్తున్నారు!

## HANGING FIRE

***Audre Lorde***

I am fourteen
and my skin has betrayed me
the boy I cannot live without
still sucks his thumb in secret
how come my knees are
always so ashy
what if I die
before morning
and momma's in the bedroom
with the door closed.

I have to learn how to dance
in time for the next party
my room is too small for me
suppose I die before graduation
they will sing sad melodies
but finally
tell the truth about me
There is nothing I want to do
and too much
that has to be done
and momma's in the bedroom
with the door closed.

Nobody even stops to think
about my side of it
I should have been on Math Team
my marks were better than his
why do I have to be
the one
wearing braces
I have nothing to wear tomorrow
will I live long enough to grow up
and momma's in the bedroom
with the door closed.

30

## అగ్ని దహిత!

నాకు పద్నాలుగేండ్లు
నా చర్మం నన్ను వంచన చేసింది
ఎవరి రహితంగా నేను జీవించలేనో
ఆ పిల్లగాడు
ఇప్పటికీ రహస్యంగానే
తన బొటనవేలును
నోట్లో పెట్టుకొని చీకుతుంటాడు
ఎల్లప్పుడూ నా మోకాళ్లు
ఎందుకనో
బూడిద కొట్టుకుపోయే ఉంటున్నాయి.
అవునూ, వేకువకు ముందే
నేను మరణిస్తే ఏమవుతుంది?
అయితే, ఇప్పుడు అమ్మ నిద్రలో వుంది కదా
బెడ్‌రూమ్ తలుపులు మూసుకొని..

రేపటి వేడుక కోసం సకాలంలోనే
నేను నాట్యం నేర్చుకోవాల్సి ఉంది
నాకేమో ఈ గది చాలా ఇరుకుగా అనిపిస్తోంది
ఒకవేళ, గ్రాడ్యుయేషన్ పూర్తికావడానికి ముందే
నేను మరణిస్తే
వాళ్లంతా బృంద విషాదగీతాలను ఆలాపిస్తారు
కానీ అంతిమంగా
నా గురించి సత్యాన్ని మాత్రం నువ్వు చెప్పు
నేను చేయదల్చుకున్నదేదీ ఇక్కడ లేదు
కానీ చేయాల్సింది మాత్రం ఎంతో, ఎక్కడో ఉంది
అయితే, అమ్మ నిద్రపోతూనే ఉంది కదా
బెడ్‌రూమ్ తలుపులు మూసుకొని..

నా పరంగా నేను ఆలోచించడాన్ని
నన్నెవరూ ఆపలేరు
నిజానికి నేను గణితం గుంపులో ఉండాల్సినదాన్ని,
అతనికన్నా నా మార్కులే ఎక్కువ

అలాంటప్పుడు
నేను రక్షకాలు ధరించిన దాన్నె
ఎందుకుండాలి.
రేపటికి
నేను ధరించదగినవేవీ నాకు లేవు
అలాంటప్పుడు, నేను కలకాలం జీవించాల్సింది
కేవలం ఎదుగడానికేనా?
అయితే, అమ్మ మాత్రం ఇంకా నిద్రిస్తూనే ఉంది
బెడ్‌రూమ్ తలుపులు మూసుకుని...

(18 ఫిబ్రవరి 2019)

***



BORIS PASTERNAK

RUSSIA

బోరిస్ పాస్టర్‌నాక్



# బోరిస్ పాస్టర్‌నాక్

**(1890 ఫిబ్రవరి 10 – 1960 మే 30)**

ఆధునిక రష్యన్ సాహితీ ప్రస్థానంలో అగ్రస్థానంలో నిలిచే కవి, రచయిత, అనువాదకుడు బోరిస్ లియోనిడోవిచ్ పాస్టర్‌నాక్! ఆయన తండ్రి మాస్కో నగరంలో చిత్రకారుడు. తల్లి పియానోలో ప్రసిద్ధ విద్వాంసురాలు. తల్లి ప్రభావంతో 14వ యేటనుంచి దాదాపు అరేండ్లు సంగీతాన్ని నేర్చుకున్నాడు. ఆ తర్వాత సాహిత్యంలోనే తన జీవన సాఫల్యం అని తెలుసుకున్నాడు. తన తొలి కావ్యం My Sister Life తోనే నాటి రష్యన్ సాహితీలోకాన్ని ఎంతగానో ఆకర్షించాడు.

గెయిథే, షేక్స్పియర్ వంటి ప్రముఖుల రచనలను రష్యన్ భాషలో అనువదించి ప్రపంచ సాహిత్యాన్ని రష్యన్లకు పరిచయం చేసిన బోరిస్, విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ కవితలు కొన్నింటిని కూడా అనువదించాడు. ఆయన రాసిన ఒకే ఒక్క నవల Doctor Zhivago (1857) ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనాన్ని సృష్టించింది. ఆ తర్వాత అదే పేరుతో హాలీవుడ్‌లో సినిమాగా కూడా తెరకెక్కింది. 1905 నాటి రష్యా విప్లవానికి, రెండో ప్రపంచ యుద్ధానికి మధ్యకాలంలోని రష్యన్ దేశ పరిణామాలను, కమ్యూనిస్టుల పాలనలోని నేతల తీరును, ప్రజల్లోని నైరాశ్యాన్ని, కమ్యూనిస్ట్ స్వర్గంలోని చీకటి కోణాలను ఈ నవల ప్రపంచానికి వెల్లడించింది.

ఆ సమయంలోనే 1953 సంవత్సరపు నోబెల్ బహుమతిని ప్రకటించడం, క్యాపిటలిస్ట్ సామ్రాజ్యవాదపు చర్యగా భావించిన రష్యన్ ప్రభుత్వం బోరిస్‌పై ఆంక్షలను ఆగ్రహాన్ని ప్రకటించింది. వారికి తలొగ్గిన బోరిస్ నోబెల్ బహుమతిని తిరస్కరించాడు.

మరణించే వరకూ కూడా నిరంతర నిఘాలోనే జీవితాన్ని గడిపిన బోరిస్, చివరిదాకా ప్రజాస్వామ్య స్వేచ్ఛా భావనలను ఇష్టపడి, వాటికోసం తపనపడ్డాడు.

## A DREAM

***Boris Pasternak***

I dreamt of autumn in the window's twilight,
And you, a tipsy jesters' throng amidst. '
And like a falcon, having stooped to slaughter,
My heart returned to settle on your wrist.

But time went on, grew old and deaf. Like thawing
Soft ice old silk decayed on easy chairs.
A bloated sunset from the garden painted
The glass with bloody red September tears.

But time grew old and deaf. And you, the loud one,
Quite suddenly were still. This broke a spell.
The dreaming ceased at once, as though in answer
To an abruptly silenced bell.

And I awakened. Dismal as the autumn
The dawn was dark. A stronger wind arose
To chase the racing birchtrees on the skyline,
As from a running cart the streams of straws.

31

## ఓ స్వప్నం!

నేనో కల కన్నాను
కిటికీలోంచి దూకుతున్న సంజె కిరణాలలో
జ్ఞాపకాలను రాల్చుతున్న శిశిరాన్ని!
నేను ఓ కల కన్నాను –
నిన్ను, తాగి మత్తెక్కిన విదూషకుడిని
ఫాల్కన్ మెడను బిగించి
కోయడానికి సిద్ధమైన నీ చేయిని...
ఆ క్షణమే నా హృదయ పక్షి తిరిగొచ్చి
నీ చేయి మణికట్టు మీద వాలింది!

కాలం గడిచింది, పెద్దవాణ్ణయ్యాను.
దాంతోపాటు చెవిటితనం కూడా వచ్చింది
నున్నని మంచు కరిగినట్టుగా
కుర్చీలపై అలంకరించిన పాతపట్టు వస్త్రం చివికి చిరిగినట్టుగా
తోట నుంచి ఉబికి వచ్చిన సూర్యాస్తమయం
అరుణ సెప్టెంబర్ రక్తాశ్రువులతో
అద్దాలకు రంగులు పూసింది!

ఈసారి కాలమే  వయసు మళ్లింది
వినికిడితనం కోల్పోయింది
ప్రతిదానికి బిగ్గరగా అరిచే నువ్వేమో
హఠాత్తుగా పూర్తిగా నిశ్శబ్దమైపోయావు
ఈ నీరవ అశ్శబ్ద ప్రశాంతత
నాలోని నిమగ్నతను మంత్రముగ్ధతను భగ్నం చేసింది
అర్థంతరంగా ఆగిన ఘంటానాదం
స్తబ్దతనే సమాధానంగా అందించింది!

ఇప్పుడు నేను మేల్కొన్నాను
శిశిరంలా నిర్లిప్తంగా
వేకువ కూడా చిక్కగా చీకటిగా ఉంది
గడ్డిపోచల ప్రవాహంపై
పరుగెడుతున్న బండి ఉరవడి నుంచి మొదలై
ఆకాశరేఖను అందుకోవడానికి
ఉరకలేస్తున్న చెట్లను వెంటాడుతూ
ఓ బలమైన ఈదురుగాలి ఊర్ధ్వంగా ఎగిసింది!!

(25 ఫిబ్రవరి 2019)

***



# MAYA ANGELOU

UNITED STATES



# మాయా ఏంజెలో

**(1928 ఏప్రిల్ 4 – 2014 మే 28)**

ఎనిమిదవ ఏటనే లైంగిక దాడికి గురై ఆ తర్వాత ఎన్నో ఏండ్లు మౌనంగా ఉండి, తన జీవితాన్ని మళ్లీ తానే నిర్మించుకున్న అమెరికన్ కవి, రచయిత్రి, జర్నలిస్ట్, పౌరహక్కుల నేత, నటి, సినీ దర్శకురాలు – మాయా ఏంజెలో.

సెయింట్ లూయిస్ ప్రాంతంలో జన్మించిన మాయా అసలు పేరు మార్గరెట్ అనీ జాన్సన్! తన 12వ ఏటనే తల్లితో పాటు శాన్‌ఫ్రాన్సిస్కో నగరానికి వలసవెళ్ళి, అక్కడ హోటల్ వెయిటర్‌గా, వేశ్యగా, వంటగత్తెగా, బార్ డాన్సర్‌గా వివిధ రకాల పనులు చేసింది. బార్ డాన్సర్‌గా ఉన్నప్పుడు ఆమె మారుపేరైన మాయా ఏంజెలోనే ఆ తర్వాత ఆమె పేరుగా స్థిరపడిపోయింది. నాటకాలలో నటిగా యూరప్, ఆఫ్రికాలలో పర్యటించిన ఆమె, ఈజిప్ట్, ఘనా దేశాలలో పత్రికా జర్నలిస్ట్‌గా కూడా పనిచేసింది.

Alex Haley రాసిన Roots నవల ఆధారంగా 1977లో తీసిన టీవీ సీరియల్‌లో, మరెన్నో టీవీ కార్యక్రమాల్లో నటించిన మాయా, అమెరికాలో ఆఫ్రికన్ జీవన సాంస్కృతిక విశిష్టతను వ్యాప్తి చేయటంలో గణనీయ కృషి చేసింది. Down in the Delta (1998) సినిమాతో దర్శకురాలిగా కూడా తన ప్రతిభను నిరూపించుకున్నది.

బాల్యంనాటి తన విషాద అనుభవాలను I know why the Caged Bird Sings (1969) పేరుతో తన స్వీయ చరిత్రగా రాసింది. ఇది పెద్ద సంచలనం సృష్టించడంతో, ఆ తర్వాత ఆమె తన జీవితంలో జరిగిన అన్ని సంఘటనలకు అక్షర రూపమిస్తూ Gather Together in My Name (1974), The Heart of a Woman (1981), All God's Children Need Travelling Shoes (1986) వంటి ఎన్నో స్వీయ చరిత్రలను ప్రచురించింది.

అలాగే కవయిత్రిగా ఆమె రాసిన ప్రతీ కవితా ఓ స్టేట్‌మెంట్‌లానే నిలిచిపోయిందని చెప్పాలి. Still I Rise (1978), Now Sheba Sings the Song (1987), I shall Not be Moved (1990) వంటి కావ్యాలు ఆమె ధిక్కార స్వరానికి, స్త్రీగా, నల్లజాతీయురాలిగా ఆమె ఆక్రోశానికి, ఆగ్రహానికి ఆనవాళ్లు!

## WOMAN WORK

*Maya Angelou*

I've got the children to tend
The clothes to mend
The floor to mop
The food to shop
Then the chicken to fry
The baby to dry
I got company to feed
The garden to weed
I've got shirts to press
The tots to dress

The can to be cut
I gotta clean up this hut
Then see about the sick
And the cotton to pick.

Shine on me, sunshine
Rain on me, rain
Fall softly, dewdrops
And cool my brow again.

Storm, blow me from here
With your fiercest wind
Let me float across the sky
'Til I can rest again.

Fall gently, snowflakes
Cover me with white
Cold icy kisses and
Let me rest tonight.

Sun, rain, curving sky
Mountain, oceans, leaf and stone
Star shine, moon glow
You're all that I can call my own.

32

## ఆడాళ్ల పని!

తూరుపు కిరణాలతో పాటే
నేను పిల్లల్ని లాలించాలి
బట్టల్ని ఉతికి, ఆరేసి, మడతెయ్యాలి
మరకలేవీ లేకుండా నేలను తుడవాలి
ఆహార సామాగ్రిని దుకాణం నుండి తేవాలి
ఆ తర్వాత కోడి కూరకు వేపుడు పెట్టాలి.
మూత్రం పోసుకున్న చిన్నారిబిడ్డకు స్నానం చేయించాలి
ఉగ్గు తినిపించడంలోనే నా కాలమంతా ఆవిరి అవుతుంది
అంతేనా...
ఇంకా కలుపు తీయాల్సిన తోట ఒకటుంది
ఇస్త్రీ చెయ్యాల్సిన అంగీలున్నాయి
బట్టలు తొడగాల్సిన పిల్లలు
కత్తిరించాల్సిన పొదలు ఉన్నాయి.

ఇంకా... ఈ కుటీరాన్ని మొత్తం బూజు దులపాలి
గది గదినీ శుభ్రం చెయ్యాలి
మంచాన పడి ఉన్న
నా వాళ్ళ ఆలనా పాలనా చూసుకోవాలి
ఇన్ని చేసిన తర్వాత కూడా
పొలానికెళ్లి పత్తిని ఏరుకోవాలి...

సూర్యరశ్మి నా మీద ప్రసరించనీ
జోరు వర్షం నా మీద కురవనీ
మంచు బిందువులు సున్నితంగా కారనీ
నా నుదురును మళ్లీ చల్ల బరచనీ..

ఓ విరుచుకు పడ్డ తుఫానూ..!
నీ భీకరమైన గాలులతో
నన్ను ఈచోటు నుండి దూరంగా విసిరెయ్యి
ఆకాశంలోకి ఎగిరి తేలిపోయేలా..
కనీసం, అప్పుడైనా నాకు విశ్రాంతి దొరుకుతుందేమో!

సుతారంగా కురుస్తున్న హిమ వర్షమా..!
నన్ను నీ తెల్లని మంచుతో కప్పెయ్యి

చల్లని ముద్దులతో గడ్డకట్టి పోయేలా..
కనీసం, ఈ రాత్రి అయినా నాకు విరామం లభిస్తుందేమో..!

ఇక నాకు మిగిలేదల్లా
సూర్యుడు, వర్షం, వంగిపోయిన ఆకాశం..
పర్వతాలు, సముద్రాలు, పచ్చని ఆకులు, కఠిన శిలలు
తారల తళుకు, వెన్నెల వెలుగు..
నేను...
అంతేనా..!

(4 మార్చి 2019)

***



# GIORGOS SEFERIS

UNITED STATES



# జార్గోస్ సెఫెరిస్

**(1900 మార్చి 13 – 1971 సెప్టెంబర్ 20)**

ఆసియా మైనర్ (ప్రస్తుత టర్కీ)లోని Smyrna నగరంలో జన్మించి, ఏథెన్స్‌లోని ప్రఖ్యాత జిమ్నాజియంలో విద్యను అభ్యసించి, 1918లో తన కుటుంబంతో పాటుగా ప్యారిస్‌కు వలస వెళ్లి అక్కడే న్యాయశాస్త్ర విద్యార్థిగా ఉన్నప్పుడు సాహిత్యం పట్ల ఆసక్తి పెరిగి, ఆ తర్వాత 1963లో నోబెల్ సాహిత్య బహుమతిని సాధించేంతంగా సాహితీ కృషి చేసిన గ్రీకు కవి దిగ్గజం జార్గోస్ సిఫిరియాడిస్!

గ్రీకు దేశపు విదేశీ వ్యవహారాల ప్రతినిధిగా, దౌత్యవేత్తగా, రాయబారిగా సుదీర్ఘకాలం ఇంగ్లాండ్ (1931–34), అల్బేనియా (1936–39), అంకారా (1948–50), లండన్ (1951–53), యునైటెడ్ కింగ్‌డమ్ (1957–61) వంటి వివిధ ప్రపంచ నగరాలు, దేశాల్లో పనిచేసిన అనుభవం, ఆయన సాహితీ సృష్టికి ఎంతగానో తోడ్పడింది.

రెండో ప్రపంచ యుద్ధకాలంలో మాతృదేశం గ్రీస్‌నుండి పారిపోయి ఈజిప్ట్, దక్షిణాఫ్రికా, ఇటలీలలో గడిపినప్పటి ప్రవాసపు అనుభవాలు, విస్తృత ప్రపంచ పర్యటనలు ఆయన కవిత్వంలో ఎవరూ చూడని లోతుల ఆవిష్కరణకు కారణ మయ్యాయి. గ్రీకు ఇతిహాసాలైన ఇలియడ్, ఒడిస్సీలచే తీవ్రంగా ప్రభావితమైన జార్గోస్ తన కవిత్వంలో వాటి తాలూకు ప్రాచీనతతో పాటు, అత్యాధునిక ప్రపంచపు పరాయీకరణను, మానవీయ విధ్వంసాన్ని ప్రతిభావంతమైన ప్రతీకలతో ప్రదర్శించారు.

Strophe (1930), The Cistern (1932), Mythistorema (1935), Book of Exercises (1940), Thrush (1947), Log Book I, II, III, Three Secret Poems (1966) వంటి కావ్యాలను ప్రచురించిన జార్గోస్ TS Eliot - The Waste Land వంటి కావ్యాలను కూడా గ్రీకులోకి అనువదించాడు.

2004 ఏథెన్స్ ఒలింపిక్స్‌లో జార్గోస్ రాసిన కవితా పంక్తులను పాటగా కంపోజ్ చేసి వాడుకోవటం విశేషం!

**INTERVAL OF JOY**

*George Seferis*

Translated by *Kimon Friat*

We were happy all that morning
God how happy.
First the stones the leaves and the flowers shone
and then the sun
a huge sun all thorns but so very high in the heavens.
A Nymph was gathering our cares and hanging them on the trees
a forest of Judas trees.
Cupids and satyrs were singing and playing
and rosy limbs could be glimpsed amid black laurel
the flesh of young children.

We were happy all that morning;
the abyss was a closed well
on which the tender foot of a young faun stamped
do you remember its laughter: how happy we were!
And then clouds rain and the damp earth;
you stopped laughing when you reclined in the hut,
and opened your large eyes and gazed
on the archangel wielding a fiery sword

'I cannot explain it, ' you said, 'I cannot explain it, '

I find people impossible to understand
however much they may play with colors
they are all black.

33

## ఆనందానికి ఓ విరామం!

ఆనాటి ఉషోదయ సమయాన
మనం ఎంతో ఆనందంగా ఉన్నాం!
దేవుడా! మహదానందం కదా అది!
మొదట...
రాళ్లు, ఆకులు, పువ్వులు మిరుమిట్లు గొలిపాయి
ఆ తర్వాత సూర్యుడు కూడా
చుట్టూ ముళ్ళ కిరణాలతో
ఎక్కడో స్వర్గంలోని సమున్నత ఎత్తుల్లో
జ్వాలా దీపాలను వెలిగించాడు
ఓ అజ్ఞాత వన దేవత ఎవరో
మన అనురాగాలన్నిటినీ మూటగట్టి
జుదా చెట్ల వనంలో...
కొమ్మలకు వేళ్లాడదీసింది.

Cupid[1] లు, Satyr[2] లు
ఆనంద పరవశులై ఆడుతూ పాడుతూ ఉన్నారు
యవ్వన ప్రాయపు పిల్లల శరీరాలు
గాయాలతో ఎర్రబారిన మోచేతులు, మోకాళ్లు
గుబురు పొదల మాటున
తటిల్లున మెరుస్తున్నాయి
అయినా, ఆ ఉదయ సమయమంతా
మనం ఎంతో సంబరంగా ఉన్నాం!

అక్కడ కనిపిస్తున్న అగాథం ఓ మూతపడ్డ బావి
దానిమీద Faun[3] లేలేత పాదముద్రలు
ఇంకా చెరిగి పోలేదు
దాని నవ్వు నీకు గుర్తుందా?
అప్పుడు ఎంత సంతోషంగా ఉన్నాం మనం?

సరిగ్గా అప్పుడే...
మబ్బులు వర్షించాయి
నేలని చిత్తడి చేశాయి

గుడిసెలోకి వంగి వెళ్తూ
అర్ధాంతరంగా నువ్వు నవ్వును ఆపుకున్నావు
నీ విశాల నయనాలను విప్పార్చి తదేకంగా చూశావు
బీభత్స ఖడ్గాన్ని ధరించిన ఓ మహా దేవత
మహోద్ధృతంగా దర్శనమిచ్చింది.

అప్పుడు నువ్వన్నావ్
దీన్ని నేను చెప్పలేను
ఈ స్థితిని నేను వర్ణించలేనని,
ఈ విశ్వసంచారంలో
అర్థం చేసుకోవటానికి వీలుకాని మనుషులు
ఎందరో నాకు ఎదురయ్యారు
ఐనా,
వాళ్లు ఎన్ని రంగులతో క్రీడించినా
మరెన్ని వర్ణాలను పులుముకున్నా
వాళ్లందరి అసలు రంగు మాత్రం నలుపే
వాళ్లందరి అసలు స్వరం మాత్రం మట్టి పిలుపే..!

(4 మార్చి 2019)

***

1. Cupid – గ్రీకు పురాణాలలో ప్రస్తావనకు వచ్చే శృంగార దేవుడు భుజాలపై రెక్కలు. చేతుల్లో ధనుస్సు ధరించి మానవులలో ప్రేమభావనలకు కారణమయ్యే దేవుడు.
2. Satyr – రోమనుల శృంగార దేవుడు
3. Faun – రోమన్ పురాణాలలో కనిపించే మేష మానవుడు.



# BEN OKRI

NIGERIA



# బెన్ ఓక్రి

**(1959)**

Our future is greater than our past.. అనే వాక్యంతో నైజీరియా దేశానికి సాహిత్యరంగంలో అంతర్జాతీయ ఖ్యాతి రావటానికి కారణమైన మహా రచయిత, కవి బెన్ ఓక్రి! సాహితీ అభివ్యక్తికి Surrealism హంగులను, Magic Realism రంగులను అద్ది, కవిత్వాన్ని విశ్వజనీనం చేసిన సృజనకారుడు బెన్!

ఆఫ్రికన్ స్థానిక జాతీయ సంస్కృతుల విధ్వంసాన్ని, యూరప్ దేశాల వలసవాద దోపిడీని, నైజీరియా దేశ రాజకీయాల్లోని అవినీతిని, ఆధునికానంతర కాలపు మానవ సంక్షోభాలను తన రచనలలో అత్యంత ప్రతిభావంతంగా ప్రతిఫలింపజేయటమే కాక, నైజీరియా ప్రజల ఆకాంక్షలను విశ్వయవనిక మీద ప్రతిబింబించడంలో కృతకృత్యుడయ్యాడు.

నైజీరియాలోని మిన్నా నగరంలో జన్మించిన బెన్, తన 2వ ఏటనే తల్లిదండ్రులతో పాటు లండన్ వెళ్లి కొన్నాళ్ల తర్వాత తిరిగి నైజీరియా వచ్చాడు. మొదట్లో Physicist కావాలన్న కోరిక ప్రగాఢంగా ఉన్నప్పటికీ, ఆ కోర్స్‌లో సీట్ రాకపోవడంతో సాహిత్యం వైపు మళ్ళాడు. దేశ రాజకీయాలు, ప్రభుత్వ వైఖరులపై తీవ్ర విమర్శలతో కథలు, రచనలు చేయటంతో బెన్ పేరును ప్రభుత్వం Death List లో పెట్టింది. దాంతో 1978లో నైజీరియా నుంచి London వెళ్ళి అక్కడ తులనాత్మక సాహిత్యం చదివాడు. ఆ సమయంలో నైజీరియా ప్రభుత్వం ఉపకార వేతనం నిలిపివేయడంతో London, Park లలో చదువును పూర్తి చేశాడు.

తన రచనా ప్రస్థానాన్ని మొదట నవలతో ప్రారంభించి Flowers and Shadows (1980), The Landscapes Within (1981), Songs of Enchantment (1993), Infinite Riches (1998), Dangerous Love (1996) వంటి నవలలు రాశాడు. Incidents at the Shine (1986), Stars of the New Curfew (1988) పేరుతో కథా సంకలనాలను ప్రచురించాడు. An African Elegy (1992), Mental Fight (1999) అనే దీర్ఘకవితలను కూడా రాశాడు.

1991లో బెన్ తాను రాసిన The Famished Road నవలకు ప్రఖ్యాత Booker Prize గెలుచుకోవడమే గాక, ఆ పురస్కారాన్ని సాధించిన అతి పిన్న వయస్కుడిగా (అప్పటికి అతని వయస్సు కేవలం 32 ఏండ్లే) రికార్డ్ సృష్టించాడు.

## AFRICAN ELEGY
***Ben Okri***

We are the miracles that God made
To taste the bitter fruit of Time.
We are precious.
And one day our suffering
Will turn into the wonders of the earth.

There are things that burn me now
Which turn golden when I am happy.
Do you see the mystery of our pain?
That we bear poverty
And are able to sing and dream sweet things

And that we never curse the air when it is warm
Or the fruit when it tastes so good
Or the lights that bounce gently on the waters?
We bless things even in our pain.
We bless them in silence.

That is why our music is so sweet.
It makes the air remember.
There are secret miracles at work
That only Time will bring forth.
I too have heard the dead singing.

And they tell me that
This life is good
They tell me to live it gently
With fire, and always with hope.
There is wonder here

And there is surprise
In everything the unseen moves.
The ocean is full of songs.
The sky is not an enemy.
Destiny is our friend.

34

## ఒకానొక ఆఫ్రికన్ స్మృతి గీతం!

కాల ఫల రుచి అత్యంత చేదు
దాన్ని ఆస్వాదించడానికి
దేవుడు సృష్టించిన అద్భుతాలం మనం
మనం అమూల్యం
ఏదో ఒకరోజు మన ఈ దుఃఖ గాథలన్నీ
ఈ భూమిపై వింతలుగా మిగిలిపోతాయి.

నన్ను దహించే కొన్ని ప్రశ్నలు
ఇప్పుడు నా ముందున్నాయి
నా సంతోషంలో
అవి స్వర్ణమయమై వెలుగుతాయి
మన వేదనా రహస్యాన్ని నువ్వెప్పుడైనా చూసావా?
ఒకవైపు దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నాం
మరోవైపు మధురోహలతో స్వప్నిస్తూ, పాడుతూ ఉంటాము!

వీచే పవనాలు వేడెక్కి
ఊపిరి పీల్చుకోవడం సైతం దుర్లభమైనప్పుడు
మనం గాలిని నిందించలేదు!
పండ్ల తీయని రుచులతో
మనం తృప్తి చెందినప్పుడు,
నీటి అలలపై సున్నితంగా
కాంతికిరణాలు ప్రతిఫలిస్తున్నప్పుడు కూడా
మనం ఎవ్వరినీ శపించలేదు!
మన బాధల్లో సైతం... అందరినీ ఆశీర్వదించాం
మౌనంగానే అయినా... అందరూ బాగుండాలని దీవించాం!
అందుకే, మన సంగీతం అంత మధురంగా ఉంది
మోసుకొచ్చే గాలులు కూడా జ్ఞాపకం పెట్టుకునేంతగా...

అన్నట్టు, ఆచరణలోనే కదా...
ఎన్నెన్నో రహస్య వింతలను
కాలం తోసుకొని ముందుకు తెస్తుంది
నమ్మవేమో కానీ...
మృతులు సైతం పాటలు పాడటాన్ని
నేను కూడా విన్నాను!

ఇదంతా చూసినందుకో ఏమో
నాతో వాళ్లన్నారు
కొంచెం అగ్నితో, నిత్యాశతో.. ఈ జీవితం బాగుందని
దీన్ని అనునయంగా జీవించాలని
ఇలా బతుకడంలోనే ఓ విచిత్రం ఉందని!

ఇక్కడే ఓ అమితాశ్చర్యం కూడా ఉంది
ప్రతీ అంశంలో
అదృశ్యమైనదేదో లీలగా కదలాడుతూ ఉంటుంది.
ఈ సముద్రం నిండా పాటలూ, సంగీతాలే పర్చుకుంటాయి!
ఇక, విధినే మన ఆత్మీయ నేస్తంగా ఎంచుకున్నాం
అప్పుడు, ఆకాశం మనకు శత్రువు కాదు కదా!!

(18 మార్చి 2019)

***


HOMERO ARIDJIS
MEXICO



# ఒమేరో ఆరిడ్జిస్

**(6 ఏప్రిల్ 1940)**

మెక్సికో దేశ జీవితాన్ని, ప్రజల ఆకాంక్షలను, సాంస్కృతిక పరిణామాలను తన రచనలలో ప్రతిబింబించి, మెక్సికో దేశపు మరో కోణాన్ని ప్రపంచానికి సాక్షాత్కరింప చేసిన కవి, నవలా రచయిత, జర్నలిస్ట్, పర్యావరణ కార్యకర్త, దౌత్యవేత్త– ఒమేరో ఆరిడ్జిస్!

తండ్రి గ్రీక్, తల్లి మెక్సికన్ కావడం వల్ల, ఒమేరో కు చిన్ననాటి నుండే విశాల ప్రాపంచిక దృక్పథం అలవడింది. ఆయనలోని నిరంతర అధ్యయనశీలత, ఆయన కవిత్వంలో తాత్విక ప్రాతిపదికను రూపొందించింది.

కవి నిత్య క్రియాశీలిగా ఉండాలని నమ్మిన ఆయన ఎన్నో ప్రజా హక్కుల చైతన్య ఉద్యమాలకు అంకురార్పణ చేశారు. మెక్సికోలో, లాటిన్ అమెరికాలో పర్యావరణ విధ్వంసాన్ని వ్యతిరేకిస్తూ Gabriela Garcia Marquez వంటి రచయితలూ, మేధావులతో కలిసి Group of 100 పేరుతో ఒక సంఘాన్ని స్థాపించాడు. ఎన్నెన్నో విశ్వ విద్యాలయాలలో విజిటింగ్ ప్రొఫెసర్ గా పాఠాలు చెప్పిన ఒమేరో, Netherlands, Switzerland, UNESCO లలో మెక్సికో దేశ రాయబారిగా పనిచేశాడు.

మెక్సికోలో 1981లో, 1982లో, 1987లో International Poetry Festivals ను నిర్వహించి, అంతర్జాతీయ కవితోత్సవాలకు బలమైన పునాదులు ఏర్పరిచారు. ప్రఖ్యాత అంతర్జాతీయ రచయితల సంఘం PEN International కు 1997 నుండి 2003 వరకు అధ్యక్షుడిగా విధులు నిర్వర్తించారు.

ఒమేరో కవిత్వం, స్పానిష్ భాషలో దాదాపు 40 సంపుటాలుగా ప్రచురితం కాగా, వాటిలో కొన్ని ఇంగ్లీషులో కూడా అనువాదం అయ్యాయి. వాటిలో Blue Spaces, Exaltation of Light, Eyes to See Otherwise, Solar Poems, Time of Angels వంటివి ప్రముఖంగా ప్రస్తావించదగినవి.

## RAIN IN THE NIGHT

***Homero Aridjis***

Tr. George McWhirter

Rain in the Night

It rains in the night
on the old roofs and the wet streets

on the black hills
and on the temples in the dead cities

In the dark I hear the ancestral music of the rain
its ancient footfall its dissolving voice

More rapid than the dreams of men
the rain makes roads through the air

makes trails through the dust
longer than the footstep of men.

Tomorrow we will die
die twice over

Once as individuals
a second time as a species

and between the bolts of lightning and the white seeds
scattered through the shadows

there's time for a complete examination of conscience
time to tell the human story

It rains
It will rain in the night

but on the wet streets and black hills
there will be no one to hear rain fall

35

## రాత్రి కురిసిన వాన!

ఈ రాత్రి వేళ
వర్షం కురుస్తూ ఉంది
పాత ఇంటి కప్పులమీద
బురదమయమైన వీధుల మీద!
నల్లని కొండల మీద
మృత నగరాలలోని ఆలయాల మీద
వాన పడుతూనే ఉంది!

ఈ నిశీధిలో నేను విన్నాను
వర్షపు పూర్వీకుల సంగీతాన్ని
దాని ప్రాచీన అడుగుల సవ్వడిని
దాని కరిగిపోయే స్వరాన్ని

పురుషుల స్వప్నాల కన్నా వేగంగా
గాలి సందులలోంచి వర్షం
చినుకుల దారిని వేస్తోంది

మనిషి పాదాల అడుగుల కన్నా పొడువుగా
ధూళి కణాల గుండా
చినుకు జాడలను ముద్రిస్తోంది

రేపు మనం మరణిస్తాం
కనీసం రెండు సార్లు అయినా-
వ్యక్తులుగా ఒకసారి
జీవ జాతిగా ఇంకోసారి!
ఉరుములు మెరుపుల మధ్య వ్యవధిలోనూ
తెల్లని విత్తనాలు
నీడల్లో చిన్నాభిన్నమైన క్షణాల్లోనూ...

అప్పుడు,
సంపూర్ణంగా ఆత్మ పరీక్ష చేసుకుని
మానవ జాతి గాథను వినిపించటానికి
సమయం ఆసన్నమవుతుంది.

ప్రస్తుతం వర్షం కురుస్తోంది
బహుశా ఈ రాత్రంతా కురుస్తూనే ఉంటుంది
తడిదేరిన వీధులలోనూ
నల్లని కొండ మీదానూ...
విషాదమేంటంటే-
వర్షపు చినుకుల చిరు సవ్వడిని ఆస్వాదించటానికి
ఇక్కడ ఒక్కరంటే ఒక్కరైనా లేరు....!!

(25 మార్చి 2019)

***



# PATRICK KAVANAGH

IRELAND



# పాట్రిక్ కవనాగ్

**(21 అక్టోబర్ 1904– 30 నవంబర్ 1967)**

యూరప్ ఖండపు ఐర్లాండ్ లోని గ్రామీణ జీవితాన్ని, రైతులు, అణగారిన సామాజిక వర్గాల వాస్తవ జీవన సంఘర్షణలను కాల్పనికతలకు తావు లేకుండా తన అక్షరాలలో సాక్షాత్కరింప చేసిన నిబద్ధ కవి, నవలా రచయిత, జర్నలిస్ట్ పాట్రిక్ కవనాగ్!

ఐర్లాండ్ లోని పల్లెటూరు Inniskeen లో పది మంది సంతానంలో నాలుగో వాడిగా ఓ పేద రైతు కుటుంబంలో జన్మించిన పాట్రిక్, తన 13వ ఏట 6వ తరగతిలోనే బడి మానేసి తన తండ్రికి సహాయంగా పొలం పనులకెళ్ళాడు. ఖాళీ సమయాల్లో తన తండ్రితో పాటు చర్మకారుడిగా బూట్లు తయారు చేసేవాడు.

ఆ తర్వాత కొంతకాలం ఫుట్ బాల్ ఆటలో మక్కువ చూపినప్పటికీ, తన 24వ ఏట ప్రముఖ ఐరిష్ సాహితీ వేత్త George William Russell చేత ప్రభావితుడై తాను చూసిన, అనుభవించిన జీవితంలోంచే రచనలు చేసాడు. గ్రామీణ యాసతో అతిశయోక్తులు లేకుండా సహజంగా ఆయన చేసిన రచనలు సంప్రదాయ సాహితీవేత్తల విమర్శలకు గురైనప్పటికీ, క్రమక్రమంగా ప్రజాదరణ పొందాయి.

కొంత కాలం లండన్, ఆ తర్వాత డబ్లిన్ లో, బెల్ఫాస్ట్ నగరాలలో జీవించిన పాట్రిక్, 1936లో Ploughman and Other Poemsతో మొదలెట్టి, The Great Hunger (1942– దీర్ఘ కవిత), A Soul for Sale (1947), Recent Poems (1958), Come Dance with Kitty Stobling (1960) వంటి కావ్యాలను రాసాడు. తన ఆత్మకథా నవలగా ఆయన రాసిన Tarry Flynn (1948) కొంతకాలం పాటు నిషేధానికి గురయింది.

నోబెల్ సాహిత్య పురస్కార విజేత Seamus Haeney వంటి కవులకు, ఆస్కార్ విజేత Russell Crowe వంటి నటులకు సైతం ఆరాధ్యకవిగా పాట్రిక్ ప్రజలపై తనదైన ముద్ర వేసాడు.

ఐరిష్ సాహితీవేత్తలలో నోబెల్ విజేత W.B.Yeats తర్వాత అంతటి ప్రముఖ కవిగా పేరు సంపాదించిన పాట్రిక్, యూరప్ సాహిత్యంలో గ్రామాలకు, రైతు జీవితానికి, పల్లె యాసకు, వ్యవసాయ వృత్తికి పట్టాభిషేకం చేసిన సృజనకారుడిగా చిరస్మరణీయ స్థానాన్ని సాధించాడు!

## APRIL DUSK

***Patrick Kavanagh***

April dusk
It is tragic to be a poet now
And not a lover
Paradised under the mutest bough.

I look through my window and see
The ghost of life flitting bat-winged.
O I am as old as a sage can even be,
O I am as lonely as the first fool kinged.

The horse in his stall turns away
From the hay-filled manger, dreaming of grass
Soft and cool in hollows. Does he neigh
Jealousy-words for John MacGuigan's ass
That never was civilised in stall or trace.

An unmusical ploughboy whistles down the lane
Not worried at all about the fate of Europe.
While I sit here feeling the subtle pain
Of one whose Tree of God has been uprooted.

36

## ఓ ఏప్రిల్ సాయంత్రం!

ఓ ఏప్రిల్ మాసపు సంధ్యా సమయంలో
మౌన వృక్షపు కొమ్మ కింద
ప్రేమికుడిగా కన్నా
కవిగా ఉండటం ఇప్పటి విషాదం !

ఈ గవాక్షంలోంచి నేను చూసాను
గబ్బిలపు రెక్కలతో టపటపా కొట్టుకుంటున్న
బ్రతుకు దయ్యాన్ని..
అయ్యో, నేను ఇక్కడ పడిఉన్నాను
ఓ నిర్వికార యోగి కన్నా వృద్ధుడిగా...
అయ్యయ్యో, నేను ఇక్కడే కుదేలైపోయాను
మొదటి మూర్ఖునంత ఒంటరిగా...

ఈ క్షణాన ఎందుకనో –
అశ్వశాలలోని గుర్రం
ఎండుగడ్డి దాణా తినడం ఆపేసి వెనక్కి తిరిగింది
తనకు దొరకని మెత్తని తాజా పచ్చ గడ్డిని
చల్లని గాలుల్ని ఊహిస్తూ...
అవి దాని ఉత్త సకిలింపులేనా
లేక, మైదానంలో సంచరిస్తున్న గాడిద మీద
అసూయకు సంకేతాలా ?
ఎందుకంటే – ఆ గాడిద ఎప్పుడూ కొట్టం లోనో
పశుశాలలోనో నాగరికత నేర్చుకోలేదు కదా!

అదే సమయాన,
నిస్సంగీతజ్ఞుడైన ఓ హాలికుడు
లోయలోకి సైతం వినిపించేంతగా
బిగ్గరగా ఈల వేస్తాడు
యూరప్ భవిత మీద కించిత్ చింతయినా లేకుండా !

నేనేమో నిశ్చలుడనై కూర్చుంటాను
ఏ అలౌకిక దైవ వృక్షాన్నో
కూకటి వేళ్ళతో పెకిలించినప్పటి
సున్నిత బాధని అనుభవిస్తూ...

(1 ఏప్రిల్ 2019)

***



# WILLIAM S MERWIN

UNITED STATES



# విలియం మెర్విన్

**(1927 సెప్టెంబర్ 30 – 2019 మార్చి 15)**

అమెరికా సాహిత్య చరిత్రలో దాదాపు ఏడు దశాబ్దాల పాటు తన రచనలతో, భావాలతో, భాషా ప్రయోగాలతో, జీవితంతో తన తరాన్ని, తన తర్వాతి తరాన్ని సమ్మోహన పరిచిన కవి, రచయిత, అనువాదకుడు, యుద్ధ వ్యతిరేక కార్యకర్త, పర్యావరణ వాది విలియం స్టాన్లీ మెర్విన్! Edward Hirsch వంటి ప్రముఖ కవులు ఆయనను మనకాలపు Thoreau గా కీర్తించారు.

సాహిత్యానికి సంబంధించి అమెరికాలో ఉన్న అన్ని అవార్డులను గెలుచుకున్న మహా సృజనశీలి మెర్విన్! 1952లో తన మొదటి కవితా సంకలనం A Mask for Janus ప్రఖ్యాత Yale Younger Poets Prize ను సాధించడంతోనే ఆ పరంపర కొనసాగింది.

న్యూయార్క్‌లో జన్మించి, న్యూజెర్సీలో పెరిగి, ప్రిన్స్‌టన్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ చేసి, ఆ తర్వాత యూరప్ అంతా తిరిగి, అనువాదాలు చేసి, కొంతకాలం ట్యూటర్‌గా పనిచేసి తన తొలినాటి కవిత్వంలో మధ్యయుగాల నాటి భాషతో, పునరుజ్జీవనకాలపు సంప్రదాయ ధోరణినే పండించాడు.

కానీ, 1956లో వెలువరించిన Green with Beasts, 1960 లో రాసిన The Drunk in the Furnace తో మొత్తం తన శైలిని, కవితా రచనలోని మూస విధానాన్ని, Punctuation, Rhyme తో కూడిన కవితా సంవిధానాన్ని బద్దలు చేశాడు. ఇక 1967లో మెర్విన్ ప్రచురించిన The Lice తో వియత్నాం యుద్ధంలో అమెరికా పాత్రను సూటిగా ప్రశ్నించి సంచలనం సృష్టించాడు. అంతేగాక, తాను రాసిన The Carrier of Ladders 1971 వ సంవత్సరపు Pulitzer Prize గెల్చుకోగా వచ్చిన డబ్బును Resistance Movement (వియత్నాంపై అమెరికా చేసిన యుద్ధాన్ని వ్యతిరేస్తూ ఏర్పడ్డ సంస్థ)కు విరాళమిచ్చాడు.

1976లో జెన్ బౌద్ధాన్ని స్వీకరించి, హవాయిలో తాను నివసించిన ప్రాంతంలో కనుమరుగైన అడవిని పునర్ స్థాపించిన మెర్విన్, ప్రకృతి వాదాన్ని ప్రేమించి, నవీన యాంత్రిక సామాజిక చట్రాలను నిరసించాడు.

ఇలా ప్రకృతికి దూరమవుతున్న మనిషితనాన్ని, పరాయీకరణ భావాలను ధిక్కరించి, నిరంతర సంవేదనాశీలిగా జీవించిన మెర్విన్ కావ్యాలలో The Compass Flower (1977), Opening the Hand (1983), The Rain in the Trees (1988), The Vixen (1996), Migration (2006 - National Book Award Poetry), The Shadow of Sirius (2009 - Pulitzer Prize), The Moon Before Morning (2014), Garden Time (2016) వంటివి ప్రస్తావించదగినవి.

## TO THE NEW YEAR

***W. S. Merwin***

With what stillness at last
you appear in the valley
your first sunlight reaching down
to touch the tips of a few
high leaves that do not stir
as though they had not noticed
and did not know you at all
then the voice of a dove calls
from far away in itself
to the hush of the morning

So this is the sound of you
here and now whether or not
anyone hears it this is
where we have come with our age
our knowledge such as it is
and our hopes such as they are
invisible before us
untouched and still possible

37

## నూతన సంవత్సరానికి...

చివరాఖరికి నువ్వు
ఏ ప్రశాంతతతోనైతే
లోయలో దర్శనమిస్తావో
ఆ నీ తొలి సూర్య కిరణం
కొంతమందినైనా
కొంచెమైనా స్పర్శించడానికి
లోలోతుల్లోకి ప్రసరిస్తున్న క్షణాన
అలజడి ఎరగని ఆకులు
నీ ఆగమనాన్ని గమనించక
నువ్వెవరో తెలియక
మిన్నకున్న సమయాన
సుదూర దూరాల నుంచి
ఓ పావురం కువకువల రాగం
తనలో తానే గొణుక్కుని
ఉదయకాలపు సందడిలో ఆవిరైపోయాక...

ఓహో, ఇది నువ్వు సృష్టించిన ధ్వనియా
ఇప్పుడే ఇక్కడే ఏమున్నా లేకున్నా
ఎవరైనా దాన్ని వినగలిగాక
మన వయసుతో పాటు
మనం చేరుకున్న లోకంలోకి
మన జ్ఞానం ఉన్నదున్నట్లుగానే
మన ఆశలు అక్కడి వారి మాదిరిగానే
మన కళ్ళ ముందరే అదృశ్యమై
ఎవరి చేతికీ చిక్కకుండా పోయినా
సాధించడానికి అనువుగా...

(8 ఏప్రిల్ 2019)

***



# SEAMUS HEANEY

## IRELAND



# సీమస్ హీనీ

**(1939 ఏప్రిల్ 13 – 2013 ఆగష్టు 30)**

20వ శతాబ్దపు మహాకవుల్లో ఒకడిగా పేరుపొందిన సృజనకారుడు, అనువాదకుడు, నాటకకర్త కవి సీమస్ జస్టిస్ హీనీ. తన మాతృభూమి ఉత్తర ఐర్లాండ్‌లోని పరిణామాలు, సంక్షుభిత గ్రామీణ – నగర జీవనం, బ్రిటీష్ పాలన కింద నలిగిపోయిన భాషా సంస్కృతులు, ఆధునిక పోకడలే వస్తువులుగా తన కవిత్వాన్ని సృష్టించిన హీనీ, తాను ఎంపిక చేసుకున్న కవితా వస్తువుల వల్ల సామాన్య పాఠకుల అభిమానాన్ని సైతం చూరగొన్నాడు. తన ప్రాంతీయత నుంచే ప్రపంచాన్ని ఆవిష్కరించడంలో కృతకృత్యుడయ్యాడు.

ప్రొటెస్టెంట్ క్రిస్టియన్లు ఎక్కువగా ఉండే ఉత్తర ఐర్లాండ్‌లోని కౌంట్ డెర్రీ ప్రాంతంలో మైనార్టీ క్యాథలిక్ కుటుంబంలో జన్మించిన హీనీ తన బాల్యం, యవ్వన కాలమంతా దేశంలో సంభవించిన నిరంతర అంతర్యుద్ధాలను చూస్తూ పెరిగాడు. వాటివల్ల కకావికలమవుతున్న గ్రామీణ జీవితాన్ని, ప్రజల కష్టాలను దగ్గరినుంచి చూశాడు.

బెల్‌ఫాస్ట్‌లో ఇంగ్లీష్ సాహిత్య విద్యార్థిగా ఉన్న కాలంలో Ted Hughes, Patrick Kavanagh, Robert Frost ల రచనలను విస్తృతంగా అధ్యయనం చేసి, తాను కూడా వారిలాగే కవి కావాలని, తన హృదయ భావాలను వ్యక్తీకరించడానికి కవిత్వమే సరైన మార్గమని నిశ్చయించుకున్నాడు.

హీనీ తన మొదటి కవితా సంకలనం Death of A Naturalist (1967) తోనే సాహితీలోకంలో సంచలనం సృష్టించి, ఆ తర్వాత Door into the Dark (1969), Wintering Out (1972), North (1975), Stations (1975 - Prose Porms), Field Work (1979), Seeing Things (1991), The spirit Level (1996), Electric Light (2001), District and Circle (2006) వంటి కావ్యాలతో ఎప్పటికప్పుడు ప్రపంచ సాహితీ ప్రేమికులకు కొత్త అనుభూతులను అందించాడు. Beowulf (2000) వంటి Anglo-Saxon రచనలను కూడా అనువాదం చేశాడు.

సాహితీరంగంలో ఆయన చేసిన కృషికి గాను 1995 నోబెల్ సాహిత్య బహుమతి ఆయనను వరించింది.

## DIGGING

***Seamus Heaney***

Between my finger and my thumb
The squat pen rests; snug as a gun.

Under my window, a clean rasping sound
When the spade sinks into gravelly ground:
My father, digging. I look down

Till his straining rump among the flowerbeds
Bends low, comes up twenty years away
Stooping in rhythm through potato drills
Where he was digging.

The coarse boot nestled on the lug, the shaft
Against the inside knee was levered firmly.
He rooted out tall tops, buried the bright edge deep
To scatter new potatoes that we picked,
Loving their cool hardness in our hands.

By God, the old man could handle a spade.
Just like his old man.

My grandfather cut more turf in a day
Than any other man on Toner's bog.
Once I carried him milk in a bottle
Corked sloppily with paper. He straightened up
To drink it, then fell to right away
Nicking and slicing neatly, heaving sods
Over his shoulder, going down and down
For the good turf. Digging.

The cold smell of potato mould, the squelch and slap
Of soggy peat, the curt cuts of an edge
Through living roots awaken in my head.
But I've no spade to follow men like them.

Between my finger and my thumb
The squat pen rests.
I'll dig with it.

38

# తవ్వకం!

నా చూపుడు వేలికీ – బొటనవేలికీ మధ్య
కలం ఒకటి చతికిలబడి సేద తీరుతుంటుంది
తుపాకీలా రాజసంగా!

నేను నిల్చున్న కప్పు కిటికీ దిగువన
ఓ చక్కని చిరాకెత్తించే చప్పుడు
మొరం తేలిన నేలపై గడ్డపారను దిగేస్తూ
మా నాయిన తవ్వుతున్నప్పటి అలజడి
నేను తలవంచి కిందికి చూశాను..

పూల పాన్పుల నడుమ శ్రమలో
అతని వెన్ను వంగిపోయి
ఇరువై ఏండ్లకు ఆవల ఆలుగడ్డల తోటల గుండా
అతను దీక్షగా తవ్వుతున్న చోట
లయాత్మకంగా ముందుకు వాలిపోయి...

మురిపెంగా చుట్టుకున్న
ముతక బూట్లను భారంగా లాగుతూ
మోకాలుకు అభిముఖంగా నేలను తన్ని పట్టి
ఎత్తయిన మట్టి కొండలను దృఢంగా పెకిలిస్తూ
వెలుగులీనే అంచుల లోతులలో కప్పి పెడుతుంటాడు
మా చేతులు స్పృశించినప్పటి శీతల కాఠిన్యాన్ని అనుభూతిస్తూ
మేం ఏరి పెట్టిన కొత్త ఆలుగడ్డలను విత్తనాలుగా వెదజల్లుతూ..

దేవుడి దయ అపారంగా ఉందేమో,
ఆ వృద్ధుడు చేతిపారను అవలీలగా వాడుతున్నాడు
తన ముందు తరాల వారంత సునాయాసంగా, నైపుణ్యంగా!

నిజానికి, ఒక్కరోజులో మా తాత
అదే బురద భూమి నుంచి
అందరికన్నా ఎక్కువ గడ్డినే కోస్తాడు!

ఒకసారి నేను కాగితంతో మూతి బిగించిన సీసాలో
అతనికోసం పొలానికి పాలను తీసుకెళ్లాను
వాటిని తాగడానికి దాన్ని పైకెత్తాడు

కాలు పట్టుజారి పడిపోయి
గుబురుగా ఉన్న పచ్చికలో – బురదలో
భుజాల కంటా కూరుకుపోయినా
మేట వేసిన పచ్చిక కోసం తవ్వకం ఆపలేదు!

ఆలుగడ్డల చల్లని వాసన క్రమంగా కృంగిపోయి
కురచనైన కాయగూరల ఎరువు
నేల కొసల దాకా కటువైన కోతలు
నా మస్తిష్కంలో వేళ్ళుగా సజీవమై విస్తరిస్తాయి
కానీ, నా పూర్వీకుల లాగా నా దగ్గర చేతిపార ఏదీ లేదు
తవ్వకాన్ని కొనసాగించడానికి...

నా చేతి చూపుడు వేలికీ – బొటనవేలికీ మధ్య
చైతన్యవంతమైన కలం మాత్రమే ఉంది
ఇప్పుడిక, దాంతోనే
వాళ్లు ఆపిన చోటు నుంచి తవ్వకాన్ని ఆరంభిస్తాను..!

(15 ఏప్రిల్, 2019)

***



# VLADIMIR NABOKOV

RUSSIA



# వ్లాదిమిర్ నబొకొవ్

**(22 ఏప్రిల్ 1899 – 2 జూలై 1977)**

"It was love at first sight, at last sight, at ever and ever sight" అనే వాక్యంతో ప్రపంచాన్నే కనికట్టు చేసిన కవి, నవలా రచయిత, అనువాదకుడు వ్లాదిమిర్ వ్లాదిమిరోవిచ్ నబొకొవ్! రష్యా లోని సెయింట్ పీటర్స్ బర్గ్ లో ఓ సంపన్న కులీన కుటుంబంలో జన్మించినప్పటికీ, రష్యాలో ఆనాడు నెలకొన్న పరిస్థితుల వల్ల రచయిత, రాజకీయవేత్త అయిన తన తండ్రితో పాటు బెర్లిన్‌కు వలస వెళ్లారు. అక్కడ ఓ బహిరంగ సభలో ఆయన హత్యకు గురయ్యారు. ఈ సంఘటన నబొకొవ్ లో అంతర్లీనంగా బలంగా ముద్రపడి, ఆయన రచనలలో ఇలాంటి రాజకీయ హత్యలు అనుకోకుండానే ఓ అంశంగా మారాయి.

నబొకొవ్ కేంబ్రిడ్జ్ లోని ట్రినిటీ కాలేజ్ లో ప్రవాసంలోని రష్యన్‌లకు ఇచ్చే గౌరవ వేతనంతో ప్రవేశాన్ని పొందారు. మొదట జంతు శాస్త్రంలో చేరినప్పటికీ, ఆ తర్వాత సాహిత్యములోకి మారి డిగ్రీ పూర్తి చేశారు. నవలా రచయితగా Mashenka (1926), King, Queen, Knave (1928), The Defence (1930), Despair (1937), Bend Sinister (1947) వంటి నవలలెన్నో రాసినప్పటికీ, Lolita (1955) సృష్టికర్తగా ఆయన పేరు చిరస్థాయిని సాధించింది.

కవిగా కూడా తనదైన ప్రభావాన్ని ప్రదర్శించిన నబొకొవ్ కవితా సంకలనాలలో Poems (1916), Two Paths (1918), The Cluster (1923), The Empyrean Path వంటివి ప్రముఖమైనవి.

ఒకవైపు సృజనాత్మక రచనలను కొనసాగిస్తూనే, మరో వైపు కీటకాల శాస్త్రజ్ఞుడిగా సీతాకోక చిలకలపై 18 పైగా శాస్త్రీయ పరిశోధనలను చేసిన నబొకొవ్ Speak, Memory (1951) అనే స్వీయ చరిత్రను కూడా రాశారు.

బెర్లిన్ లో ఉన్నపుడు Vera Slonim ను ప్రేమించి పెళ్లి చేసుకుని, చనిపోయేంత వరకు ఆమె ప్రేమలోనే గడిపిన నబొకొవ్ ఈ Encounter కవితను తన 24వ ఏట తొలిసారి Vera ను చూసినప్పుడు రాశారు!

## THE ENCOUNTER

*Vladimir Nabakov*

Longing, and mystery, and delight…
as if from the swaying blackness
of some slow-motion masquerade
onto the dim bridge you came.

And night flowed, and silent there floated
into its satin streams
that black mask's wolf-like profile
and those tender lips of yours.

And under the chestnuts, along the canal
you passed, luring me askance.
What did my heart discern in you,
how did you move me so?

In your momentary tenderness,
or in the changing contour of your shoulders,
did I experience a dim sketch
of other — irrevocable — encounters?

Perhaps romantic pity
led you to understand
what had set trembling that arrow
now piercing through my verse?

I know nothing. Strangely
the verse vibrates, and in it, an arrow…
Perhaps you, still nameless, were
the genuine, the awaited one?

But sorrow not yet quite cried out
perturbed our starry hour.
Into the night returned the double fissure
of your eyes, eyes not yet illumed.

For long? For ever? Far off
I wander, and strain to hear
the movement of the stars above our encounter
and what if you are to be my fate…

Longing, and mystery, and delight,
and like a distant supplication….
My heart must travel on.
But if you are to be my fate…

39

# ఎదురుకోలు!

గాఢ వాంఛ, విప్పలేని రహస్యం, చెప్పలేనంత సంతోషం
చిక్కని నలుపు నీడలు నెమ్మదిగా జీరాడినట్టుగా
తేలికపాటి నిమ్మళమైన గమనాల భ్రమలుగా
మాగన్ను వంతెన మీంచి నువ్వు నడిచొచ్చిన క్షణం...

రాత్రి నదియై ప్రవహించింది
శాటిన్ వస్త్రాల్లాంటి సెలయేళ్ళపై మౌనం తేలియాడింది
తోడేలు ముఖపు నల్లని ముసుగుతో దుశ్శకునాలు
చిన్నాభిన్నం చేసిన నీ లేత పెదాల పదాలు...

Chestnut చెట్ల దిగువన కాలువ గట్టు వెంట నువ్వెళ్ళావు
నన్ను పిలుస్తూ, పక్కాగా నా కోసమే
నా హృదయం నీలో ఏ చింతనలను రేపిందని ?
నన్ను నువ్వు అంతగా ఎలా కదిలించగలిగావని?

నీ తక్షణపు లాలిత్యంలో
విస్తారమవుతున్న నీ భుజాల కొలతల్లో
ఏదైనా తిరిగి తీసుకురాలేని ఎదురుకోలుని
నేను లీలగా అనుభూతి చెందానా?

బహుశా, ఒక శృంగారాత్మక దయ ఏదో
నువ్వు నన్ను అర్థం చేసుకోవడానికి దోహదపడిందేమో
నా ప్రేమ పలుకుల ద్వారా గుచ్చుకుని
ఒరుసుకుంటూ దూసుకెళ్తున్న మోహ బాణాన్ని
వణికిస్తున్న కారకం ఏమిటో తెల్సిందేమో!?

నాకేమీ తెలియదు
వచనం వింతగా ప్రకంపిస్తోంది
ఆ కంపనల మధ్య ఓ ప్రేమ బాణం
బహుశా, ఇంకా అనామకంగానే విశుద్ధంగానే ఉంది
దానికోసం నిరీక్షిస్తున్నది నువ్వే నంటావా?

కానీ, విషాదం సంపూర్ణ దుఃఖంగా బైటికి దూకలేదు
అయితేనేం, మన నక్షత్రపు ఘడియలను తలకిందులు చేసింది

నీ నయనాలు రెండుగా విచ్చుకొని
వెలుగులు చిమ్మకుండానే రాత్రిలోకి జారుకున్నాయి

ఇంకా యెంత కాలం? ఎప్పటికీనా?
ఇంకెంత దూరం?
నేను సంచరించగలను ?
మనం ఎదురు పడినప్పుడు
తారలు చలించిన తీరును చూడు
నువ్వే నా భాగ్య విధాతవని చెప్పాయేమో ...

ప్రగాఢ ఆకాంక్ష, ఛేదించలేని రహస్యం, తట్టుకోలేని ఆనందం
ఇది ఓ సుదూరపు దీర్ఘకాల విన్నపం
ఒకవేళ, విధి  నా నుదుట రాసింది నిన్నే అయితే
ఈ క్షణం నా మనసు నీ వైపుగానే పయనించాలి
నీ నామమే జపించాలి – నీ కోసమే తపించాలి  !

మరి, ఇదంతా అదే కదా!?

(6 మే 2019)

***



# WALTER DE LA MARE

ENGLAND



# వాల్టర్ డిలా మెర్

**(1873 ఏప్రిల్ 25 – 1956 జూన్ 22)**

ఆధునిక ప్రపంచ సాహిత్య రంగంలో, నిరంతరం బాల్యాన్ని పునర్దర్శిస్తూ కాల్పనిక ఊహకు పట్టం కట్టిన కవిగా, రచయితగా, బాల సాహితీవేత్తగా, హారర్ కథా రచయితగా వాల్టర్ పేరు సమకాలీన కవులలో ప్రఖ్యాతం.

లండన్‌లోని కెంట్ ప్రాంతంలో ఒక అధికారి ఆరుగురు సంతానంలో ఒకడిగా జన్మించిన వాల్టర్, అంతంత మాత్రంగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, ఓ ఆయిల్ కంపెనీలో 18 ఏండ్లపాటు పనిచేసి, బుక్ కీపర్‌గా ఉన్నకాలంలో రచనలు మొదలెట్టి, బాల సాహిత్యాన్ని, కవితలను విరివిగా రాశారు. Experanza Dramatics Club లో సభ్యుడిగా చేరి అక్కడే పరిచయమైన Elfrida ను వివాహం చేసుకొన్నాక, వారి ఇల్లు ఓ సాహితీ నెలవుగా మారింది. తన 35వ ఏట 1908లో బ్రిటన్ Civil List Pension సాధించాక, వాల్టర్ తన పూర్తి కాలాన్ని రచనలకే అంకితం చేశాడు.

1902లో తొలి కవితా సంకలనం Songs of Childhood ను ప్రచురించి, ఆ తర్వాత The Poems (1906), The Listeners (1912), The Veil and Other Poems (1921), Burning Glass sand Other Poems వంటి కావ్యాలతో పేరు సంపాదించినా, Memories of Midget (1921) నవలతో సాహితీ వినీలాకాశంలో ధృవతార స్థానాన్ని సాధించాడు.

## THE EMPTY HOUSE

*Walter De La Mare*

See this house, how dark it is
Beneath its vast-boughed trees!
Not one trembling leaflet cries
To that Watcher in the skies—
‘Remove, remove thy searching gaze,
Innocent of heaven’s ways,
Brood not, Moon, so wildly bright,
On secrets hidden from sight.’

‘Secrets,’ sighs the night-wind,
‘Vacancy is all I find;
Every keyhole I have made
Wails a summons, faint and sad,
No voice ever answers me,
Only vacancy.’
‘Once, once … ’ the cricket shrills,
And far and near the quiet fills
With its tiny voice, and then
Hush falls again.

Mute shadows creeping slow
Mark how the hours go.
Every stone is mouldering slow.
And the least winds that blow
Some minutest atom shake,
Some fretting ruin make
In roof and walls. How black it is

Beneath these thick boughed trees!

40

## నిర్జన గృహం!

ఈ ఇంటిని చూడు, యెంత చీకటిగా ఉందో
విశాలంగా జడలు విరబోసుకున్న ఆ మహావృక్షాల కింద!
ఎత్తైన ఆకాశపు నిఘా నీడల కింద
సమాంతర గాలి దరువులకు వణుకుతున్న
ఏ చిగురుటాకూ దుఃఖించదు!

"వదులు! వదిలిపో!! నీ అనుమానపు ధృక్కులను
స్వచ్ఛంగానే ఉంచు! స్వర్గమార్గాలను..
వెన్నెలను ఇక పొదగకు చంద్రుడా,
కనుచూపును మరుగుపరిచే రహస్యాలపై
వికృత వెలుగులను వెదజల్లకు!"

'ఇవి రహస్యాలు!' అని రాత్రి పవనం నిట్టూరుస్తుంది
నేను కనుగొన్నదల్లా ఖాళీలనే
నేను చేసిన ప్రతి తలుపు తాళపు రంధ్రం
ఆక్రందనై, దుఃఖితయై, మూర్ఛిల్లుతుంది!
ఏ గొంతూ నాకు జవాబివ్వదు
కేవలం శూన్యం మాత్రమే!
'ఒకప్పుడు, ఒకానొకప్పుడు...' అంటూ కీచురాయి రొద చేస్తుంది
దూరంగానూ, దగ్గరగానూ నిశ్శబ్దమే
తన చిన్నారి గొంతుకతో ఈ ఖాళీని నింపుతుంది
ఆ తర్వాత మళ్ళీ రణగొణ సవ్వడి అందుకుంటుంది

గోడలపై మూగ నీడలు
గంటలు, సమయం ఎలా గడుస్తుందో గీతలు వేస్తూ
నెమ్మదిగా ప్రాకుతున్నాయి
ప్రతి రాయీ మెల్లగా విచ్ఛిన్నమవుతుంది
చివరాఖరి గాలి విసురుకు
నిమ్నాతి నిమ్నమైన పరమాణువులు కూడా కదులుతాయి
కప్పుపై, గోడలపై
కొన్ని పెళుసుబారిన శిథిలాలు రూపుకడతాయి
గమనించావా నువ్వు
చిక్కగా అల్లుకున్న ఈ మహావృక్షాల దిగువన
ఇదంతా యెంత చిమ్మ చీకటిగా ఉందో..!

(13 మే 2019)

***



# CARLOS DRUMMOND

## BRAZIL



# కార్లోస్ డ్రమ్మాండ్

**(31 అక్టోబర్, 1902 – 17 ఆగస్టు ,1987)**

బ్రెజిల్ దేశంలో ఆధునిక సాహితీ విప్లవానికి ఆద్యుడుగా పేరు పొందిన కార్లోస్ డ్రమ్మాండ్ డి ఆండ్రెడి, విద్యార్థి దశలోనే ధిక్కార స్వరాన్ని వినిపించినందుకు గాను తాను చదువుతున్న కాలేజ్ నుండి బహిష్కరణకు గురయ్యాడు. ఆ తర్వాత ప్రభుత్వాధికారిగా విద్యా శాఖలోనూ, చరిత్ర– వారసత్వ శాఖలో సేవలందించిన ఆయన, 20 వ శతాబ్దపు బ్రెజిల్ సాహితీ ప్రస్థానానికి చుక్కానిగా నిలిచాడు.

సమకాలీన ప్రాపంచిక రాజకీయ, వైయక్తిక , సామాజిక జీవన సంఘర్షణలను వస్తువుగా ఎంచుకుని, సామూహిక తాత్విక కోణంలోంచి ఆయన సృష్టించిన కవితా ప్రతీకలు, తర్వాతి తరం సాహితీకారులకు దీప స్తంభంలా నిలిచాయి.

కవిగా, అనువాదకుడిగా, నవలా రచయితగా, పత్రికలలో కాలమిస్ట్‌గా, బాల సాహితీ వేత్తగా , దార్శనికుడిగా రియో డి జెనీరో వేదిక నుంచి ఆయన చేసిన వేలాది రచనలు నూతన ప్రపంచాన్ని అక్షరాలతో సాక్షాత్కరింప చేశాయి. ఆయన కవితా ప్రభావం ఎంతవరకు వెళ్లిందంటే, ఆ దేశ కరెన్సీ నోటు పై ఆయన రాసిన Canção Amiga (Friendly Song) లోని కవితా పంక్తులను ముద్రించేంత!

ఆయన రచనల్లో Alguma Poesia (Some Poetry- 1930) , Sentimento do Mundo (The feeling of the world- 1940), José(1942), A Rosa do Povo (The People's Rose- 1942), Nudez (Nudity- 1968), A Visita (The Visit- 1977), A Máquina do Mundo (The World's Machine) వంటి కావ్యాలు పోర్చుగీసు భాషా కవిత్వాన్ని సుసంపన్నం చేశాయి.

అందుకే ఆయన– లాటిన్ అమెరికాలో స్వదేశీ జీవన గీతిక ! బ్రెజిల్ దేశ సాంస్కృతిక పతాక!! పోర్చుగీసు అక్షర మాలిక!!!

## SQUARE DANCE

*Carlos Drummond de Andrade*

João loved Teresa who loved Raimundo
who loved Maria who loved Joaquim
who loved Lili
who loved nobody.
João left to the United States,
Teresa to a convent,
Raimundo died in a crash,
Maria became an old maid,
Joaquim killed himself and Lili married J. Fernandes Pinto
who hadn't been in the story.

41

## నాలుగు స్తంభాలాట!

కొన్ని యుగాల పూర్వం–
తెరిసాను జోవా ప్రేమించాడు
ఆమె మాత్రం రైముండోను ఇష్ట పడింది
అతనేమో మారియా పట్ల అనురాగంతో ఉన్నాడు
కానీ ఆమె,
జొక్వీమ్ తో పీకల్లోతు ప్రేమలో మునిగిపోయింది
ఇక, జొక్వీమ్ లిలీ పై ఆరాధనతో ఉండేవాడు
అయితే, లిలీ మాత్రం ఎవరినీ ప్రేమించలేదు !

యుగానంతరం –
జోవా అమెరికాకు చెక్కేసాడు
తెరెసా సన్యాసినిగా మారి ఆశ్రమంలో చేరింది
ఒక ఘోర ప్రమాదంలో రైముండో మరణించాడు
పనిమనిషిగానే మారియా ముసలిదై పోయింది
జొక్వీమ్ ఆత్మహత్య చేసుకొని
తనకుతాను చరమ గీతం పాడుకున్నాడు
ఇక, లిలీ మాత్రమే
ఫెర్నాండెజ్ పింటో ను పెళ్లి చేసుకుంది !

ఒక చిత్రాన్ని గమనించారా?
ఈ కథ మొదట్లో అసలు
ఫెర్నాండెజ్ పింటో లేనే లేదు !!

(20 మే 2010)

***

“

తెలంగాణ కవులకి, అలాగే యువ కవులకు, యువ సాహితీవేత్తలకీ తెలంగాణ సాహిత్యం పట్ల మంచి అవగాహన ఉంది. తెలంగాణ భాష, జీవన విధానం, పోరాటం, మన తండ్లాట, మన గోస, మన యాస, మన పండుగల పట్ల మంచి అవగాహన ఉంది. ఈ అవగాహన స్థానిక *(Local)* అవగాహన. మనదైన మూలాల అవగాహన (*Understanding our own roots*). దీనికి తోడు ప్రాపంచిక దృక్పథం (*Worldly Outlook*), విశ్వజనీనత (*Universality*), మానవతత్వం (*Humanity*) మూడూ తోడైతే, రేపటి సాహితీ లోకంలో యువత మరింత పదును తేలుతుంది, ఒక గొప్ప జ్ఞాన సంచయం రాబోయే కాలంలో మొదలవుతుందనే ఆలోచనలోంచి ఈ 'ప్రపంచ కవిత' పుట్టింది.

*Every word we utter, Every sentence we speak, may be, we thought, it is our Lingua Franca! But psychologically, truly speaking, every word, letter or sentence is mere a translation, a translation of our mind, thoughts, ideas and expressions.* ”

- డా. మామిడి హరికృష్ణ

